بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 10

సంచిక : 20-21

వార్షిక చందా 600/-రూ॥

15-22 మే 2025 క్రీ. శ. 15-22 హిజ్రత్ 1404 హి. శ.

16-23 జుల్ ఖాయిదా 1446 హి.ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృఢ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధి కారులుగా (ఖలీఫాలుగా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధి కారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితి లో మార్చి వేయును. వారు నన్ను ఆరాధిం తురు. నాకు ఎవరిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవరైన కృతఘ్నత తెల్పినచో వీరే అవిధేయత తెల్పువారు. **(అన్నూర్ :56)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

**మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము.**
**దాని రాక మీ కొరకు చాలా ఉత్త మమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది.**

**సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశం.**

అల్లాహ్ నాకు ఇలా ఉపదేశించాడు, ఎన్నో సంఘటనలు బహిర్గతమగును. ఎన్నో విపత్తులు భూ ఉపరితలంపై సంభవించును. అందులో కొన్ని నా జీవితంలో సంభవిస్తాయి, మరికొన్ని నా తరువాత సంభవించును. అతడు ఈ సంఘాన్ని సంపూర్ణ అభివృద్ధి చేయును. కొంత నా హస్తాల మీదుగా, మరికొంత నా తరువాత. అల్లాహ్ సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయం చేస్తూ, వారికి విజయాన్ని చేకూరుస్తాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరం కొనసాగిస్తూ వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు. **కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వ రుసులీ** ఈ విజయమేమనగా, అల్లాహు తాలా తర్కము ఈ భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కొకూడదని ప్రవక్తలు, సందేశహరులు అభిప్రాయపడుతుంటారో అదే విధముగా అల్లాహ్ గొప్ప చిహ్నాముల ద్వారా వారి నిజాయితిని బహిర్గత పరుచును. ఏ యదార్ధమునైతే వారు ప్రపంచములో వ్యాపింపజేయ దలిచారో దాని భీజము వారి హస్తములతో వితడం జరుగుతుంది. కాని వారి హస్తములతో దానిని సంపూర్ణం చేయదు. అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి విరోధులకు పరిహసించుటకు, వేళాకోళానికి, నిందించుటకు, దూషించుటకు అవకాశమును కల్పించును. వారు పరిహసించిన తరువాతతన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు.

మొత్తానికి రెండు రకాల శక్తులను ప్రదర్శిస్తాడు. (1) మొదటిది:- స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది:- ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు శత్రువులు బలాన్ని ప్రయోగిస్తూ ఇక వీరి పని చెదిరిపోయిందని ఆలోచింతురు. ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించి పోవును. కొందరు దురదృష్టవంతులు మత భ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు. కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుస్తాడు. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారి సమయంలో ఈ విధముగానే జరిగింది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రష్టులైనారు. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)ను ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనము చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానమును పూర్తి చేసెను. **వలయుమక్కినన్న లహుం దీనహుముల్లజి ర్తజాలహుం వల యుబద్దిలన్నహుం మ్మిమ్ బఅది ఖౌఫిహిం అమ్‌నా (న్నూర్:56)** అనగా భయస్థితి తరువాత మళ్ళీ వారి పాదములను మేము స్థిరపరుచుదుము. హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలంలో కూడ ఈ విధముగా జరిగింది. హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ వాగ్దానం ప్రకారం ఇస్రాయీల్ సంతతిని గమ్యస్థానంనకు చేర్చక ముందే ఈజిప్ట్ మరియు ఫాలస్తీనా మార్గ మద్యలో మరణించారు. వీరి మరణంతో ఇస్రాయీల్ సంతతిలో దు:ఖ సముద్రాలు ప్రవహించెను. ఈ అకాల మరణ దు:ఖముతో, హజ్రత్ మూసా అలైహిస్సలాం అకస్మాత్తు ఎడబాటుతో ఇస్రాయీల్ సంతతి వారు నలభై రోజుల వరకు రోధించుచుండిరని తౌరాత్‌లో ప్రస్తావించబడింది. ఇదే విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాంతో వ్యవహరించబడడము జరిగింది. వారిని సిలువ నెక్కించినప్పుడు వారి శిష్యులందరు చెల్లా చెదురయ్యారు. వారిలో ఒకడు మతభ్రష్టుడయ్యెను.

కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్దతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్దతిని విడిచిపెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు దు:ఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్త మమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము **బరాహీనే అహ్మదియ్య** లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు, మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెలిపెను. కావున మీపై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానాలు చేయువాడు. విశ్వసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము ఉండును. " నేను అల్లాహ్ తాలా వైపు నుండి ఒక శక్తి రూపంలో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నా తరువాత మరికొందరు అవతరించుదురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్ధనలు చేయండి. ప్రతి దేశంలోని పుణ్యపురుషులు ఏకమై రెండవ దైవ శక్తి ఆకాశం నుండి అవతరించవలెనని, మీ అల్లాహ్ ఎంత శక్తిగలవాడో మీకు చూపవలెనని ప్రార్ధనలు చేయవలెను. మీరు మీ మరణం దగ్గరగా ఉందని గ్రహించండి. ఏ సమయంలో ఆ గడియ వచ్చునో మీకు తెలియదు.

నా తరువాత సంఘ పవిత్రాత్మగల గొప్పవారు నా నామము మీద ప్రజలతో బైత్ (ఒప్పందము) తీసుకోవలెను. భూమండలంపై ఉన్నటు వంటి ఆసియా మరియు ఐరోపా ఖండాలకు చెందిన వివిధ దేశాలలో నివసించు మంచి స్వభావం గల ఆత్మలను ఏకత్వ వాదము వైపు ఆకర్శించవలెనని తన దాసులను ఒకే ధర్మముపై ప్రోగు చేయవలెనని అల్లాహ్ కోరుచున్నాడు. ఇదే అతని లక్ష్యము. దీని కొరకే నేను ప్రపంచమునకు పంపబడితిని. కావున మీరు మొత్తదనముతో, సద్గుణాలతో ప్రార్ధనలు సలుపుకుంటూ ఈ లక్ష్యాన్ని అనుసరించుడు. నా తరువాత ఎవరైనా దేదవునితో పరిశుద్ధాత్మ పొంది నియక్తుడయ్యే వరకు అందరు కలిసి సమిష్టిగా కృషి చేయుడు.

**(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 304-306)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బార్ బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## ముసుగును ధరించు విషయమై
## హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు ఖులఫాల ఉపదేశాలు.

ఇస్లాం ధర్మము నిజమైన స్వభావమునకు దర్పణం. ఇది మానవ స్వభావిక ధర్మము. సమాజములో స్త్రీ, పురుషులిరువురి హక్కులను అంగీకరించెను. వాస్తవానికి ఇస్లాం కంటే పూర్వము స్త్రీని నీచమైన ఉనికిగా భావించబడెను. ఆమె వ్యక్తిత్వాని అన్ని రకాల కాలరాసినారు. దీనితో పోల్చగా నేటి విప్లవాత్మక, అభివృద్ధి చెందిన యుగంలో స్త్రీ జాతి పట్ల దిగజారుడుతనం జరుగుచున్నది. స్త్రీ నిజమైన స్వభావమునకు విరుద్ధమైన రీతిలో ఆమె స్వతంత్రతను బలపరచుచున్నారు. స్త్రీ స్వతంత్రత అనగా స్త్రీ ఏ కోణంలో కూడ పురుషుల కంటే తక్కువ కాదు, ప్రతి మైదానములో పురుషులను ఢీకొట్టును, అన్ని రకాలుగా సమాన స్థాయి కలిగియున్నదని భావించుట ఆచరణపరంగా సమంజసము కాదు. నిజమైన సృష్టికర్త స్త్రీ పురుషుల శరీరమును ఎలా పుట్టించినాడనగా ఫలితముగా పురుషుడు స్త్రీ కంటే దృఢమైన, గట్టి శరీరము కలిగియుండును. కాని స్త్రీ సున్నితమైన శరీరము, సున్నితమైన భావాలతో పుట్టించబడినది. శారీరక పుట్టుకలో గల ఈ తేడా వలన సహజంగానే ఇరువురి కార్యాచరణ కూడ విభిన్నమగును. ఇందుకే కర్మాగారములో, వ్యాపారములో, సైన్యములో ఇంకా ఇతర కష్టము, శ్రమతో కూడిన పనులలో మీకు పురుషులే కనిపంతురు. కాని కుటుంబ ఏర్పాట్లు, పిల్లల పోషణ, వారి బోధన, సంస్కరణలో మీకు స్త్రీలు కనిపింతురు. ఈ తేడాను పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. وَمَا خَلَقَ الذَّكَرَ وَالْأُنْثَىٰ إِنَّ سَعْيَكُمْ لَشَتَّىٰ (అల్లైల్:4,5) అనగా అతడు పుట్టించిన ఆడ, మగది. మీ ప్రయత్నములు, కర్మలు నిశ్చయముగా వేరు వేరుగా యున్నవి. నిజమైన సృష్టికర్త స్త్రీ, పురుషుల సామర్థ్యములను బట్టి వారి కార్యాచరణను కేటాయించెను. అందుకు విరుద్ధముగా నడుచుట సహజ స్వభావమును అణగదొక్కుటయే అగును.

గౌ॥ శ్రోతలారా! ఉపన్యాస ఆరంభములో నేను పఠించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల అనువాదమిట్లు గలదు. అనగా "తమ దృష్టిని క్రిందికి పెట్టమని, తమ గుప్తాంగములను కాపాడవలెనని విశ్వాసులకు చెప్పి వేయుము. వారి కొరకు ఈ విషయము చాలా పవిత్రతకు కారణము. వారు చేయునదంతయు అల్లాహ్ నిశ్చయముగా సదా ఎరుగును.

విశ్వాస స్త్రీతో ఇట్లనుము. "తమ దృష్టిని క్రిందికి పెట్టుము. తమ గుప్తాంగములను కాపాడుము. తన అలంకరణను స్వయముగా వ్యక్తమగునది తప్ప వ్యక్తపరచకుము. తమ మెడలలో పరకిణులు వేసుకొనుము. తన అలంకరణను తమ భర్తల కొరకు గాని, తమ తండ్రులకు గాని, తమ భర్తల తండ్రులు గాని, తమ కుమారులకు గాని, తమ సోదరులు గాని, తమ సోదరుల కుమారులు గాని, తమ సోదరీల కుమారులు గాని, తమ స్త్రీలు గాని, తన అధీనములోనున్న శారీరక అవసరము లేని సేవకులు గాని, స్త్రీల గుప్తాంగముల జ్ఞానము లేని బాలురు గాని, వీరికి తప్ప వ్యక్తపరచుము. వారు (స్త్రీలు) తమ అలంకరణలో నుండి దాచి పెట్టునది బహిర్గతమగునట్లు తమ పాదములు (భూమిపై) మోపరాదు. ఓ విశ్వాసులారా! మీరు విజయులగుటకు మీరందరికందరు అల్లాహ్ వైపు క్షమాపణ కోరుచు మోకరిల్లుము.

గౌ॥ శ్రోతలారా! పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్లాహ్ ఏడు వందల ఆజ్ఞలలో ముసుగు ధరించుట కూడ ఒక ముఖ్యమైన ఆజ్ఞయే. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ పవిత్ర సూక్తులలో అల్లాహ్ తఆలా ఒక వైపు విశ్వాస పురుషులను చూపు క్రింద వుంచుకోవాలని ఆజ్ఞాపించినట్లే తమ చూపును క్రింద వుంచుకోవాలని, తమ గుప్తాంగములను రక్షించుకోవాలని స్త్రీలను కూడ ఆదేశించెను. స్వయముగా వ్యక్తమగు అందమును మాత్రమే వ్యక్తపరచు అనుమతి గలదు. ఉదా॥ ఎత్తు, శరీర దారుఢ్యము, బక్కతనము, చేతులు, కాళ్ళు మొ॥. అనంతరం ముహ్‌రిమ్ (వివాహానికి అర్హులు కాని బంధువుల) వివరములు తెలుపబడెను. వారితో తెర చాటున యుండవలసిన అవసరం లేదు. ఇతరులందరితో తెర చాటున యుండుట తప్పనిసరి చేసెను. ఎందుకనగా స్త్రీ పురుషుల చూపులు కలిసినప్పుడే దుష్టత్వము ఏర్పడును. అందుకే స్త్రీ పురుషులు విచ్చలవిడిగా కలిసి తిరగకూడదని అల్లాహ్ తఆలా నివారించెను. ఇరువురి సమావేశములు విడి విడిగా యుండవలెను. తద్వారా సంపూర్ణ శాంతి, పవిత్ర సమాజము ఏర్పడవచ్చును.

పవిత్ర ఖుర్ఆన్ ఈ సూక్తుల విశ్లేషణలో సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"విశ్వాస స్త్రీలతో ఇట్లనుము. వారు కూడ తమ కనులను పర పురుషులను చూడకుండా యుండునట్లు చేసుకొనుము. తమ చెవులను కూడ పరాయులతో రక్షించుకొనుము. అనగా వారి అసభ్య మాటలను వినకుము. తమ శరీరమునకు ముసుగు ధరించుము. తమ అందమైన అవయవాలను పరాయులకు చూపకుము. తమ చున్నీలను ఛాతిని కప్పే విధముగా తమ తలలపై తీసుకొనుము. అనగా ఛాతి, చెవులు, తల, భుజాలన్ని చున్నీ ముసుగులో రావలెను. నాట్యమాడేవారి వలె తమ పాదములను భూమిపై కొట్టకుము. దుర్మార్గము నుండి రక్షించు ప్రణాళిక ఇది"

### విషయ సూచిక


| | |
|---|---|
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశం. | 01 |
| ముసుగు ధరించు విషయమై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు ఖులఫాల ఉపదేశాలు......... | 02 |
| జుమా ప్రసంగం 06 డిసెంబర్ 2024 | 03 |
| జుమా ప్రసంగం 26 మే 2017 | 08 |
| ఖిలాఫత్ యొక్క స్థాయి, గౌరవం, ఖిలాఫత్ పట్ల గల విధేయత మరియు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడంలోని ప్రాధాన్యత మరియు శుభములు. | 13 |
| ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును. | 17 |


(ఇస్లామి ఉసూల్ కి ఫిలాసఫి-రూహానీ ఖజాయిన్ సంపుటి 10 పుట 341,342)

హజ్రత్ మసీహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. "ముఖమును దాచు ఆదేశము ఇస్లాంలో లేదనే వారిని మేమిట్లు అడుగుతాము. పవిత్ర ఖుర్ఆన్ సౌందర్యమును దాచుకొమ్మని అనును. అన్నిటి కంటే సుందరమైనది ముఖమే. ముఖమును దాచు ఆదేశము లేనిచో ఏ సౌందర్యమైన దానిని దాచుకొను ఆదేశము గలదు ? ఆరోగ్యము చెడిపోకుండా ముఖమును దాచుకొను విషయమును మేము అంగీకరిస్తాము. ఉదా॥ పల్చటి వస్త్రము వేసుకొనుట లేదా అరబ్ స్త్రీల వలె ముసుగు కప్పుకొనుట. అందులో కనులు, ముక్కు పై భాగము బయట యుండును. కాని ముఖమును ముసుగు నుండి బయటికి తీయలేము". (తఫ్సీరె కబీర్ సంపుటి 8 పుట 301)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఈ రోజులలో మన దేశములలో కొనసాగుచున్న ముసుగు కంటే చున్ని గల ముసుగు సురక్షితమైనది. ఏది ఏమైనప్పటికి ధార్మిక ఆదేశములను పాటించుటకు (ముఖమును కప్పుకొనుటకు) ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. ఎక్కడైనా లోపమున్నచో దానిని దూరము చేసుకొనుము".

(అల్ ఫజల్ 15 ఏప్రిల్ 1960)

ముసుగు గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి.

"పవిత్ర ఖుర్ఆన్‌తో నిరూపితమైన శాసన ముసుగు ప్రకారము స్త్రీ వెంట్రుకలు, మెడ, ముఖము, చెవుల ముందు వరకు కప్పుకోవలెను. ఈ ఆదేశమును పాటించుటలో వివిధ దేశములలో అక్కడి పరిస్థితులు, వస్త్రధారణ ప్రకారము ముసుగు ధరించవచ్చును". (అల్ ఫజల్ 3 నవంబర్ 1924)

కొన్ని సార్లు తప్పని పరిస్థితులలో లేదా అనారోగ్యము వలన ముఖమును బయట యుంచవలసి వచ్చును. కనుక కొంత మేరకు ముఖమును బయట యుంచవచ్చును. దీని గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"ముసుగు ధరించినప్పుడు లేదా తెర వేసుకున్నప్పుడు లేదా స్కార్ఫ్ తీసుకున్నప్పుడు లేదా చున్ని లేదా దుప్పటి కప్పుకున్నప్పుడు అనగా ఏది ధరించినను వెంట్రుకలను దాచుకోవలెను. నుదుటును దాచుకోవలెను. ముందట కనీసం గదుమ వరకు వస్త్రము కప్పుకోవలెను. ముఖము బయట యుంచుకొన్నచో మేకప్ చేసుకోకూడదు. కొన్ని వృత్తులలో లేదా పనిలో ముఖమును బయట యుంచవలసి వచ్చును. కాని అలాంటప్పుడు అలంకరణ యుండకూడదు. పాఠశాలలు, కళాశాలలో అమ్మాయిలు తరగతి గదిలో ముసుగు, స్కార్ఫ్ కప్పుకొను అనుమతి లేనిచో తరగతి గది నుండి బయటికి రాగానే వెంటనే కప్పుకోవలెను. ఇది ద్వంద వైఖరి కాదు. ఇది దాంబికము కూడ కాదు. దీనితో నేను ముసుగు ధరించాలనే భావన మీకు కలుగును. భవిష్యత్తులో మీకు దీని అలవాటగును. విడిచిపెట్టినచో మినహాయింపు పెరుగుతూ పోవును. మరెప్పుడు పాటించరు. తదనంతరం లజ్జత కూడ అంతమైపోవును"

(ఖితాబ్ జల్సా సాలానా కెనడా 2004)

శ్రోతలారా! అనివార్య పరిస్థితుల వలన కొందరు స్త్రీలు ఉద్యోగము చేయవలసివచ్చును. కాని తన గౌరవము, పవిత్రతను కొనసాగించుకునే చోట మాత్రమే అహ్మదీ స్త్రీ ఉద్యోగము చేయవలెను. వస్త్రధారణ సభ్యతతో యుండవలెను. దీని గురించి హుజూర్ ఇట్లనిరి.

"ఏదేని చోట ఉద్యోగములో జీన్స్, బ్లౌజ్ ధరించి స్కార్ఫ్ లేకుండా ఉద్యోగము చేయవలసి వచ్చినచో అహ్మదీ స్త్రీ ఈ పని చేయకూడదు. ఏ వస్త్రధారణతో మీ విశ్వాసము దూరమగునో ఆ పనిని శపించుచు తిరస్కరించవలెను. ఎందుకనగా సభ్యత విశ్వాసములో భాగమే". (జల్సా సాలానా కెనడా 2005)

**(12వ పేజీలో చదువుము)**

# జుమా ప్రసంగము

"లోపాలు ఒప్పందాలలో గుర్తించబడటం సర్వసాధారణం, తరువాత అది గణనీయమైన ఫలితాలకు కారణంగా మారుతుంది. అదేవిధంగా, హుదేబియా ఒప్పందంలో కూడా ఒక లోపం కనిపించింది. అదేమనగా, ముస్లిం పురుషులను తిరిగి పంపించు విషయం స్పష్టంగా నిర్దేశించబడినప్పటికీ, మక్కా ప్రజలలో నుండి ఇస్లాంను స్వీకరించి, ముసల్మానులలో కలిసిపోవు నట్టి మహిళలను గూర్చిన ప్రస్తావన ఎక్కడా లేదు.

---

హుదేబియా యొక్క ఒప్పందపు నిబంధనలలోని ఒక షరతు ఏమిటంటే, ఖురైష్‌లకు చెందిన ఒక వ్యక్తి ముస్లింగా మారి మదీనాకు వస్తే, మదీనా ప్రజలు అతనికి రక్షణ ఇవ్వకూడదు, బదులుగా, వారు అతనిని తిరిగి పంపించాలి. అయితే, ఒక ముస్లిం ఇస్లాంను వీడి మక్కాకు వెళ్ళినచో, మక్కా ప్రజలు అతన్ని తిరిగి పంపించరు. ప్రారంభంలో, ఈ షరతు ముస్లింలకు చాలా అవమానకరముగా అనిపించింది. ఈ కారణంగానే చాలా మంది ముస్లింలు విముఖతను చూపారు.

---

(మొదటి ఆరోపణ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హుదేబియా షరతులలో మహిళలకు మినహాయింపు కల్పించడం, ఒప్పంద నిబంధనల ప్రకారం సరికాదు. ఎందుకనగా ఒప్పందం సహజంగా చేసుకోవడం జరిగింది. కావున అందులో స్త్రీలు మరియు పురుషులు అందరు పరిగణించబడుతారు.

---

(రెండవది) అబూ బసిర్ యొక్క ఘటనను గూర్చి, అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పందం యొక్క స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయడమే కాకుండా, అబూ బసిర్‌కు మక్కాకు తిరిగి వెళ్ళమని ఆదేశించుటకు బదులుగా అతను ఒక ప్రత్యేక పార్టీని స్థాపించి స్వతంత్రంగా నడపగలడు అని సమాధానం ఇచ్చి, ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా వ్యవహరించారు.

---

అందుకే చరిత్ర కారులు అబూ బషీర్ మరియు ఉమ్మే కుల్సూమ్‌ల సంఘటనలను ముందుగా రోమన్‌కు రాజుకు పంపిన లేఖను గూర్చి తరువాత ప్రస్తావించడం జరిగింది. అయినా కూడ అబూ సుఫ్యాన్ హర్‌ఖిల్ ఆస్థానంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా వాగ్దాన భంగానికి పాల్పడ్డారని ఆరోపణ చేయలేదు.

---

"ఓ అబూబషీర్! మేము వారితో ఒక ఒప్పందం కుదుర్చుకున్న విషయం నీకు కూడ తెలుసు. మన మతంలో ఒప్పంద ఉల్లంఘన సరికాదు. "

చూడండి! ఒకరి ప్రాణాల పోరాటం. అయినా కూడ మన మతంలో ఒప్పంద ఉల్లంఘన సరికాదు అని హుజూర్ (స) తెల్పుచున్నారు. నేటి రోజులలో మనం చిన్న చిన్న వాగ్దానాలనే ఉల్లంఘిస్తుంటాము. మన విశ్వాస స్థాయి ఏమిటో ? మనం పరిశీలించుకోవాలి.

---

అయ్యో! ఎంతటి దురదుష్టకరం!. ఈ పదాల ద్వారా ప్రత్యక్షంగా ఎవరినైతే హెచ్చరించడం జరిగిందో అతడే స్వయముగా తన చర్యను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టపడుతున్నారని, అంతేగాకా తనను హుజూర్ (స) మక్కా వారికి తప్పకుండా అప్పగిస్తారు అర్థం చేసుకున్నాడు. కాని 1300 సంవత్సరాల తరువాత వచ్చిన ఈ దయగల వారు మాత్రం , వాస్తవానికి, హుజూర్ (స) అబూ బసిర్‌ను తన సొంత పార్టీ పెటుకోని, యుద్ధం చేయడానికి ప్రలోభపెట్టారని వాదిస్తున్నారు. . పక్షపాతం నాశనం కావచ్చు! అన్యాయానికి కూడ ఎంతో కొంత పరిది ఉంటుంది."

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 06 డిసంబర్ 2024, ( 06 ఫతహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు హుదేబియా ఒప్పందం గురించి మరిన్ని వివరాలను నేను ప్రస్తావించుతాను.

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఒక నిర్దిష్ట సంఘటనను ఈ క్రింది విధంగా పేర్కొన్నారు: "లోపాలు ఒప్పందాలలో గుర్తించబడటం సర్వసాధారణం, తరువాత అది గణనీయమైన ఫలితాలకు కారణంగా మారుతుంది. అదేవిధంగా, హుదేబియా ఒప్పందంలో కూడా ఒక లోపం కనిపించింది. అదేమనగా, ముస్లిం పురుషులను తిరిగి పంపించు విషయం స్పష్టంగా నిర్దేశించబడినప్పటికీ, మక్కా ప్రజలలో నుండి ఇస్లాంను స్వీకరించి, ముసల్మానులలో కలిసిపోవు నట్టి మహిళలను గూర్చిన ప్రస్తావన ఎక్కడా లేదు. కాని ఈ విషయం కూడ చాలా త్వరలోనే మక్కాకు చెందిన అవిశ్వాసులకు అతి పెద్ద లోపంగా కనిపించ సాగింది. మొత్తానికి ఈ ఒప్పందం చేసుకోని కొన్ని రోజులే గడిచినప్పటికి కొంతమంది మక్కాకు చెందిన ముస్లిం మహిళలు అవిశ్వాసుల చేతుల నుండి తప్పించుకోగలిగి మదీనాకు చేరుకున్నారు. వారిలో మొట్టమొదటిసారిగా, మక్కాకు చెందిన ఒక ప్రముఖ అన్యారాధ నాయకుడైన క్రీ॥శే॥ ఉక్బా బిన్ ఉబై ముఈత్ కుమార్తే అయినా ఉమ్మే కుల్సూమ్ మదీనాకు చేరుకున్నారు. వీరు తల్లిగారి పరంగా చూసినచో హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి గారికి సోదరి అవుతుంది. ఉమ్మే కుల్సూమ్ ఎంతో ధైర్యంను ప్రదర్శిస్తూ కాలి నడకన మదీనాకు చేరుకున్నారు. "ఆమె ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని కాలినడకన పూర్తి చేసింది "మరియు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇస్లాం స్వీకరించినట్లుగా ప్రకటించుకున్నారు. అయితే ఆమె దగ్గరి బంధువులలో ఇద్దరు వ్యక్తులు కూడా ఆమెను పట్టుకోవటానికి ఆమేను వెంబడించారు. పైగా ఆమెను తిరిగి పంపాలని డిమాండ్ చేశారు. వారు చేసిన వాదన ఏమిటనగా, (నిజానికి ఒప్పందంలో పురుషులు అని ప్రస్తావించడం జరిగింది. కాని ) ఈ ఒప్పందం సర్వసాధారణమైనది. పురుషులు మరియు స్త్రీలు ఇరువురిపై సమానమైన ప్రభావాన్ని కల్గియుంటుంది. అయితే ఉమ్మే కుల్సూమ్ ఒప్పందంలోని పదాల పరంగ మినహాయింపు పొందడమే కాకుండా ఒక మహిళల విషయం పరంగా చూసినచో మహిళలు బలహీన వ్యక్తితంతో ముడి పడి ఉన్నందున కూడ మినహాయింపును కల్గియున్నది. పైగా మహిళలు పురుషుడికి భిన్నముగా చూసినచో వారు ఒకరి ఆధ్వర్యంలో జీవిస్తారు కావున వారిని తిరిగి పంపించినచో వారిని ఆధ్యాత్మిక మరణం నోటిలోకి పంపినట్లు అవుతుందని, మరియు ఇస్లాం నుండి దూరం చేసినట్లు అవుతుందని అర్థం. అందువలన మహిళలకు ఒప్పందం నుండి మినహాయింపు కల్పించడం ఒప్పందానికి అనుగణమే కాకుండా విజ్ఞతతో చూసిన కూడ వారికి మినహాయింపు కల్పించడం న్యాయబద్ధత మరియు అవసరం అని అనిపిస్తుంది. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే కుల్సూమ్ గారి పక్షంలో తీర్పునిచ్చారు. ఆపై వారి బంధువులను తిరిగి పంపించారు. అల్లాహ్ తాలా కూడ ఈ తీర్పుకు బలాన్ని చేకూర్చినాడు. కావున ఆ రోజులలోనే ఈ ఖుర్‌ఆన్ సూక్తి అవతరించింది. 'మహిళలు ఇస్లాంను స్వీకరించామని ప్రకటించుకుంటూ మదీనాలో మీ వద్దకు శరణార్థులుగా వచ్చినప్పుడు, వారిని బాగా పరిశీలించుము. ,ఒకవేళ వారు ధర్మవంతులని మరియు చిత్తశుద్ధి గలవారని నిరూపించబడితే , వారిని అవిశ్వాసుల వద్దకు తిరిగి పంపించకుము. ఒకవేళ వారు వివాహితులైనచో, వారి కన్యాశుల్కం వారి అన్యారాధ భర్తలకు తప్పకుండా తిరిగి చెల్లించుము. ఆ తరువాత నుండి ఏ మహిళ అయినా మక్కా నుండి మదీనాకు చేరుకున్నచో వారిని చాలా బాగా పరీక్షించేవారు. వారి సంకల్పాన్ని, స్వచ్ఛతను పరీక్షించేవారు. ఆ తరువాత ఏ మహిళలైతే గుణవంతులు, సత్సంకల్పాన్ని కల్గియున్నారని నిరూపించబడినచో, వారి ప్రస్థానంలో ఎలాంటి ప్రాపంచిక లేదా మానసిక ఆకాంక్షలు దాగిలేకున్నచో వారికి మదీనాలో బస చేయుటకు అనుమతించేవారు, ఒకవేళ వారి వివాహితులు ఉన్నచో వారి కన్యాశుల్కంను వారి అన్యారాధ భర్తలకు తిరిగి ఇచ్చేవారు. ఆ తరువాత వారు ముసల్మానులలో తమకు నచ్చిన వారిని వివాహం చేసుకోవడానికి స్వతంత్ర్యంను పొందేవారు." **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 772-773)**

ఒప్పందం యొక్క నిబంధనలకు సంబంధించి, హ‌జ్రత్ అబూ బసిర్‌కు సంబంధించిన ఒక సంఘటన నమోదు చేయబడింది. ఈ సంఘటన యొక్క వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: హుదేబియా యొక్క ఒప్పందపు నిబంధనలలోని ఒక షరతు ఏమిటంటే, ఖురైష్‌లకు చెందిన ఒక వ్యక్తి ముస్లింగా మారి మదీనాకు వస్తే, మదీనా ప్రజలు అతనికి రక్షణ ఇవ్వకూడదు, బదులుగా, వారు అతనిని తిరిగి పంపించాలి. అయితే, ఒక ముస్లిం ఇస్లాంను వీడి మక్కాకు వెళ్ళినచో, మక్కా ప్రజలు అతన్ని తిరిగి పంపించరు. ప్రారంభంలో, ఈ షరతు ముస్లింలకు చాలా అవమానకరముగా అనిపించింది. ఈ కారణంగానే చాలా మంది ముస్లింలు విముఖతను చూపారు. చివరికి హ‌జ్రత్ ఉమర్ రజి వంటి గౌరవనీయమైన మరియు మేధావంతులైన సహచరుడికి కూడా, ఆ సమయంలో భావోద్వేగ పరిస్థితుల్లో (వారు తమ హక్కులను విడిచిపెడుతున్నారనే దానిపై ప్రజలు తీవ్రంగా ప్రభావం చూపారు మరియు షాక్‌కు గురి అయ్యారు.) ఇట్టి షరతు వారికి అయిష్టతను మరియు చింతనను కల్గించింది. కాని అతి త్వరలోనే, ఈ షరతు ఖురైష్ కోసం బలహీనత మరియు ముస్లింలకు బలంను చేకూర్చునదని నిరూపించబడింది. ఎందుకనగా ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభంలో "ఒకవేళ ఒక ముస్లిం మతభ్రష్టుడై మదీనాను విడిచిపెట్టినట్లయితే, అతను కుళ్ళిన అవయవంతో సమానం అని " ముందే పేర్కొన్నారు.

కపట విశ్వాసి లేదా మనస్సులో ద్వేషంను కల్గినయున్న వ్యక్తులే ఇస్లాంను ముందుగా స్వీకరించినా, తరువాత వదిలి వేస్తారు. మత భ్రష్టులు అవుతారు. అందువలన ఒకవేళ వారు వెళ్ళాలి అని అనుకున్నచో నిస్సందేహముగా వెళ్ళవచ్చును. అలాంటి వారిని మదీనాకు తీసుకరావడం వలన ఏం ప్రయోజనం కల్గుతుంది?. అందుకే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందే మాకు ఇట్టి షరతుపై ఎలాంటి అభ్యంతరం లేదు, ఎందుకంటే అతడు కుళ్ళిన అవయవంతో సమానం అని తెలియజేశారు. " అలా అవయవాన్ని కోసి వేయడం కూడ చాలా ముఖ్యం. కాని అందుకు భిన్నముగా చూసినచో ఒక వ్యక్తి మనస్పూర్తిగా ఇస్లాంను స్వీకరించి, మక్కాను విడిచిపెట్టినట్లయితే, అతను మదీనాలో స్థిరపడినా లేదా మరెక్కడైన స్థిరపడినా కూడ అతను ఇస్లాంను బలోపేతం చేయడానికి ఒక సాధనంగా మారుతాడు, చివరికి, అల్లాహ్ అతని విమోచనకు ఒక మార్గాన్ని ఏర్పాటు చేస్తాడు.

ఈ దృక్పథం త్వరగానే నిజమని నిరూపించబడింది, ఎందుకంటే ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఒప్పందం నుండి మదీనాకు వచ్చి చాలా కాలం కాకముందే, మక్కా నివాసి మరియు బనూ జుహ్‌రహ్ తెగకు చెందిన అబూ బసిర్ 'ఉత్బా బిన్ ఉసయ్యిద్ సఖీ అనే వ్యక్తి ఇస్లాంను స్వీకరించి, మక్కా వారి ఖైది నుండి తప్పించుకోని మదీనాకు చేరుకున్నారు. అయితే మక్కాకు చెందిన ఖురైష్‌లు అతని వెనకాలే ఇద్దరు వ్యక్తులను పంపి, ఒప్పందం యొక్క షరతుల ప్రకారం, అబూ బసిర్‌ను తమకు అప్పగించమని ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కోరారు. ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ బసిర్‌ను పిలిచి తిరిగి వెళ్ళమని ఆదేశించారు. అబూ బసిర్ "నేను ముస్లింను ఈ వ్యక్తులు నాకు మక్కాలో దు:ఖాన్ని కల్గిస్తున్నారు. మరియు ఇస్లాంను వీడమని నన్ను బలవంతం చేస్తున్నారు " అని విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. ' మేము ఒప్పందానికి కట్టుబడి ఉన్నాము. కావున మిమ్మల్ని ఇక్కడ ఉంచలేము. మీరు దేవుని కొరకు ఓపికగా ఉంటే, అతను మీ కోసం ఒక మార్గాన్ని తెరుస్తాడు. మేము ఈ ఒప్పందం ద్వారా నిర్భంధించబడ్డాము మరియు ఒప్పందానికి భంగం చేయలేము. '(ఇది ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రమాణాలను నెరవేర్చే స్థాయి.) నిస్సహాయంగా, అబూ బాసిర్ ఆ వ్యక్తులతో తిరిగి వెళ్ళుటకు బయలుదేరాడు, కాని మక్కాకు చేరుకున్న తరువాత, తనపై చాలా క్రూరంగా వ్యవహరిస్తారని, పైగా ఇస్లాం వంటి గొప్ప అనుగ్రహాన్ని దాచుకోవలసి ఉంటుందని అతను చాలా భయపడ్డాడు, చాలా ఆందోళన చెందాడు. బహుశా వారి దౌర్జన్యం మరియు కౄరత్వం వలన ఎక్కడ ప్రాణాలు పోగొట్టుకుంటానో అనే భయం కూడ వారికి పట్టుకున్నది. అందువల్ల, ఈ పార్టీ మదీనా నుండి బయలుదేరి మక్కాకు కొన్ని మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి జుల్-హులైఫాకు చేరుకోగానే, సరైన అవకాశాన్ని చూసి, అబూ బసిర్ తనను తీసుకవెళ్ళేవారిలో ఉన్నటు వంటి నాయకుడిని చంపగలిగాడు. ఆ తరువాత రెండవ వ్యక్తిని కూడ అతడు చంపాలను చూశాడు. కాని అతడు తప్పించుకోని ప్రాణాలతో పారిపోయి అబూ బసిర్ కంటే ముందే మదీనాకు చేరుకున్నాడు. "అతని వెనుక, అబూ బసిర్ కూడా నెమ్మదిగా మదీనాకు చేరుకున్నాడు. ఈ వ్యక్తి మదీనాకు చేరుకున్న సమయంలో ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మసీదులో ఉన్నారు. అతని భయంకరమైన స్థితిని చూసిన తరువాత, హుజూర్ (స) ఇలా అన్నారు,' అతను కొంత భయం లేదా భీభత్సం వల్ల బాధపడుతున్నట్లు అనిపిస్తుంది. పైగా అతడు ఆయస పడుతూ మరియు వణుకుతూ నే హుజూర్ (స)తో ఇలా విన్నవించు కున్నాడు. నా మిత్రుడు హత్య చేయబడ్డాడు. నేను కూడ మరణం నోటిలో నుండి తప్పించుకోని వచ్చాను. " ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని నుండి ఈ సంఘటనను విన్న తరువాత అతనిని ఓదార్చారు. అంతలోనే అబూ బాసిర్ కూడా అక్కడికి చేరుకున్నాడు. చేతిలో ఖడ్గాన్ని పట్టుకోని వచ్చాడు. రావడంతోనే అతడు ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాడు. ఓ రసూలుల్లాహ్ ! మీరు నన్ను ఖురైష్‌లకు అప్పగించారు. మీ బాధ్యత పూర్తి అయినది. కాని అల్లాహ్ తాలా నన్ను అట్టి దుష్ట జాతి నుండి నన్ను కాపాడినాడు. కావున ఇకపై నా విషయంలో మీ ఏమాత్రం బాధ్యులు కారు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. **వయిలు ఉమ్మిహీ ముస్ఇరు హర్‌బిన్ లౌ కాన లహు అహదున్** అనగా అతని తల్లికి దు:ఖం కల్గుగాకా!. (అరబ్బుల సామేతలో, ఈ మాటలు ఒకరిని నిందించడానికి లేదా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడానికి ఉపయోగించబడతాయి), ఇలా అన్నారు. "ఈ వ్యక్తి యుద్ధాన్ని రాజేయుచున్నాడు. అతన్ని ఎవరైన నియంత్రించడానికి ప్రయత్నించినచో ఎంత బాగుండునో"

అబూ బసిర్ ఈ మాటలు వినగానే, ఒప్పందం కారణంగా ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను తిరిగి వెళ్ళమని ఆదేశిస్తారని అతను అర్థం చేసుకున్నాడు. దీనికి సంబంధించి, బుఖారీలో ఇలా గలదు. **ఫలమ్మా సమిఅ జాలిక అరఫ అన్నహు సయరుద్దూహు ఇలైహిం** అనగా అబూ బసిర్ ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ వాక్యములు విన్నప్పుడు, అతన్ని మక్కా వాసులకు తిరిగి అప్పగిస్తారని గ్రహించాడు. అందువలన అతను నిశ్శబ్దంగా అక్కడి నుండి బయలుదేరాడు. అతను తన శారీరక మరియు ఆధ్యాత్మిక మరణాలకు కారణముగా నిలిచే మక్కాకు బదులుగా, అతను ఎర్ర సముద్రం తీరం వైపు ఉన్నటు వంటి సిపుల్-బహర్ చేరుకున్నాడు.

"మక్కాలో ఉన్నటు వంటి ఇతర బలహీనమైన మరియు రహస్య ముస్లింలకు అబూ బాసిర్ ఒక ప్రత్యేక నివాసం ఏర్పాటు చేసినట్లు తెలియగానే వారు కూడ నెమ్మదిగా మక్కాను విడిచిపెట్టి సిపుల్-బహర్ చేరుకున్నారు. వారిలో అబూ జందల్ కూడా ఉన్నారు, అతను మక్కా యొక్క అధిపతి అయినా సుహైల్ బిన్ అమర్ యొక్క కుమారుడు. ...... ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని హుదైబియా ప్రాంతం నుండి వెనకకు పంపించారు. ఈ ప్రస్తావన గత జుమా ప్రసంగంలో కొనసాగింది. అలా నెమ్మది నెమ్మదిగా వారి సంఖ్య సుమారు 70, లేదా కొన్ని కథనాల ప్రకారం, 300ల వరకు చేరుకున్నది. ఈ విధముగా మదీనాతో పాటు, రెండవ ఇస్లామిక్ సార్వభౌమాధికారం కూడా ఉనికిలోకి వచ్చింది, ఇది మతం పరంగా ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేతృత్వంలో ఉన్నప్పటికి , ప్రభుత్వం పరంగా మాత్రం వేరుగా మరియు స్వతంత్రంగా ఉంది. ఒక వైపు, హిజాజ్ ప్రాంతంలో మరొక స్వతంత్ర రాజకీయ వ్యవస్థ ఉనికిలోకి రావడం ఖురైష్‌ల కొరకు చాలా ప్రమాదకరంగానే చెప్పుకోవచ్చును. మరోవైపు సిఫుల్-బహర్ యొక్క ఈ ముహాజిరిన్‌లు, మక్కా యొక్క ఖురైష్‌ల దాష్టికంల వలన చాలా బాధలను అనుభవించారు. అందుకే చాలా కాలం కాక ముందే ప్రారంభములో మక్కా వారికి మరియు మదీనా వారి మధ్య ఏర్పడినటు వంటి పరిస్థితులే ఇప్పుడు సీఫుల్ బహర్ ముహాజిరీన్‌లు మరియు మక్కా వారి మధ్య ఏర్పడ్డాయి. అంతేగాకా మదీనా నుండి సిరియాకు వెళ్ళునట్టి ప్రధానమైన మార్గంనకు అతి సమీపంలోనే ఈ సీఫుల్ బహర్ ఉన్నది. కావున ఖురైష్‌ల వ్యాపార బృంధాలతో ఈ ముహాజిరీన్‌లు కూడ యుద్ధాలు చేసేవారు. ముహాజిరిన్‌ల ఈ కొత్త యుద్ధం ఖురైష్ కోసం చాలా ప్రమాదకరమైన స్థితిని తీసుకువచ్చింది, ఎందుకంటే మొదటి విషయం గత యుద్ధంల వలన ఖురైష్ చాలా బలహీనమై పోయారు. రెండవది, వారి సంఖ్య బాగా తగ్గి పోయింది. ఇంకా, వారితో పోల్చితే, అబూ బాసిర్ మరియు అబూ జందల్ వంటి ఉత్సాహభరితమైన సహచరులు నాయకత్వం వహించిన ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ సిఫుల్-బహర్, విశ్వాసం యొక్క తాజా ఉత్సాహంతో నిండి ఉన్నందున, వారిపై చేసిన క్రూరత్వాల చేదు జ్ఞాపకాల నుండి వచ్చే బలంను ఏ ప్రతిపక్షం కూడ సరిగ్గా అంచనా వేయలేక పోతుంది. ఫలితంగా కొంతకాలం తరువాతనే, ఖురైష్‌లు నిస్సహాయతను వ్యక్తపరిచారు. అందువలన వారు అబూ బసిర్ పార్టీ యొక్క దాడులకు విసుగు చెంది, ఒక ప్రతినిధి బృందం ద్వారా, వారు ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఒక అభ్యర్థనను పంపారు. అంతేగాకా తమ బంధుత్వాన్ని కూడ గుర్తు చేస్తూ ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నారు. సిఫుల్-బహర్ యొక్క ముహాజిరిన్‌లను మదీనాకు పిలిపించుకోని వారిని కూడ తమ అధికారంలోనే భాగస్వాములుగా చేసుకోగలరు. అంతేగాకా హుదేబియాలో చేసుకున్న ఒప్పందంలోని "మక్కాకు చెందిన నూతన ముసల్మానులు మదీనాకు వచ్చినచో వారికి మదీనాలో స్థావరాన్ని కల్పించకూడదు" అనే షరతును వారే తమ ఇష్టంతో రద్దు చేసుకున్నారు. "

మదీనాకు వచ్చిన ముసల్మానులను మక్కాకు తిరిగి పంపాలనే ఈ షరతును కూడ వారే తమ ఇష్టంగా రద్దు చేసుకున్నారు. వారు ఇలా అన్నారు. మంచిది. వారిని కూడ మీ వద్దనే ఉండనీయండి .

ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఈ అభ్యర్థనను అంగీకరించి, అబూ బసిర్ మరియు అబూ జందల్‌లకు ఒక లేఖ ద్వారా ఈ సందేశాన్ని పంపారు. అనగా ఖురైష్ వారి ఇష్టానుసారంగా ఒప్పందంలో మినహాయింపును కల్పించారు కావున వారు ఇప్పుడు మదీనాకు రావచ్చు. అనగా మీరు ఇక్కడికి మదీనాకు రండి.

ఆఁ హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయబారి సిఫుల్-బహర్ చేరుకున్నప్పుడు, అబూ బసిర్ అనారోగ్యంతో మంచం పట్టి ఉన్నారు. అతను చాలా

బలహీనంగా ఉన్నాడు. అబూ బసిర్ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన లేఖను చాలా ఆప్యాయంగా పట్టుకున్నాడు, కొంత సమయం తర్వాత, అతను ఆ స్థితిలో కన్నుమూశాడు.

వారు మృతి చెందారు. ఆ తరువాత, అబూ జందల్ మరియు అతని సహచరులు సిఫుల్-బహర్లో తమ ధైర్యవంతుడైన మరియు అందగాడైన నాయకుడిని పాతిపెట్టారు. ఆపై ఆనందం మరియు దు:ఖంతో కూడిన భావాలతో వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. వారి ధైర్యవంతుడైన నాయకుడు అబూ బసీర్ మరియు ఈ ఘటనలో హీరోగా నిలిచిన అతడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాన్నిహిత్యం నుండి దూరమైనందుకు వారిలో బాధ కల్గింది. వారు స్వయముగా తమ ప్రియతమ ప్రవక్త సన్నిధికి చేరుకున్నందుకు మరియు ఖురైష్‌ల రక్త చర్యల నుండి మోక్షం లభించినందుకు ఆనందించసాగారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 774-777)**

ఎప్పటిలాగే, ముస్లిమేతర చరిత్రకారులు చారిత్రక ఘట్టాలను వక్రీకరిస్తారు మరియు ఇస్లాంకు వ్యతిరేకంగా ఆరోపణలను చేయడానికి ప్రయత్నిస్తారు.

హుదేబియా ఒప్పందం గురించి, క్రైస్తవ చరిత్రకారులు లేవనెత్తిన కొన్ని ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వ్రాసారు. "క్రైస్తవ చరిత్రకారులు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలోని ఏ ఒక్క ముఖ్యమైన అంశాన్ని కూడ ఆరోపణలు చేయకుండా విడిచిపెట్టిన ధఖాలాలు లేవు. మరియు హుదేబియా ఒప్పందం కూడా ఈ సూత్రం క్రిందకు వస్తుంది. వివిధ ద్వితీయ మరియు ముఖ్యమైన ఆరోపణలను పక్కన పెడితే, క్రైస్తవ రచయితలు హుదేబియా ఒప్పందానికి సంబంధించి రెండు అభ్యంతరాలు వ్యక్తం చేశారు:

"(మొదటి ఆరోపణ) ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హుదేబియా షరతులలో మహిళలకు మినహాయింపు కల్పించడం, ఒప్పంద నిబంధనల ప్రకారం సరికాదు. ఎందుకనగా ఒప్పందం సహజంగా చేసుకోవడం జరిగింది. కావున అందులో స్త్రీలు మరియు పురుషులు అందరు పరిగణించబడుతారు.

"(రెండవది) అబూ బసిర్ యొక్క ఘటనను గూర్చి, అనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పందం యొక్క స్ఫూర్తిని విచ్చిన్నం చేయడమే కాకుండా, అబూ బసిర్‌కు మక్కాకు తిరిగి వెళ్ళమని ఆదేశించుటకు బదులుగా అతను ఒక ప్రత్యేక పార్టీని స్థాపించి స్వతంత్రంగా నడపగలడు అని సమాధానం ఇచ్చి, ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా వ్యవహరించారు.

ఈ ఆరోపణలకు సమాధానముగా మొట్టమొదటగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈ ఒప్పందం మక్కాకు చెందిన ఖురైష్‌లతో జరిగింది. మక్కాకు చెందిన ఈ ఖురైష్‌లు ఇస్లాం ప్రారంభ కాలం నుండే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా కార్యకలాపాలు చేస్తూ వచ్చారు." ఒప్పందం వ్రాయబడుతున్నప్పుడు కూడా, వారి ప్రతినిధులు అతిచిన్న విషయాలను కూడా ఎలా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారో మనము చూడవచ్చును. మొత్తానికి ఇంకా, "వారు అతిచిన్న విషయాలపై విమర్శలు మరియు అభ్యంతరాలను లేవనెత్తడానికి అలవాటు పడ్డారు. అయినప్పటికీ, వారు సుదూర విదేశీ ప్రజలు కాదు. నిజానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జాతి ప్రజలు. కావున వారికి అన్ని పరిస్థితులు బాగా తెలుసు. ఒప్పందం చేసుకున్న ఖురైష్‌లు కూడ తమ జాతికి చెందినవారే అనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జాతి ప్రజలే. వారికి చెందిన ప్రతి అంశం వారికి బాగా తెలుసు. అందుకే వారు ఎంతో వివరముగా ఒప్పందాన్ని చేసుకున్నారు. కావున ఒప్పందంలో మహిళలు, పురుషులు పరిగణించబడుతారు అనడం. పరిగణించబడుతారా? లేదా ? అనేది వారికి కూడ తెలుసు.

మరల ఇలా వ్రాసారు.: ఒప్పందం యొక్క షరతుల పూర్తి వివరాలు మరియు వాటి పూర్తి నేపథ్యం కూడా వారి కళ్ళ ముందు ఉన్నాయి. అందువల్ల, ఈ ఒప్పందంలో పాల్గొన్న పార్టీ అయిన మక్కా యొక్క ఖురైష్‌లు, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ చర్యకు అభ్యంతరం చెప్పలేదు. అట్టి ఒప్పందానికి విరుద్ధంగా పరిగణించలేదు. కాని ఈ ఒప్పందం యొక్క నేపథ్యం గురించిన అనేక విషయాల పట్ల అవగాహన లేకపోయినా కూడ 1300 సంవత్సరాల తరువాత వచ్చిన ఈ వ్యక్తులకు అభ్యంతరాలు, ఆరోపణలు చేయు హక్కు ఎక్కడిది?. ఆ సమయంలో విగ్రహారాధకులు ఈ ఆరోపణను లేవనెత్తలేదు, అయినప్పటికీ నేటి విమర్శకులు ఇస్లాంకు వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తున్నారు.

"ఇది పూర్తిగా అశాస్త్రీయం. ఎవరితోనైతే ఈ ఒప్పందం జరిగిందో వారే అది సరైనదని మౌనంగా ఉన్నారు. కాని 1300ల సంవత్సరాల తరువాత వచ్చినవారు ఆకాశాన్ని మోస్తున్నట్లుగా భావించుకోసాగారు.

మక్కాకు చెందిన ఖురైష్‌లు మరియు ఇతర అరబ్‌కు చెందిన విగ్రహారాధకులు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాంకు వ్యతిరేకముగా ఎందుకు ఇలా వ్యవహరించారు అని ఖుర్‌ఆన్, హదీస్ మరియు అరబ్ చరిత్ర వంటి అన్ని ఆధారాలు ఉన్నా కూడ మరి ముసల్మానులు హుదైబియా ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపించినట్లు ఎక్కడ ఎందుకు ప్రస్తావన లేదు. చాలా కాలం వరకు ఎలాంటి ఆరోపణలు చేయబడలేదు. కాని నేటి తరం వారికి ఆరోపణలు కనిపిస్తున్నాయా?.

"అదనంగా, హుదైబియా ఒప్పందం తరువాత, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రోమ్ యొక్క రాజుకు ఇస్లాం వైపు ఆహ్వానిస్తూ ఒక లేఖను పంపారు. ఆ సమయంలో దైవికముగా సిరియాలో మక్కాకు చెందిన నాయకుడు అబూసుఫ్యాన్ బిన్ హరబ్ కూడ ఉన్నాడు. పైగా రోమ్ యొక్క రాజు హిరఖిల్ అతనిని తన ఆస్థానానికి పిలిపించుకొని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వాటిలో ఒక ప్రశ్న " మీ జాతికి చెందిన ఈ ప్రవక్తుత్వ వాగ్దాన వ్యక్తి ఏనాడైన ఏ ఒప్పందానైన ఉల్లంఘించారా? అని అడిగాడు. ఈ ప్రశ్నకు సమాధానంగా, అవిశ్వాసుల చీఫ్ మరియు ఇస్లాం యొక్క శత్రువులలో చాలా తీవ్రమైన వ్యక్తిగా పిలువబడే అబూ సుఫ్యాన్ పలికిన పదాలు ఇలా గలవు....

"' కాదు, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తన ఒడంబడిక విషయంలో ఎప్పుడూ ఉల్లంఘనకు పాల్పడలేదు. అయినప్పటికీ, ఈ రోజుల్లో, మేము అతనితో ఒక ఒప్పందం చేసుకున్నాము. అయితే ఈ ఒప్పందం ముగిసే వరకు అతను ఎలా వ్యవహరిస్తాడో నాకు తెలియదు. 'అబూ సుఫ్యాన్ మాట్లాడుతూ, ఈ సంభాషణ యొక్క మొత్తం పదాలలో, ఈ పదబంధం మినహా, అది కూడ హర్‌ఖిల్ మనస్సులో అనుమానంను రేకిత్తంచడం కోసం పలికాను. గాని ఇంతకు మించి నాకు మరే అవకాశం లభించలేదు.

"హుదైబియా ఒప్పందం కుదుర్చుకున్న వెంటనే అబూ సూఫీన్ మరియు హెరాక్లియస్ మధ్య ఉన్న ఈ సంభాషణ జరగలేదు. నిజానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి హర్‌ఖిల్ పేరుతో ఒక ప్రచార లేఖను పంపిన తరువాత, ఆ లేఖ హిరఖిల్‌కు చేరుకున్న తరువాత, హర్‌ఖిల్ ఆస్థాన సమావేశం నిర్వహించిన తరువాత, అబూసుఫ్యాన్‌ను వెతికించి, ఆస్థాన సమావేశంలో నిలబెట్టి ప్రశ్నించిన నాటికి తప్పకుండా చాలా రోజులే అయ్యి ఉంటాయి. ఎందుకంటే ఆ కాలంలో ప్రయాణం చేయడం అంత తేలికైన విషయం కాదు. బ హుశా అప్పటి వరకు అబూ బషీర్ మదీనాకు పరుగెత్తుకొని రావడం మరియు ఉమ్మే కల్సూమ్ వంటి ముసల్మాను మహిళలు కూడ మక్కా నుండి తప్పించుకొని మదీనాకు చేరుకొని ఉండవచ్చు. అందుకే చరిత్ర కారులు అబూ బషీర్ మరియు ఉమ్మే కుల్సూమ్‌ల సంఘటనలను ముందుగా రోమన్‌కు రాజుకు పంపిన లేఖను గూర్చి తరువాత ప్రస్తావించడం జరిగింది. అయినా కూడ అబూ సుఫ్యాన్ హర్‌ఖిల్ ఆస్థానంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా వాగ్దాన భంగానికి పాల్పడ్డారని ఆరోపణ చేయలేదు. నిజానికి అతని పదాలను చూసిన ఏదైన అవకాశం వచ్చినచో వదులుకోకూడదని ఎదురు చూస్తున్నట్లుగానే ఉన్నాడని తెలుస్తుంది. అయినప్పటికి 1300 సంవత్సరాల తరువాత జన్మించిన విమర్శకులు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకంగా ఆరోపణలు చేయడానికి ఏ మాత్రం దేవుడికి భయపడడం లేదు. అయ్యో! ఇది ఎంతో దురదృష్టకరం!.

ఒకవేళ మనం ఈ ఆరోపణల వివరాలను లోతుగా పరిశీలిస్తే, వారి బలహీనత మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

ఉదాహరణకు, మొదటి ఆరోపణ ఏమిటంటే పురుషులు మరియు మహిళలు ఇద్దరూ వాస్తవానికి ఈ ఒప్పందంలో చేర్చబడ్డారు. అయితే, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరంకుశంగా వ్యవహరిస్తూ, మహిళలకు మినహాయింపును ప్రకటించారు. మేము ఇప్పటికే చెప్పినట్లుగా (ఇది ఇంతకుముందు చర్చించబడింది), ఈ ఆరోపణ తప్పుడు మరియు నిరాధారమైనది, ఎందుకంటే ఒప్పందం యొక్క పదాలు, చాలా ప్రామాణికమైన కథనంలో నమోదు చేయబడినట్లుగా, పురుషులు మాత్రమే ఈ ఒప్పందం యొక్క అర్థం అని స్పష్టంగా ప్రస్తావించండి. అంతేగాని పురుషులు మరియు మహిళలు ఇద్దరూ కాదు. ముందుగా ప్రస్తావించబడినట్లుగా ..... సహి బుఖారిలో ఒప్పందను గూర్చిన పదాలు ఈ విధముగా పొందుపర్చబడ్డాయి. లా యాతీక మిన్నా రజులున్ వ ఇన్ కాన అలా దీనిక ఇల్లా రదదత్‌హు ఇలైనా అనగా మాలో నుండి ఏ పురుషుడైన మీ వద్దకు వచ్చినచో అతడు ముసల్మానుడైనను అతనిని తిరిగి పంపించవలెను. "

"ఇంతటి స్పష్టమైన మరియు వివాదాస్పద రహిత పదాల సమక్షంలో, వాస్తవానికి ఈ ఒప్పందంలో పురుషులు మరియు మహిళలు ఇద్దరూ పరిగణించ బడుతారని అభ్యంతరం చెప్పడం, అన్యాయం మాత్రమే కాదు, ఇది పూర్తిగా మోసం పూరితం. అప్పుడు వివిధ చారిత్రక కథనాలలో, రాజుల్ (పురుషుడు) 'అనే పదంను పేర్కొన కుండా ఒప్పందంలో సాధారణ పదాలు ఉపయోగించబడనవి. ఆయా పదాల ద్వారా పురుషులు, స్త్రీలు ఇరువురిని పరిగణించ వచ్చును అని అన్నచో అందుకు సమాధానం ఏమనగా, ఇందుకు ప్రామాణికమైన కథనాన్ని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. ఒకవేళ ప్రామాణికమైన కథనాలలో రజుల్ అనే పదం వచ్చినచో ఖచ్చితముగా దానినే సరైనదిగా పరిగణించాలి. ఇవియే గాకుండా చారిత్రాక కథనాలను చూసినట్లయితే, వాటిని కూడ పరిశీలన దృష్టితో చూసినట్లయితే అవి వివరణకు మద్దతును ఇచ్చినట్లుగా ఉంటాయి. ఈ విషయాన్ని

మేము పైనే తెలిపాము. ఉదా॥ చరిత్రకు సంబంధించిన అతి ప్రాముఖ్యమైన, ఆమోధయోగ్యమైన గ్రంథాన్ని చూసినచో సీరత్ ఇబ్నే హష్షామ్‌లో ఈ పదాలున్నాయి. **మన్ అతా ముహమ్మదన్ మిన్ ఖురైషిన్ బిఘైరి ఇజ్‌ని వలియ్యిహీ రద్దహు అలైహిం** అనగా ఏ వ్యక్తి అయితే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) సన్నిధికి తన తల్లిదండ్రుల అనుమతి లేకుండా చేరుకుంటాడో అతనిని ఖురైష్‌లకు తిరిగి అప్పగించాలి. ”

“నిస్సందేహంగా, ఈ అరబిక్ పదాలలో,‘ పురుషుడు ’అనే పదం స్పష్టంగా ప్రస్తావించ బడనప్పటికి, అరబిక్ భాష గురించి చాలా ప్రాథమిక జ్ఞానాన్ని కలిగి ఉన్న వ్యక్తికి కూడా అరబిక్ లో, అనేక ఇతర భాషల మాదిరిగా కాకుండా, పురుషులు మరియు మహిళలకు ప్రత్యేక కాలాలు మరియు ఉచ్చారణలు ఉపయోగించ బడుతున్నాయని తెలుసు. ఒప్పందాల పరిభాష వివరణలో తప్పకుండా పురుషులనే పరిగణిస్తారు, కాని పురుషులు మరియు మహిళల సమిష్టిగా పరిగణించరు. నిస్సందేహంగా కొన్ని సందర్భాలలో సాధారణ వాక్యమును పేర్కొనడంలో పురుషుల వ్యాకరణమును ఉచ్చరిస్తూ అందులో పురుషులను మరియు స్త్రీలను పరిగణిస్తారు. అయితే అలాంటి ఏ వాక్యము ఇక్కడ ఉపయోగించబడలేదని అర్థమవుతుంది. నిజానికి ఇక్కడ ఒప్పందపు పదాలు ఉన్నాయి. అవి చట్టానికి సమానమైన స్థాయిని కల్గి యుంటాయి. నిజం చెప్పదలచినచో అంతకు మించిన స్థాయిని కల్గియుంటాయి. ఎందుకనగా ఆ సందర్భములో ఒక్కొక్క పదాన్ని ఎంతో ఆలోచించి, అర్థం చేసుకొని వ్రాయడం జరుగుతుంది. పదాల ఎంపిక కూడ ఇరు పక్షాల వారి క్రాస్ ఎగ్జామినేషన్ మరియు ఆమోదం తరువాతయే చేయబడుతుంది. కావున ఇలాంటి వాక్యములలో ప్రత్యేక అర్థమును ఇచ్చు మరియు పరిమితమైన స్థాయిని కల్గునట్టి అర్థవంతమైన పదాలనే తప్పకుండా ఉపయోగించడం జరుగుతుంది.

క్రాస్ ఎగ్జామినేషన్ మరియు దాని వివరణలను మీరు గత జుమా ప్రసంగంలోనే ఆలకించారు. ఎంతటి వివరణతో అవిశ్వాసుల ప్రతినిధులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారో తెలుస్తుంది. “ కావున ఈ దృష్టిలో చూసిన కూడ ఈ ఒప్పందంలో కేవలం పురుషులనే పరిగణించడం జరిగింది కాని, పురుషులను, స్త్రీలను కాదని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది.

ఇది కాకుండా, నేను పైన చెప్పినట్లుగా, స్త్రీలు ఒక బలహీనమైన స్వభావం గలవారు. సాధారణముగా వారు భర్త లేదా భర్త బంధువుల దయతో జీవిస్తుంది. అలాంటి వారిని వెనుకకు తిరిగి పంపడం అనగా, వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత మరల తమ చేతులతో అవిశ్వాసం మరియు బహుదేవతారాధన వైపు వెనక్కి నెట్టడం అని అర్థం. ఇది దయ మరియు కరుణ యొక్క భావోద్వేగాలకు మరియు సమానత్వం మరియు న్యాయం యొక్క భావోద్వేగాలకు దూరంగా ఉ ంటుంది. నిస్సందేహముగా ఒక పురుషుడిని వెనుకకకు పంపించినా కూడ, మక్కాకు చెందినా అవిశ్వాసులు అతనిని అనేక రకాల శిక్షలకు మరియు దు:ఖాలకు గురి చేస్తారనే భయం ఉంటుంది. కాని పురుషుడు చివరికి పురుషుడే కదా!. అతడు ఎక్కువ బాధలను భరించగలడు లేదా అటు ఇటు పారిపోవటం కూడ చేయగలడు. లేదా ఒక సమూహాన్ని ఏర్పాటు చేసుకొని తన విమోచన కోసం అనేక మార్గాలు సృష్టించుకోగలడు. (అబూ బాసిర్ చేసినట్లే, )కాని ఒక నిస్సహాయ మరియు ఏ పాపం తెలియని ముస్లిం మహిళలు ఏమి చేయగలరు?. ఇలాంటి పరిస్థితులలో వారు ఇస్లాంను వీడుతారు లేదా హత్యకు గురి అవుతారు. ఇలాంటి పరిస్థితులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి దయ మరియు కరుణా ప్రపూర్ణుడు ఇట్టి నిస్సహాయ, నిరాధార ముస్లిం మహిళలను దౌర్జన్య అవిశ్వాసుల క్రూరత్వాలకు తిరిగి అప్పగిస్తారని అనుకోవడం చాలా అవివేకం. కావున అక్కడ చేపట్టిన పని కేవలం ఒప్పందపు పదాలకు అనుగుణముగా మాత్రమే కాకుండా న్యాయబద్ధమైనది మరియు సరైనది కూడ. అంతేగాకుండా న్యాయబద్ధత, కరుణా, స్వభావపు ఏకీకృత నిబంధనల ప్రకారంగా కూడ సమంజసమైనది మరియు సరైనది. అణచివేతకు గురైన మరియు నిస్సహాయమైన మహిళల రక్షణ కోసం చేపట్టిన ఒక నిర్ణయం పట్ల ఆరోపణలు చేయువారు అభ్యంతరం వ్యక్తం చేయడం చాలా అవమానకరం మరియు నిస్సిగ్గు చర్య.

రెండవ ఆరోపణ అబూ బసిర్ ఘటనకు సంబంధించినది. ఏదేమైనా, ఒకవేళ పరిశీలన దృష్టితో చూసినట్లయితే ఈ ఆరోపణ కూడ పూర్తిగా బలహీనంగా మరియు నిరాధారమైనదని ఋజువు అవుతుంది. నిస్సందేహంగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ వ్యక్తి అయినా, అనగా, మక్కా యొక్క అవిశ్వాసుల నుండి మదీనాకు పారిపోయి వచ్చిన వ్యక్తి, అతను ముస్లిం అయినా తిరిగి అతనికి మదీనాలో ఉండటానికి అనుమతి ఇవ్వబడదని, అతనిని తిరిగి పంపించడం జరుగుతుందని ఒప్పందం చేసుకున్నారు. కాని ఇక్కడ ప్రశ్న ఏమిటంటే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి ఒప్పందాన్ని ఉల్లంగించారా?. అస్సలు కాదు! అస్సలు కాదు! నిజానికి, హుజూర్ (స) ఈ ఒప్పందంను సంపూర్ణముగా మరియు అద్భుతముగా నేరవేర్చినారు. ప్రపంచంలో ఇందుకు ఉదాహరణ మరెక్కడ కనిపించదు. ఆలోచించండి – ఇస్లాం యొక్క సత్యంను గుర్తించిన అబూ బషీర్ మక్కా నుండి పారిపోతాడు. అవిశ్వాసుల యొక్క హింస నుండి తనను తాను రక్షించుకోవడానికి మరియు తన విశ్వాసాన్ని కాపాడటానికి, అతను రహస్యంగా మదీనాకు చేరుకుంటాడు. ఏదేమైనా, అతని క్రూరమైన బంధువులు అతనిని మరియు ఖడ్గం యొక్క శక్తితో కూడా అతనిని వెంబడిస్తారు, వారు అతనిని ఇస్లాం సత్యం నుండి బలవంతంగా మార్చాలని భావిస్తుంటారు. ఈ అంశంపై ఇరు వర్గాల వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకుంటారు. అబూబషీర్ భావోద్వేగ స్వరంలో మరియు భయపడిన పద్ధతిలో, ఇలా విన్నవించుకుంటాడు. ఓ ‘అల్లాహ్ ప్రవక్తా! అల్లాహ్ నాకు ఇస్లాం యొక్క అనుగ్రహంతో ఆశీర్వదించాడు. నేను మక్కాకు తిరిగి వెళ్ళినచో దు:ఖమయమైన మరియు భయంకరమైన జీవితం నా ముందు ఉన్నది. అది మీకు కూడ తెలుసు. దేవుని కొరకు నన్ను తిరిగి పంపించవద్దు!. ’అయితే, ఇందుకు భిన్నముగా అబూ బసిర్ యొక్క బంధువులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో “ మాకు చెందిన ఏ వ్యక్తి అయినా మదీనాకు వచ్చినచో అతనిని తిరిగి పంపించాలని మీ మధ్యలో మరియు మా మధ్యలో ఒప్పందం జరిగింది. కావున అతనిని పంపించండి. ” అని కోరుతారు. అబూ బషీర్ యొక్క దు:ఖం మరియు అనుచరుల పౌరుషం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కన్నుల ముందు కదలాడుతున్నది. స్వయముగా హుజూర్ (స) గారి భావోద్వేగాలు వారి హృదయంలో తొక్కిసలాడు తున్నాయి. ” (హుజూర్ (స) మనస్సులో చాలా బాధ కలిగించింది) కానీ నీతి మరియు నిజాయితితో కూడిన ఈ ప్రతిరూపం ” ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం “ ఒక రాతి పోలిక వలే అట్టి ఒడంబడికకు గట్టిగా కట్టుబడి ఉంటూ ఇలా తెలిపారు. ఎంతో అందమైన పదాలలో ఇలా తెలియజేశారు:

“ఓ అబూబషీర్! మేము వారితో ఒక ఒప్పందం కుదుర్చుకున్న విషయం నీకు కూడ తెలుసు. మన మతంలో ఒప్పంద ఉల్లంఘన సరికాదు. ”

చూడండి! ఒకరి ప్రాణాల పోరాటం. అయినా కూడ మన మతంలో ఒప్పంద ఉల్లంఘన సరికాదు అని హుజూర్ (స) తెల్పుచున్నారు. నేటి రోజులలో మనం చిన్న చిన్న వాగ్దానాలనే ఉల్లంఘిస్తుంటాము. మన విశ్వాస స్థాయి ఏమిటో ? మనం పరిశీలించుకోవాలి. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు.

కావున నీవు వారితో తిరిగి వెళ్ళిపొమ్ము! ఒకవేళ నీవు సహనం మరియు స్థిరత్వంతో ఇస్లాంపై నిలకడగా ఉన్నచో, అల్లాహ్ నీ కొరకు మరియు నీలాంటి ఇతరుల నిస్సహాయ ముసల్మానుల కొరకు స్వయముగా ఒక మోక్ష మార్గంను తెరుస్తాడు.

మరియు వారి విమోచనకు ఒక మార్గం నిజంగా తెరుచుకోవడాన్ని కూడ మనం చూశాము.

ప్రవక్త (స) గారి ఈ సూచనల వెలుగులో, అబూ బసిర్ మక్కా వారితో కలిసి బయలుదేరాడు. అయితే అతడు మక్కాకు వెళ్ళునట్టి మార్గంలో తనను బంధించిన వారితో పోరాడి, విజయం సాధించి మరల తిరిగి మదీనాకు వచ్చినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని చూడడంతోనే ఎంతో కోపంగా ఇలా అన్నారు. **వయులు ఉమ్మిహీ ముస్ఇరు హర్‌బిన్ లౌ కాన లహు అహదున్.** అనగా ‘“ అతని తల్లికి దు:ఖం కల్గుగాకా!. ఈ వ్యక్తి యుద్ధాన్ని రాజేయునట్లుగా ఉన్నాడు. అయ్యో! ఎవరైనా అతన్ని నియంత్రించండి!.

“ఈ మాటలు విన్న తరువాత, అబూ బసిర్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని తిరిగి పంపించేస్తారని అర్థం చేసుకున్నాడు. ఆపై రహస్యంగా మదీనాను విడిచిపెట్టి, తనకోసం ఒక దూరపు ప్రదేశంలో తనకు ఒక నివాసాన్ని ఏర్పర్చుకుంటాడు. ఇప్పుడు, ఈ మొత్తం వ్యవహారాన్ని న్యాయంగా విశ్లేషించినచో ఇందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా బాధ్యత వహిస్తారు.? మరియు వారిపై ఏ విధముగా ఆరోపణలు చేయగలరు?. నిజానికి ఈ వ్యవహారంలో హుజూర్ (స) తమ మనోభావాలను అణిచివేసుకుంటూ, ఒప్పందాలను నెరవేర్చినారు. ఈ క్రమంలో ఒక్కసారి కాకుండా రెండు సార్లు అబూ బషీర్‌ను తిరిగి పంపించారు. ఎంతటి అద్భుతమైన పదాలతో తిరిగి పంపించారో వాటికి ప్రపంచ చరిత్ర ఉదాహరణను చూపెట్టలేదు. హుజూర్ (స) తమ సొంత భావోద్వేగాలను అణచివేసుకున్నారు, తన సహచరుల భావోద్వేగాలను అణచివేసారు. అబూ బాసిర్ యొక్క భావోద్వేగాలను అణచివేసారు. అన్ని పరిస్థితులలో ఒప్పందాన్ని పూర్తి చేశారు. ఇలాంటి తరుణంలో ఒకవేళ అబూబషీర్ స్వయముగా మక్కా ప్రజల నుండి విముక్తి పొంది ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయినచో ఇందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలా ఆరోపణలు చేయబడుతాయి?. ఒప్పందపు ఏ నిబంధన మేరకు హుజూర్ (స) బాధ్యుడిగా ఉన్నారో చెప్పండి!. అనగా మక్కా నుండి ఎవరు ఎక్కడికి పారిపోయినా కూడ వారిని తిరిగి మక్కాకు చేర్చాలనే ఒప్పందం ఎక్కడ ఉన్నది. అయ్యో! ఇది ఎంత దురదృష్టకరం! ఇస్లాం యొక్క శత్రువులు ఏ విషయంలో కూడ ఇస్లాంతో న్యాయంగా వ్యవహరించలేదు.

ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ బషీర్ కు నీవు మదీనాకు తిరిగి రమ్ము అని అతను ఏర్పాటు చేసుకున్న స్థావరానికి ఉత్తర్వులను పంపిచగలిగినప్పుడు, నిజానికి హుజూర్ (స)) అలా పంపనందున, హుజూర్ (స) ఒప్పందం యొక్క మాటలను విచ్ఛిన్నం చేయనప్పటికీ, వారు దాని స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరించారు అని ఆరోపణ చేసినట్లయితే, ఇది కూడ అర్థం పర్థం ఆరోపణయే అనబడుతుంది.

ఈ ఆరోపణను అర్థరహిత ఆరోపణగా చెప్పవచ్చును. స్వయముగా ఒప్పందపు పదాలు మరియు ఆయా పదాల అర్థాలు కూడ అట్టి ఆరోపణను రద్దు చేస్తాయి. ఒప్పందపు షరతు ఏమిటనగా, ఒకవేళ మక్కాలోని ఏ వ్యక్తి అయినా ముస్లింగా మదీనాకు పారిపోతే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని అతన్ని తిరిగి పంపిస్తానని ఒప్పందం యొక్క షరతు, ఈ పరిస్థితి యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, అటువంటి వ్యక్తి, ముస్లిం ఉన్నప్పటికీ, మదీనా యొక్క ఇస్లామిక్ ప్రభుత్వంలో అతనిని స్వీకరించడం జరుగదు. మరో మాటలో చెప్పాలంటే, అతను నమ్మకం పరంగా ముస్లిం అయినప్పటికీ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని మదీనా ప్రభుత్వంలోకి తీసుకోరు. అప్పుడు, అటువంటి వ్యక్తి ఒప్పందం యొక్క పరిస్థితుల ప్రకారం ఇస్లామిక్ ప్రభుత్వం నుండి బహిష్కరించబడితే, అలాంటి వ్యక్తిని గూర్చి అతను ఎక్కడ ఉన్నా అతడు తిరిగి వెళ్ళిపోవాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలు జారి చేయాలని ఎలా కోరగలరు?. ఒకవేళ అలాంటి వ్యక్తికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఆశ్రయం కల్పించినచో అది దౌర్జన్యం అనబడుతుంది. కాని ఇక్కడ ఒప్పందం మాత్రం అలాంటి వ్యక్తి ముస్లిం అయినప్పటికి అతన్ని తన ప్రభుత్వంలో చేర్చుకోకూడదు. అలాంటప్పుడు హుజూర్ (స) అట్టి వ్యక్తిని తమ మదీనా ప్రభుత్వం నుండి బహిష్కరించి అతన్ని మక్కా ప్రజలకు అప్పగించి,, మదీనా నుండి అతన్ని బయటకు పంపినట్లయితే, అతనిని మీరు మీ ప్రభుత్వంలో చేర్చుకోని, అతనికి ఎందుకు ఉత్తర్వును పంపించలేదు? అని ఆరోపణ చేస్తున్నారు. అందువల్ల, రాజకీయంగా చెప్పాలంటే, ఈ ఆరోపణ చాలా బలహీనంగా ఉంది మరియు చాలా నిరాధారముగా ఉంది మరియు అర్థరహితంగా ఉంది, తెలివిగల వ్యక్తి ఏమాత్రం పట్టించుకోడు. “ఇంకా, నిజం ఏమిటంటే, అవిశ్వాసులచే ఈ ఒప్పందంలో చేర్చబడిన ఈ అసమంజసమైన షరతు, అనగా మదీనాలో ముస్లిం ముహజిర్‌కు నిలయం మంజూరు చేయబడదు. దీనినే దేవుడు వారికి శిక్షగా మార్చినాడు. ఆపై ఇలా తెలిపాడు. మా ప్రవక్తా మొత్తానికి ఒప్పందాన్ని నెరవేర్చినారు. కాని మీరే మీ మార్గాన్ని మీ చేతులతో ముళ్ళ కంపను విత్తుకున్నారు. మీరు స్వయముగా ఏర్పాటు చేసుకున్న నిబంధనతలో మీ చేతులు కోసుకున్నారు.

మీరు స్వయముగా తెలిపారు. మక్కా నుండి ఏ పురుషుడైన ముస్లింగా మదీనాకు వచ్చినచో అతనిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఉండడనివ్వకూడదు. పైగా అతడు మదీనా ప్రభుత్వం నుండి బహిష్కరించారని భావించబడును. ఈ మదీనా ప్రభుత్వం నుండి బహిష్కరించబడిన ప్రజలు ఎక్కడ ఉన్నా కూడ వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞాపిస్తూ వారిపై తమ ప్రభుత్వం అధికారాన్ని చేలాయించుతూ వారిని మక్కాకు చేర్చవలెనని మరల ఏం ముఖము పెట్టుకోని మాట్లాడుతున్నారు?. ఇది పూర్తిగా మూర్ఖత్వపు మాటలు. అంతేగాకా అలాంటి ప్రజల ఆధ్యాత్మిక మరియు విశ్వాసాలపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సందేహముగా ఆధికారం చెలాయించ వచ్చును. కాని వారి బౌతిక మరియు రాజకీయ జీవితంపై ఎలాంటి అధికారం ఉండకూడదు అని మీరే షరతు విధించారు. ”రాజకీయ పరంగా, ప్రభుత్వ పరంగా, చట్టపరంగా హుజూర్ (ఃస) కు ఎలాంటి అధికారం ఉండదు. కాని వారు ముసల్మానులు అయినందున, ఆధ్యాత్మిక పరంగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేశారు . కావున ముసల్మానులు మరియు విశ్వాసులు అనబడుతారు. అంతేగాని రాజకీయ పరంగా మీ వారు కాదని వారే స్వయముగా షరతు విధించారు. ఆ షరతును హుజూర్ (స) కూడ సరే వారు మా వారు కాదు అని కూడ అంగీకరించారు. “ మీరే స్వయముగా వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభుత్వం నుండి బహిష్కరించినప్పుడు మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలా ఆరోపణలు చేస్తారు?. మొత్తానికి ఇది మక్కాకు చెందిన ఖురైష్‌ల ఎత్తుగడ. చివరికి వారిపైనే పడింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉనికి ఎల్లప్పుడు ప్రవితముగానే ఉన్నది. హుజూర్ (స) ఒప్పందపు పదాల హక్కును కూడ నెరవేర్చినారు. అబూబషీర్‌ను మక్కా వారికి అప్పగిస్తూ మదీనా నుండి పంపించారు. అలా హుజూర్ (స) ఒప్పందపు స్ఫూర్తిని కూడ పూర్తి చేశారు. ఈ షరత్ యొక్క ముఖ్యఉద్దేశం కూడ ఇదే. హుజూర్ (స) అబూబషీర్ మరియు అతని మిత్రులను తమ ప్రభుత్వ పరిధి నుండి బహిష్కరించారు. మొత్తానికి వారు అన్ని వ్యవహారాలలో నిజాయితి వంతులుగానే ఉన్నారు. మక్కాకు చెందిన ఖురైష్‌లు వారు పర్చిన వలలోనే వారే చిక్కుకున్నారు. చివరికి వారే అవమానించబడి స్వయముగా హుజూర్ (స) సన్నిధికి చేరుకోని అట్టి షరతును రద్దు చేస్తున్నామని ప్రకటించారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం **వయిలున్ ఉమ్మిహీ ముస్ఇరు హర్‌బిన్ లౌకాన లహు అహదున్** (అనగా అతని తల్లికి దు:ఖం కల్గుగాకా. ఈ వ్యక్తి యుద్ధాన్ని రాజేస్తున్నాడు. ఎవరైన ఇతనిని అదుపు చేసినచో బాగుండును) అనే పదాలు పలికి అబూబషీర్‌కు సైగ చేశారని ఆరోపణ చేస్తుంటారు. ” ఇలాంటి ఆరోపణ కూడ చేస్తుంటారు. ఆ పదాలతోనే అబూబషీర్‌కు సలహా ఇచ్చారని అంటారు. “ నీవు వేరొక వర్గాన్ని తయారు చేసుకోని ఖురైష్‌లతో యుద్ధం ప్రారంభించుము. ఎంతటి దుర్మార్గపు ఆలోచన, ఎంతటి దౌర్జన్యం. పరిస్థితుల దృష్ట్యా ఎంతటి మూర్ఖత్వం. ఈ పదాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యనిదర్శనకు మరియు అనవసరమైన యుద్ధాన్ని నిరసిస్తూ పలికిన పదాలని స్పష్టమైన సాక్ష్యాన్నిస్తున్నాయి. ” హుజూర్ (స) ఇలా అన్నారు. ఇతడు యుద్ధాన్ని రాజేయాలను చూస్తున్నాడా?. అని అర్థం. అంతేగాని నీవు యుద్ధాన్ని ప్రారంభించుము అని మాత్రం అర్థం కాదు. “ పైగా హుజూర్ (స) అబూబషీర్ యొక్క చర్యకు తమకు ఎలాంటి సంబంధం లేదని, నిరసన తెల్పుచూ పలికిన మాటలకు ఆధారాలు. అంతేగాని అతనికి యుద్ధం ప్రారంభించమని సంకేతాలనిచ్చు పదాలు కావు అవి.

ఒకవేళ ఎవరైన సర్ విలియం ఆలోచించినట్లుగా ఆలోచించినచో అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి పదాలు **లౌకాన లహు అహదున్** కు అర్థం “ఒకవేళ అతనికి ఎవరి సహకారమైన లభించినచో ” కావున దీని తెలియునదేమనగా, ఒకవేళ అబూ బషీర్‌కు ఎవరి సహకారమైన లభించినచో అతడు యుద్ధాన్ని ప్రారంభించును. అనే ఉద్దేశం గలదు. ఈ విధముగా ఆ పదాలలో పరోక్షముగా యుద్ధాన్ని ప్రేరేపించు సంకేతాలు గలవని ఆలోచించినచో ....

అందుకు సమాధానం ఏమిటనగా, మేము చేసిన అర్థం అరబి వాక్యమునకు పూర్తి అనుగుణముగా ఉన్నది. ” మేము చరిత్రను అనుసరించి చేశాము. “ అందుకు ఉదాహరణ అహదీసులలో కూడ అనేక చోట్ల కనిపిస్తుంది. ఇవియే గాకుండా ఒకవేళ ఇతర అర్థాలే సరైనవిగా భావించినా ” సర్ విలియం వంటి వారు చేసినట్లుగా ” కూడ ఆ వాక్యము యొక్క పూర్వాపరాల దృష్ట్యా ఆ వాక్యపు అర్థం ఒకవేళ అబూ బషీర్‌కు ఎవరైన సహకరించినచో అతడు తప్పకుండా యుద్ధాన్ని రాజేయును కాని కృతజ్ఞత ఏమిటంటే అతనికి మదీనాలో అలాంటి వారు ఎవరు సహకరించలేదు. అనే వచ్చును. దీని ద్వారా కూడ వచ్చే అర్థం ఇదే. ఒకవేళ సహకరించినచో జరుగును. కాని మా వద్ద అతనికి సహకరించు వ్యక్తి ఎవరు లేరు.

కావున ఎలాంటి అర్థాన్ని తీసుకున్నా ఆ వాక్యపు పూర్వాపరాల దృష్ట్యా ఆ వాక్యపు ప్రారంభపు పదాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబషీర్‌ను నిందించారు , కాని యుద్ధానికి ప్రోత్సహించలేదని సాక్ష్యాన్ని ఇస్తున్నాయి.

తమ మాటను ఇంతటి ఆక్రోషం మరియు నిందించు పదాలతో అనగా “ ఫలాన వ్యక్తి తల్లికి దు:ఖం కల్గుగాకా! అతడు యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నాడు” ప్రారంభించిన వ్యక్తి, ఆ తరువాత “ఆం ఆం యుద్ధాన్ని రాజేయుము ” ఆ వెంటనే ఇలాంటి పదాలను ఉచ్చరించగలడా!. ఆరోపణ చేయు క్రమంలో బుద్ధిని కోల్పోకూడదు. మొత్తానికి ఈ విమర్శకులు తమకు తాము మేధావులమని చెప్పుకుంటారు కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన ఆంశం వచ్చినప్పుడు, ఇస్లాం చరిత్రకు చెందిన ఆంశం వచ్చినప్పుడు పూర్తిగా మానసిక సమతౌల్యాన్ని కోల్పోయి మాట్లాడుతుంటారు. “ అన్నింటిని మించి ఇక్కడ చూడదగిన మరొక విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పదాలు అబూ బషీర్‌పై ఎలాంటి ప్రభావాన్ని చూపించాయి?. ఆ పదాలను అబూ బషీర్ ఏ విధముగా అర్థం చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి ఆ కథనములోనే ఈ పదాలు ఉన్నాయి. **ఫలమ్మా సమిఅ జాలిక అరఫ అన్నహు సయరుద్దుహు ఇలైహిం.** అనగా “‘ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ మాటలను అబూ బాసిర్ విన్నప్పుడు, హుజూర్ (స) అతన్ని మక్కా ప్రజలకు ఏ సందర్భంలోనైనా తిరిగి అప్పగించుతారని అతను అర్థం చేసుకున్నాడు, ’అందుకే అతడు రహస్యంగా పారిపోయి వేరే చోటకు చేరుకున్నాడు.

అయ్యో! ఎంతటి దురదుష్టకరం!. ఈ పదాల ద్వారా ప్రత్యక్షంగా ఎవరినైతే హెచ్చరించడం జరిగిందో అతడే స్వయముగా తన చర్యను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టపడుతున్నారని, అంతేగాకా తనను హుజూర్ (స) మక్కా వారికి తప్పకుండా అప్పగిస్తారు అర్థం చేసుకున్నాడు. కాని 1300 సంవత్సరాల తరువాత వచ్చిన ఈ దయగల వారు మాత్రం , వాస్తవానికి, హుజూర్ (స) అబూ బసిర్‌ను తన సొంత పార్టీ పెటుకోని, యుద్ధం చేయడానికి ప్రలోభపెట్టారని వాదిస్తున్నారు. . పక్షపాతం నాశనం కావచ్చు! అన్యాయానికి కూడ ఎంతో కొంత పరిది ఉంటుంది.” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 778-785)**

ఎల్లప్పుడూ న్యాయం యొక్క ప్రతిపాదకులుగా చెప్పుకునే వారి ద్వంద ప్రమాణాలు ఇవి. ఇది ప్రపంచంలో అల్లరులకు దారితీసింది, మరియు ఈ రోజు మనం చూస్తున్న ఆ అల్లరులు కూడ ఇవే. అల్లాహ్ ఈ రోజు ప్రపంచానికి, ముఖ్యంగా ముస్లింలకు వివేకాన్ని ప్రసాదించుగాకా!. ఈ దజ్జాల్ చేష్టల నుండి కాపాడును గాకా!.

# జుమా ప్రసంగము

ఇస్లాంలో ఖిలాఫత్ ఏర్పడునని అల్లాహ్ తఆలా ముస్లిములతో వాగ్దానము చేసినట్లు ఈ సూక్తి ద్వారా స్పష్టమగుచున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము మేరకు ముస్లిముల కర్మల, విశ్వాస స్థితి వలన కొంత కాలము వరకు ఈ బహుమానము వెనక్కి తీసుకోబడును. కాని అల్లాహ్ తాలా వెంటనే మరొక వాగ్దానము ఇట్లు చేసెను. పటిష్ఠ విశ్వాసం గలవారిలో, సత్కార్యములు చేయువారిలో, అల్లాహ్ తాలా యొక్క ఈ చివరి సంపూర్ణమైన ధర్మమును అనుసరించు వారిలో ఈ పరంపరను మరల ప్రారంభించెదనని ఆ పరంపర ప్రవక్తృత్వ విధానములో ప్రపంచములో మరల ఖిలాఫత్ ఏర్పడును, కొనసాగును.

ఒకవేళ కేవలం 30 సంవత్సరముల వరకు ఖిలాఫత్ ఉండ దలచినచో ఆ తరువాత అంతము కావలసి యున్నచో, ఇంత చిన్న కాలమే ఇస్లాం కోసం దేవుడు నిశ్చయించుకున్నచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరో 30 సంవత్సరముల జీవితం ఇచ్చి ఉండవచ్చును కాదా?, 93 సంవత్సరముల జీవితం ఏదో అసాధ్యమైన జీవితం కాదు. అలాంటప్పుడు మరి ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమి యున్నది?.

ప్రజలు విద్య. వివేకమును పోగొట్టుకొన్నప్పుడు, మనసు పరిపూర్ణము చెందే, మానవ ఆత్మలు విద్యా, ఆచరణపరంగా ఉన్నత స్థితికి చేరే ధార్మిక వివేకవంతమైన బోధనలు అంతరించిపోయినప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తను పంపెను. ప్రజలు మార్గభ్రష్టులైనప్పుడు అనగా, ప్రజలు దేవున్ని, దేవుడు సూచించిన సన్మార్గాము నుండి చాలా దూరమైనప్పుడు, అలాంటి సమయంలో అల్లాహ్ తాలా నిరక్షరాస్యులైన తన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆత్మలను పరిశుద్ధ పరచెను. గ్రంథములోని విద్య, వివేకముతో వారిని పూరించెను. అనగా, చిహ్నాలను, అద్భుతాలను చూపించి వారిలో అల్లాహ్ పట్ల ఒక గట్టి నమ్మకంను కల్గించు స్థాయి వరకు చేర్చేను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ వల్లనే మాకు మనశ్శాంతి కలుగుచున్నదని కూడ వారు వ్రాసిరి. భయ పెట్టుటకు వ్యతిరేకులు చేసిన చర్యలలో కూడ అల్లాహ్ తఆలా తన ప్రత్యేక శుభములతో, ఖిలాఫత్‌తో ముడిపడియున్నందున వారికి మనశ్శాంతి కలిగించేది.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 మే 2017 (05 హజ్రత్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అనువాదము: అనగా మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. (అన్నూర్:56)

ఇస్లాంలో ఖిలాఫత్ ఏర్పడునని అల్లాహ్ తఆలా ముస్లిములతో వాగ్దానము చేసినట్లు ఈ సూక్తి ద్వారా స్పష్టమగుచున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము మేరకు ముస్లిముల కర్మల, విశ్వాస స్థితి వలన కొంత కాలము వరకు ఈ బహుమానము వెనక్కి తీసుకోబడును. కాని అల్లాహ్ తాలా వెంటనే మరొక వాగ్దానము ఇట్లు చేసెను. పటిష్ఠ విశ్వాసం గలవారిలో, సత్కార్యములు చేయువారిలో, అల్లాహ్ తాలా యొక్క ఈ చివరి సంపూర్ణమైన ధర్మమును అనుసరించు వారిలో ఈ పరంపరను మరల ప్రారంభించెదనని ఆ పరంపర ప్రవక్తృత్వ విధానములో ప్రపంచములో మరల ఖిలాఫత్ ఏర్పడును, కొనసాగును.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి6, పుట 256, హదీస్ 18596)

ముసల్మానుల ధార్మిక పండితుల తప్పుడు దృకోణాల వలన, పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల ఆంతర్యమును సరిగా అర్థం చేసుకోకపోవడం వలన, కేవలం నామ మాత్రపు విశ్లేషణలు, వివరణల వలన ఖిలాఫత్ వ్యవస్థ ఎలా ఏర్పడునను విషయమును ముస్లిములలో అధికులు అర్థము చేసుకోలేకపోయారు. అందుకే ముస్లింలో అత్యధికులు గల ఒక వర్గం ఎలాంటి ఖిలాఫత్ అవసరం లేదని, ఎవరు ఏ వర్గములో యున్నారో ఆ వర్గ సాంప్రదాయాలను పాటించినచో అదియే సరిపోవునని అభిప్రాయమును వ్యాపింప జేయుచున్నారు. ఎందుకనగా నేడు ప్రపంచం నందు గల ముస్లింల స్థితిగతులు, మరియు ప్రపంచములో ఇస్లాం ఏ విధముగా అపఖ్యాతికి గురి అగుచున్నదో క్షుణ్ణంగా పరిశీలించినచో ఉన్న చోటనే ఉన్నచో సరిపోవునని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు.

ఒక మస్జిద్ యొక్క ఇమాం గారు, అతడు ఒక వ్యవస్థను కూడ నడుపుచున్నారు, చూడడానికి అతడు ధార్మిక విజ్ఞానంను కల్గి యున్నాడు, ఈ పశ్చిమ దేశాలలోనే ఉంటున్నాడు, అహ్మదీయులమైన మనతో వారి సంప్రదింపులు కూడ మంచిగానే యున్నాయి. వారు అహ్మదీయులను ఇంతవరకు దూషించలేదు, అతడు స్వయముగా నాతో ఇట్లనిరి: ఒకరి ధర్మమును దూషించకుము, నీ ధర్మమును వదలివేయకుము అని మా పూర్వికులు తెలిపిన ధర్మ వ్యవస్థలో ఒకడిగా ఉన్నాను. ఇలాంటి ఆలోచనలు కల్గినవారు, అది కూడ ఉలమాలుగా గుర్తింపు తెచ్చుకున్నవారు, తమను అనుసరించే వారికి మీరు ఐక్యతను చేకూర్చు ఎలాంటి ఖిలాఫత్ వ్యవస్థను అనుసరించ వలసిన అవసరం లేదని తెల్పినచో వారి ఇట్టి చర్యలు ముస్లిం సమాజ శ్రేయస్సు, ముస్లింలు ఒకే తాటిపై ఏకమవడం కన్న వారి దృష్టిలో వారి స్వార్థం, వారి వర్గ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత నిస్తున్నారని బహిర్గతమవుచున్నది. కావున పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకోకపోవడం వలన మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలను అధ్యాయణం చేయకపోవడం వలన చివరికి ఇలాంటి పరిస్థితియే ఏర్పడుతుంది. ముస్లింల మరియు ముస్లిం పండితుల ఈ అవగాహన రాహిత్యము, మూర్ఖత్వమును ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

“وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ” సూక్తి విశాలతను కొందరు వ్యక్తులు నిరాకరించుచు **మిన్‌కుమ్** అనగా అనుచరులు మాత్రమే, ఖిలాఫతె రాషిదహ్ వారి కాలములోనే అంతమైనది, అనంతరం ప్రళయ దినము వరకు ఇస్లాంలో ఖిలాఫత్ ఏర్పడనే ఏర్పడదని అంటారు. అనగా ఒక స్వప్నము, భావరూపంలో ఆ ఖిలాఫత్ కాలము 30 సం॥ల వరకు మాత్రమై యుండెను. అనంతరం ఇస్లాం ఒక నిరంతర శనికి గురైనది. నవూజుబిల్లాహ్. కాని నేను వారిని ప్రశ్నించునదేమనగా, వారు హజ్రత్ మూసా (అ) గూర్చి వారి ధర్మశాస్త్రము మరియు వారి ఖిలాఫత్ శుభములు ఎలాంటి ఆటంకములు లేకుండా 1400 సంవత్సరాల వరకు కొనసాగినవనే సిద్ధాంతమును మదిలో ఉంచుకొని, ప్రవక్తలందరిలో శ్రేష్ఠుడు, ప్రవక్తలందరిలో ఉత్తముడు అని పేరుగావించబడి, వారి ధర్మశాసనము ప్రళయ కాలం వరకు కొనసాగునని తెలుపబడినా కూడ వారి శుభములు కేవలం వారి అనుచర వర్గం వరకే పరిమితమై పోయాయని, వారి శుభములు వారి ఆధ్యాత్మిక ఖలీఫాల ద్వారా చాలా కాలంవరకు కొనసాగకూడదని అల్లాహ్ కోరుకున్నాడని ప్రకటించడం ఒక సహృదయం గల వ్యక్తికి ఇది సమంజసమేనా?. ఇలాంటి విషయాలను వినడంతో మా శరీరము కంపించును.

అయినా కూడ విచారకర అంశం ఏమిటనగా ఇంత క్రూరముగా, ఇన్ని ఎత్తుగడలతో ఇలా కించపర్చు పదాలను తమ నోటి వెంట ఉచ్చరించువారు కూడ దురదృష్టవశాత్తు ముసల్మానులే అనబడుచున్నారు. అనగా ఇస్లాం శుభములు ముందుకు కొనసాగకుండా చాలా కాలం క్రితమే అవి అంతరించి పోయాయని వారు భావిస్తున్నారని అర్థం. "

(షహాదతుల్ ఖుర్‌ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 330)

మరొక చోట వారు (అ) ఇట్లు తెల్పిరి: ఒకవేళ కేవలం 30 సంవత్సరముల వరకు ఖిలాఫత్ ఉండ దలచినచో ఆ తరువాత అంతము కావలసి యున్నచో, ఇంత చిన్న కాలమే ఇస్లాం కోసం దేవుడు నిశ్చయించుకున్నచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరో 30 సంవత్సరముల జీవితం ఇచ్చి ఉండవచ్చును కాదా?, 93 సంవత్సరముల జీవితం ఏదో అసాధ్యమైన జీవితం కాదు. అలాంటప్పుడు మరి ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమి యున్నది?.

(షహాదతుల్ ఖుర్‌ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 354)

అనగా ఇలాంటి నిరాధారమైన ఆలోచనలు కల్గిన వారు కూడ ఉంటారు. వీరిని ఉద్దేశించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధమైన వివరణలను ఇచ్చిరి:

"కాని కొందరు తమ ప్రాపంచిక ప్రభుత్వముల ఆధారముగా తమ ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయదలచిన వారు కూడ ఉన్నారు. తమ శక్తితో ఖిలాఫత్ ఏర్పడునని వారు భావించుచున్నారు. విశ్వాసము, సత్కర్మలతో ఈ వాగ్దానము ముడిపడి యున్నది, అల్లాహ్ తఆలా నిజమైన ఆరాధకులుగా మారే వారితో వాగ్దానము చేయబడెనను అల్లాహ్ తఆలా యొక్క ఈ విస్పష్ట సందేశమును వీరు అర్థము చేసుకోవడం లేదు. సామాన్య ముస్లిముల ఈ తప్పుడు అభిప్రాయము వలన ఇస్లాం వ్యతిరేక శక్తులు కూడ ఇస్లాం ప్రపంచమును బలహీనపరచుటకు ఇటువంటి సంస్థలను స్థాపించుటలో తమ పాత్రను పోషిస్తూ, సహాయమందించసాగిరి. ఖిలాఫత్ మాటున తమను తాము క్రమబద్ధీకరించు కొన్నవారు కొంత కాలము వరకు ప్రాపంచిక లాభములు పొంది ఆ తరువాత కాలంలో తమ ప్రాపంచిక యజమానుల సహాయము లభించనందున లేదా వారి ఉద్దేశములు పూర్తి కానందున అంతమైరి.

ఇప్పుడు ప్రారంభమైన ఖిలాఫత్ వ్యవస్థకు ఇస్లామీయ ప్రపంచములో గల వాస్తవికత ఏమిటి? దాని వలన మీ ఖిలాఫత్‌కు ఎలాంటి నష్టమైన వాటిల్లునా?అని మూడు సం॥ల క్రితం ఐర్లాండ్‌లో ఒక విలేఖరి నన్ను ప్రశ్నించెను. అతనికి నేనిట్లు సమాధానమిత్తిని. అది ఖిలాఫత్ కాదు. గతములో పనిచేయుచున్న సంస్థల వలె ఇది కూడ ఉగ్రవాదుల ఒక సంస్థ. ఇతర ఉగ్రవాద సంస్థలు అంతము అగుచున్నట్లే తుదకు ఇది కూడ అంతమగును. ప్రాపంచిక యజమానులు వీరితో సంతృప్తి చెందినంత వరకు వీరు పని చేయుదురు. వారు తమ సహాయము నిలిపిన తరువాత క్రమేణా వీరు బలహీన పడుదురు. వారు ధర్మమునకు ఎలాంటి పటిష్టతను చేకూర్చలేరు. వారు ఎలాంటి శాంతిని నెలకొల్పలేరు. వారు ఇస్లాం ప్రపంచములో గల శాంతి భద్రతలకు విఘాతం కల్పించడను ప్రపంచము మొత్తము వీక్షించినది. ఇస్లాం ప్రపంచమును బలహీన పర్చుటకు ఇస్లాం వ్యతిరేక శక్తుల ఒక అజెండాను వారు ఆచరించారు. ఇందులో ముస్లిం ప్రభుత్వముల నాయకులు కూడ యున్నారు. వారు తమ పదవులను రక్షించుకొనుటకు పౌరులను హతమార్చారు. నేటికి కూడ వారు శాంతి స్థాపనకు బదులు స్వయాన ముస్లిముల భయస్థితికే కారణమైనారు. ముస్లిమేతర వ్యక్తుల శాంతిని కూడ వీరే నాశనం చేయుచున్నారు. ఇందుకు కారణములు ఏమైనా కావచ్చును. కాని అమాయకుల హత్య, వినాశనమును సృష్టించుటలో ఒక ముస్లిం పాత్ర యున్నదని తెలుసుకొని ఒక నిజమైన ముస్లిం హృదయము బాధపడును, ఆందోళన చెందును.

కొన్ని రోజుల క్రితం ఇక్కడ ఇంగ్లాండ్‌లోని మాన్చెస్టర్‌లో ఒక సంఘటన జరిగినది. అనవసరంగా 22,23 మందిని హతమార్చారు. వీరిలో అమాయకులు కూడ యుండిరి. ఇదెంతో క్రూరమైన పని. ఎట్టి పరిస్థితిలోను దీనిని ఇస్లాం బోధనతో జోడించలేరు. ఇటువంటి క్రూరమైన సంఘటనలను చూచి మేము కలత చెందుతాము. ఈ మృతులను అల్లాహ్ తఆలా కరుణించుగాక! వారి బంధుమిత్రులకు సహనము కలిగించుగాక! ఇస్లాం పేరున, ఖిలాఫత్ మాటున ఇటువంటి చర్యలకు పాల్పడుచున్న ఆ క్రూరులను శిక్షించుగాక!

ప్రపంచములోని ముస్లిం దేశములలో జరుగుచున్న రక్తపాతము, హింస, క్రూరత్వమునకు కారణము ధర్మమును విడిచి, అల్లాహ్ తఆలా ఆదేశమును నమ్మకపోవడమే. ఇస్లాం బోధనకు విరుద్ధముగా జరుగచున్న ఈ పనులు, ఇస్లాం పేరున సంభవించుచున్న ఈ దౌర్జన్యము, ముస్లిం ప్రభుత్వములు ప్రభుత్వేతర సహాయముతో బాంబులు విసిరి ముస్లిములను అమానుషంగా హత్యచేయుచున్న ఈ సంఘటనలన్నింటి బాధను అహ్మదీయులమైన మనము అందరి కంటే ఎక్కువ అనుభవించగలము. ఎందుకనగా మేము ఇస్లాం బోధనను గుర్తించాము, ఇస్లాం ప్రేమానురాగము, శాంతి బోధనను గుర్తించాము. ఖిలాఫత్ ద్వారా భయస్థితి శాంతిలో మారిన దృశ్యములను తిలకించాము. అందరి కన్న అధికముగా ఈ విషయములో మేము ఎక్కువగా కలత చెందగలము. నేటి కాలంలో పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అవగాహన చేసుకొంటూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములను అర్థం చేసుకొంటూ, శాంతి, సామరస్యముల స్థాపన అంశమును చివరి కాలపు ఖలీఫాలతో అనుసంధానం చేస్తు అర్థం చేసుకునేది కేవలం మన అహ్మదీయులు మాత్రమే.

ప్రాపంచిక శక్తితో లేదా ప్రాపంచిక కుయుక్తులతో లేదా నామమాత్రపు విద్వాంసులు గుమికూడి తీర్మానములు చేయడంతో ఖిలాఫత్ లభించదు. కొన్ని సం॥ల క్రితం ముస్లిములు గుమికూడి తమకు ఒక ఖలీఫాను ఎన్నుకోవాలని ప్రయత్నించారు. ఇలా ఖిలాఫత్ ఏర్పడదు.

భయమును శాంతి రూపంలో మార్చే ఖిలాఫత్‌యే అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశిస్తూ ధార్మిక పటిష్టతకు ఆధారముగా నిలుస్తుంది. దాని స్థాపన అల్లాహ్ మరియు అతని ప్రవక్త సూచించిన పద్ధతిలో ఏర్పడు ఖిలాఫత్ మార్గమునే జరుగును. దీని గురించి అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. وَاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ వీరిలో నుండే ఇతరుల వైపు అవతరించబడును, వారు వీరితో ఇప్పటి వరకు కలవలేదు. ఈ సూక్తి అవతరించినప్పుడు ఒక అనుచరుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఓ రసూలుల్లాహ్! అనుచరులతో కలువకున్నను అనుచరుల స్థాయికి చేరిన వీరెవరు ? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి సమాధానం ఇవ్వకుండిరి. అందుకు ఆ అనుచరుడు ఆ ప్రశ్ననే మూడు పర్యములు ప్రశ్నించగా అప్పుడు హజ్రత్ సల్మాన్ ఫార్సీ (రజి) భుజముపై ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం హస్తము వాల్చి విశ్వాసము అంతమై ఆకాశమునకు చేరినను వీరిలో నుండి కొందరు దానిని తిరిగి తీసుకొత్తురని సమాధానమచ్చిరి.

(సహీ బుఖారి, కితాబు తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, బాబ్ వ ఆఖరీనా మిన్ హుం లమ్మ యల్‌హకూ బిహిం హదీస్ 4897)

**ఆఖరీన్** స్థాయి గురించి ఒక చోట ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఇట్లనిరి. నా సమాజము ఎంతో శుభకరమైనది. దీని ఆరంభ కాలము గొప్పదా? చివరి కాలము గొప్పదా?అనేది తెలియదు. ( కన్జులుల్ ఆమాల్, సంపుటి 6, పుట 71, భాగం 12 హదీస్ 34446) చివరి కాలము గొప్పదను శుభవార్త కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఇచ్చారు.

నేటి కాలంలో ప్రజలు ఈ ఉలమాలు, చక్రవర్తుల వెనుక నడవడం వలన పూర్వీకుల శుభములను పొందుటకు తగిన అర్హతను సాధించగలరా?. అలా ఎన్నడు కాదు. వీరందరు ప్రపంచీకులు. ఈ శుభములు కేవలం విశ్వాసంను మరల ప్రపంచములో స్థాపించు వారిని అనుసరించుట వలన సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం నిజమైన దాసుని ద్వారా ఏర్పడిన వ్యవస్థ తప్ప మరెవరు నేడు ప్రపంచములో విశ్వాసమును ఏర్పరచుటకు ప్రయత్నిస్తున్నారు? శాంతి, ప్రేమానురాగాలతో ప్రపంచములో ఇస్లాం సందేశమును వ్యాపింప జేయుచున్నారు?. విశ్వాసములను ప్రపంచములో స్థాపించుటకు కృషి చేయుచున్నారు?. అవిశ్వాసము మరియు అశాంతి నెలకొన్న ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ ఒక్కటే శాంతి స్థాపనకు కృషి చేయునది, కృషి చేస్తున్నది. అనేక సంఘటణలు నాతో మరియు ఇతరులతో జరుగుతునే ఉంటాయి. శాంతి సదస్సులు నిర్వహించబడుతాయి, జల్సాలు నిర్వహించడం జరుగుతుంది. మన జల్సాలలో కూడ వారు పాల్గొంటారు. మనము వారికి మన సందేశమును, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను గూర్చి వారికి తెల్పినప్పుడు వారు ముస్లిమేతరులైనను, క్రైస్తవులైనను, నాస్తికులైనను మీరు ఇచ్చునదే అసలైన సందేశమని, ఈ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలనే ప్రపంచములో వ్యాపింప జేయాలని, మీరు ఈ ఇస్లాం వ్యాపింప జేయుచున్నచో ఎవరికి ఎలాంటి అభ్యంతము ఉండదని వారు తమ అభిప్రాయాలను తెలియ జేస్తుంటారు. మనము చేయవలసిన పని ఇదే. ధర్మ నవీకరణ, విశ్వాసమును స్థాపించుటకు ఈ కాలములో ఖలీఫాలలో ఉత్తములైన మసీహ్ మౌవూద్, మహ్దీ మౌహూద్ పక్షమున చేరవలెను.

ఆఖరీన్‌ను ఆరంభీకులతో కలుపుట గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి. "ఈ సూక్తి భావమేమనగా ప్రజలు విద్య. వివేకమును పోగొట్టుకొన్నప్పుడు, మనసు పరిపూర్ణము చెందే, మానవ

ఆత్మలు విద్యా, ఆచరణపరంగా ఉన్నత స్థితికి చేరే ధార్మిక వివేకవంతమైన బోధనలు అంతరించిపోయినప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తను పంపెను. ప్రజలు మార్గభ్రష్టులైనప్పుడు అనగా, ప్రజలు దేవున్ని, దేవుడు సూచించిన సన్మార్గాము నుండి చాలా దూరమైనప్పుడు, అలాంటి సమయంలో అల్లాహ్ తాలా నిరక్షరాస్యులైన తన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆత్మలను పరిశుద్ధ పరచెను. గ్రంధములోని విద్య, వివేకముతో వారిని పూరించెను. అనగా, చిహ్నాలను, అద్భుతాలను చూపించి వారిలో అల్లాహ్ పట్ల ఒక గట్టి నమ్మకంను కల్గించు స్థాయి వరకు చేర్చేను. అల్లాహ్ తఆలాను గుర్తించే కాంతితో వారి హృదయములను కాంతివంతము చేసెను. మరల ఇట్లనెను. చివరి కాలములో వచ్చే మరో పక్షము గలదు. వారు కూడ మొదట అంధకారము, మార్గభ్రష్టములో పడియుందురు. విద్య, వివేకము, నమ్మకముతో దూరమైయుందురు. అప్పుడు అల్లాహ్ తఆలా వారిని కూడ అనుచరుల వలె మార్చివేయును. అనగా అనుచరులు దర్శించినది వారికి కూడ చూపబడును. తుదకు వారి విశ్వసనీయత, నమ్మకము అనుచరుల విశ్వసనీయత, నమ్మకము వలె మారును.”

(అయ్యామే సులహ్, రుహానీ ఖజాయీన్, సంపుటి 14, పుట 304)

ఇలా వారు (అ) వారి అనుచరులలో నమ్మకము, విశ్వాసమును పుట్టించిరి. అంతేగాకా వారు తమ విశ్వాసంలో, నమ్మకంలో పరిపూర్ణులగుటకు త్యాగములు కూడ చేసిరి. నలువైపుల వ్యాపించిన అంధాకారము నుండి బయటపడిరి. ప్రపంచములో అంధాకారము వ్యాపించి పోయినది, ప్రజలు ఇస్లాంను మరచిపోవుచుండిరి. అప్పుడు ఇస్లాం పునర్ వైభవమును వారు అలైహిస్సలాం ప్రారంభించిరి. మసీహ్ మౌవూద్ వద్దకు వచ్చి అనుచరులు ధార్మిక కాంతిని పొందిరి. విభిన్న సంకేతములను తిలకించిరి. అంధకారము నుండి బయటపడి కాంతులను చూచున్నవారు నేడు కూడ అనేకులు గలరు. వారు సంకేతములను చూచి అహ్మదియ్య సంఘములో చేరుచున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను అనుసరించే వారిని గూర్చి ఈ విధముగా తెల్పిరి: “ అనుచర వర్గీయులు పొందినట్లు వీరు కూడ దేవుని సంకేతములు, నిదర్శనముల నుండి తేజస్సును, నమ్మకమును పొందెదరు. అంతేగాకా వారు అనుచర వర్గీయులు ఎదుర్కొనట్లుగా దేవుని మార్గంలో ప్రజల హేళనను, అవమానంను, రకరకాల దూషణలను, మనసు గాయపడు విధమైన పదజాలమును, బందువుల వెలివేయడంను కూడ ఎదుర్కొనుచున్నారు.”

(అయ్యామే సులాహ్, రుహాని ఖజాయిన్, సంపుటి 14, పుట 306)

ఇలాంటి సంఘటణలు కేవలం వారి కాలంలోనే జరుగలేదు. లేదా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన భారతదేశం మరియు పాకిస్తాన్ వంటి దేశాలలోనే సంభవించడం లేదు. వారు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దాసుడిగా ప్రపంచమునంతయు ఒకే సమాజంగా తీర్చిదిద్దుటకు, వారిని దైవ భక్తులుగా మార్చుటకు వచ్చినందున ప్రపంచములోని ఇతర దేశాలలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు వారు ఈ విధమైన కష్ట నష్టాలను ఎదుర్కొనుచున్నారు, కాని వారు ఎంతో సహనం, ఓర్పుతో పటిష్టమైన విశ్వాసంతో ముందుకు వెళ్ళుచూ అన్ని రకాల బాధలను వారు భరిస్తున్నారు.

ఈ క్రమములోనే మనము నేడు అల్ జజీరాకు చెందిన అహ్మదీయులను ఉదాహరణగా చెప్పుకోవచ్చును. ఇదెంతో పాత జమాఅత్ కాదు. కాని మసీహ్ మౌవూద్‌ను విశ్వసించి ఆఖరీన్‌లో చేరి, ఖిలాఫత్ విధేయతలో ఉన్నందున వారి విశ్వాసములు ఉన్నత శిఖరాలకు చేరినవి. ఒక ఖైదీ ఉత్తరము నాకు నిన్ననే అందినది. అక్కడి ఖైదీల విశ్వాసము, నమ్మకమును మనము ఈ ఉత్తరముతో అంచనా వేయవచ్చును. వారిట్లు వ్రాసిరి. నిజమైన ఇస్లాం వరముతో మమ్ములను సత్కరించినందుకు మేము అల్లాహ్ తఆలాకు లక్షలాది కృతజ్ఞతలు తెలుపుచున్నాము. అతడు మా హృదయములను జీవింపజేసెను. దృఢమైన నిదర్శముగా చేసెను. అతని ప్రీతి కొరకు పరస్పరం ప్రేమించువారిగా చేసెను. వర్తమాన ఖలీఫా హస్తమున ఏకము చేసెను. నన్నుద్దేశించి ఇట్లు వ్రాసిరి. ఓ నా యజమాని! దైవమార్గములో బంధించబడిన తరువాత దేశ నలుమూలల నుండి అహ్మదీ సోదరులు వచ్చి భేటీ అగుచున్నారు. అల్లాహ్ తఆలా ప్రత్యేక సహాయము వలన అనందపడచున్నారు. ఈ బంధించడం వలన అల్లాహ్ తఆలా అనేక బహుమానములు కలుగుచున్నవి. ఇందుకు కూడ అనందపడుచున్నారు. సత్యపు విజయము కొరకు పనిని కొనసాగించాలని అందరు పట్టుబట్టుచున్నారు. ఎన్ని కష్టములు ఎదురైనా మేము సత్యమును వ్యాపింపజేయుటకు మా కార్యమును కొనసాగిస్తాము. అల్లాహ్ తఆలాతో సహాయము యాచింతుము, దుఆలు కూడ చేయుదుము. ఈ ఆపదలో మీ దుఆలు ఆమోదింపబడిన దృశ్యములను కూడ మేము మా కనులతో చూచినాము. అవి మమ్ము ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన దాసుని పట్ల గల విశ్వాసం, నమ్మకంలో వృద్ధి చెందుటకు దొహద పడుచున్నవి. అల్లాహ్ తఆలా కరుణలు అల్‌జీరియా అహ్మదీయులపై అవతరించుచున్నవి.

కొన్ని రోజుల క్రితం అక్కడి కొందరు ఖైదీలు విడుదల కూడ అయినారు. మిగతా ఖైదీలు కూడ విడుదలగుటకు అల్లాహ్ తఆలా ఏర్పాట్లు చేయుగాక! మరో ఖైదీ ఇట్లు వ్రాసెను. అల్లాహ్ తఆలా ప్రత్యేక కారణతో ఈ పని చేసెనని బంధీగా యుండగా నమ్మకము కలిగినది. అనగా మమ్ములను బంధించడబడెను లేదా శిక్షలు పడినవి లేదా వాజ్యములు మోపబడినవి. తన వైభవములను చూపుటకు అల్లాహ్ తఆలా ఇలా ప్రత్యేక ఏర్పాటు చేసెను. స్వాతంత్ర్యయము, సంతోష కాలములో మాకు లభించుచున్న విజయముల వలన మేము అల్లాహ్ తఆలా ముఖమును చూచినాము, అతని మార్గములు తెలుసుకున్నామని భావించుచుంటిమి. గతములో చాలా తక్కువ చూచితిమి, కాని నేడు అతని నిజమైన వైభవములను చూచితిమని ఇప్పుడు తెలుసుకున్నాము. బందీ కావడం వలన నేను ఏ మాత్రం బాధ పడలేదు, కాని నేను కలత చెందు విషయము ఏదైన ఉన్నచో అది కేవలం అల్లాహ్ తాలా మరియు అతని హక్కులను చెల్లించలేదనే కలత ఒక్కటే నన్ను బాధించేది. బంధీ కాలంలో నేను ఎన్నో స్వప్నాలను చూసాను, వాటి వలన నాకు ఎంతో మనశ్శాంతి కల్గినది. నన్నుద్దేశించి ఇట్లు వ్రాసిరి. స్వప్నములలో మీతో భేటి అయినాము. మీ దుఆలు మా నమ్మకము, విశ్వాసమును పెంచేవి. బంధీ కాలములో ఉపశమనం కలిగించేవి. మీ, జమాఅత్ విధేయుల దుఆల ఫలితమే మా విడుదల. అదే విధముగా నా శ్రీమతి కోసం దుఆ చేయగలరని నేను మిమ్ము వేడుకొనుచున్నాను. ఆమే ఎంతో సహనంతో , దు:ఖమును భరిస్తూ జీవితం గడుపుతూ వచ్చినది. నేను ఖైదిగా ఉన్న రోజులలో నా కుటుంబసభ్యులు నన్ను వదిలి వేశారు, (బహుశా వారు అహ్మదీయులు కాకపోవచ్చును. అందుకే వారు వారిని వదిలివేశారు.) గొడవ ఉద్రిక్తము కావడంతో ఆమే సోదురులు కూడ ఆమేను వదిలి వేయడం జరిగినది. కాని స్వచ్ఛమైన ఆ అహ్మదీయురాలు తన ప్రేమతో వారి లోటును తీర్చినది. ఈ విధముగా వారికి ఒక కుటుంబము ఏర్పడినది. తమ వారు వదిలి వేయడం వలన జమాఅత్ వారిని తమ అక్కున చేర్చుకొని ఒక కుటుంబాన్ని ఇచ్చినది. పురుషులు , స్త్రీలు తమ తమ శక్తి సామార్థ్యములను మించి త్యాగాలు చేయుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు అనగా, అనుచర వర్గం అవమానాలను భరించినది, కష్టాలను ఎదుర్కొన్నది, అదే విధముగా తమ వారిని గూర్చి తెల్పుచు మరల వారిట్లు అనిరి: వీరు కూడ అనుచర వర్గీయుల వలే అవమానాలకు గురి అయినారు, కష్టాలను ఎదుర్కొనుచున్నారు. కాని అల్లాహ్ తాలా కృప వలన అల్ జజాయిర్‌లో గల ఈ నూతనమైన చిన్న జమాఅత్‌కు చెందిన సభ్యులు అక్కడి నేటి క్లిష్టమైన పరిస్థితులను, సమస్యలను ఎంతో ధైర్యముతో ఎదుర్కొనుచున్నారు. వారి విశ్వాస పటిష్టత వారి నుండి వచ్చిన ఈ రెండు లేఖల ద్వారా మనకు క్షుణ్ణముగా తెలుస్తున్నది. వారు మరల ఇలా కూడ తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా పునాది వేసిన ఖిలాపత్ వ్యవస్థ ద్వారా వారికి మనశ్శాంతి చేకూరుతుంది. వారిని భయభ్రాంతులకు గురి చేయుటకు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



వ్యతిరేకులు కార్యకలపాలు చేపట్టినను, వారు ఖిలాఫత్‌తో ముడిపడి యున్నందున అల్లాహ్ తాలా ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా వారిలో మనో ధైర్యమును నింపుచున్నాడు. అల్లాహ్ తాలా అహ్మదీయులలో మనో ధైర్యమును నింపు కొన్ని వేల సంఖ్యలో సంఘటణలు మన ముందు కలవు. వ్యక్తిగతంగా, జమాఅత్ పరంగా కూడ మానవులపై కొన్ని సార్లు పరీక్షా సమయం వస్తుంది. అలాంటప్పుడు అల్లాహ్ తాలా ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా వారిలో మనశ్శాంతిని నింపును. ఇది కేవలం ఒక పరిమిత కాలానికి, పరిమిత ప్రాంతానికి మాత్రమే కేటాయించబడలేదు. ఇందుకు తగిన ఎన్నో ఉదాహరణలను నేను మీ ముందు ప్రవేశ పెట్టాను. ఎవరితోను దీనిని ముడివేయలేదు. విశ్వాసం కల్గియున్న వారితో, సత్కార్యములు కొనసాగించు వారితో మీ భయాందోళనలను శాంతియుతముగా మార్చేదనని అల్లాహ్ తాలా వాగ్దానము చేసి యున్నాడు. అదే విధముగా అల్లాహ్ తాలా పదే పదే నా ఆరాధన హక్కులను చెల్లించుమని కూడ విశ్వాసులకు నొక్కిచెప్పడం జరిగినది. ఈ హక్కులను చెల్లించునప్పుడు భయాందోళన ఒక సమయం కూడ వచ్చును. అప్పుడు ఆ భయాందోళనలు అవి వ్యక్తి గతముగానైనను, జమాఅత్ పరముగా నైనను వారు అల్లాహ్‌తో, ఖిలాఫత్ వ్యవస్థతో అనుసంధానమై ఉండడం వలన వారి భయాంధోళన పరిస్థితులు శాంతి యుత వాతవరణంలోకి మార్చబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ వల్లనే మాకు మనశ్శాంతి కలుగుచున్నదని కూడ వారు వ్రాసిరి. భయ పెట్టుటకు వ్యతిరేకులు చేసిన చర్యలలో కూడ అల్లాహ్ తఆలా తన ప్రత్యేక శుభములతో, ఖిలాఫత్‌తో ముడిపడియున్నందున వారికి మనశ్శాంతి కలిగించేది.


అల్ జజాయిర్‌కు చెందిన ఈ అహ్మదీయులలో ఒక్కరు లేదా ఇద్దరు తప్ప మరెవరు వర్తమాన ఖలీఫాను చూడలేదు. కాని విశ్వాసంలో పటిష్టముగా ఉండడం వలన అల్లాహ్ తాలా ఏ విధముగానైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో వారి సామీప్యలలో మనశాంతిని నెలకొల్పెనో అదే విధముగా వారిలో కూడ మనశాంతిని నెలకొల్పుచున్నాడు. లేదా ఒకవేళ మనము జమాఅత్ అహ్మదియ్య చరిత్రను చూసినచో మనకు మెదటి ఖలీఫా కాలంలో మనశాంతి దక్కడంను చూసాము, అదే విధముగా రెండవ ఖలీఫా కాలంలో అతి క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడినను అల్లాహ్ తాలా మనశాంతిని చేకూర్చినాడు. మూడవ ఖలాఫా కాలంలో పాకిస్తాన్‌లో ప్రభుత్వం అహ్మదీయుల చేతికి చిప్పను అందించి భిక్షాటణ చేయిస్తానని ప్రతిజ్ఞ పూనిన సమయంలో కూడ అల్లాహ్ తాలా అహ్మదీయులకు అనంత సంపధను అందించడం జరిగినది. నాలుగవ ఖలీఫా కాలంలో కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో సిరి సంపదలను అందించెను, నేడు కూడ అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి మనశాంతిని, మనో ధైర్యమును చేకూర్చుతున్నాడు.

ఇది కేవలం అక్కడి వారి కోసమే కాదు. ఇది విశ్వాసం గల ప్రతి అహ్మదీయుని కోసం, అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల విశ్వాసం గలవారితో, ఖిలాఫత్‌తో అనుసంధానమైన వారి కొరకు అల్లాహ్ తాలా కొనసాగించి యున్నాడు. ఇదంతయు ఎందుకు జరుగుచున్నదనగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానము ప్రకారము అనగా నీ తరువాత రెండవ శక్తి ద్వారా అనగా ఖిలాపత్ వ్యవస్థ ద్వారా నీ అవతరణ లక్ష్యమును పూర్తి చేస్తానని, మరియు ఇస్లాంకు మరల పూర్వ వైభవమును, విజయము చేకూర్చుతానని చేసిన వాగ్దానము ప్రకారం వారిని విశ్వసించిన వారికి మనశాంతిని చేకూర్చుతున్నాడు. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అల్ వసియ్యత్ సంచికలో తాను ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోవుటను మరియు ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా జమాఅత్ ప్రగతిని కొనసాగుననే విషయమును తెల్పుచూ వారు ఇట్లు వ్రాసిరి: " ఓ చిరంజీవులారా! వ్యతిరేకుల రెండు సంతోషములను విచ్ఛిన్నం చేయుటకు రెండు సాంప్రదాయములను ప్రదర్శించుట ఆది నుండి అల్లాహ్ తఆలా సాంప్రదాయము. ఇప్పుడు తన ప్రాచీన సాంప్రదాయమును వీడుట అసాధ్యము. నేను మీ ముందు చెప్పిన ఈ విషయము వలన మీరు బాధపడకుము. మీ హృదయములు బాధపడకూడదు. ఎందుకనగా ద్వితీయ సాంప్రదాయమును చూచుట మీ కొరకు అనివార్యము. దాని రాక మీ కొరకు శ్రేయస్కరం. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్ళన్నంత వరకు ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీకోసం పంపును. అది శాశ్వతముగా మీతోనే ఉండును. అల్లాహ్ తఆలా బరాహీనె అహ్మదియ్యలో వాగ్దానము చేసిన విధముగా అది సదా మీతో యుండును. ఆ వాగ్దానము నా గురించి కాదు మీ గురించి గలదు. నీ అనుచరులతో కూడిన ఈ జమాఅత్‌నకు ఇతరులపై ప్రళయ దినము వరకు నేను విజయము నొసంగెదను. కావున మీపై నా ఎడబాటు సమయం వచ్చును. ఆ తరువాత శాశ్వతముగా మీతోనే ఉండు ఆ వాగ్దాన దినము కూడ వచ్చును. మన దైవం వాగ్దానాలను సత్యము చేసిచూపు, కనికరమును ప్రదర్శించూ, స్వచ్ఛమైన దైవం. అతడు తాను చేసిన వాగ్దానం ప్రకారం అన్నింటిని బహిర్గతము చేసి చూపును. ఇవి ప్రపంచము యొక్క చివరి రోజులు, అందుకే చాలా కష్టాలు వచ్చును. అవి అవతరించుటకు సిద్ధముగా ఉన్నాయి. అల్లాహ్ తాలా ముందుగా తెల్పిన విషయాలన్నింటిని బహిర్గతము చేసి చూపనంత వరకు ఈ ప్రపంచము స్థిరముగానే యుండును. నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తిగా అవతరించాను. అంతేగాకా నేను దేవుని ఒక శక్తివంతమైన నిదర్శనాన్ని, నా తరువాత మరికొన్ని శక్తులు అవతరించును అవి రెండవ శక్తికి నిదర్శనముగా నిలుచును. కావున దేవుని రెండవ శక్తివంతమైన నిదర్శనము బహిర్గతమవుటకు మీరందరు ఏకమై దుఆలు చేయడం ప్రారంభించుము. ప్రతి దేశములోని, ప్రతి జమాఅత్‌లోని నీతిమంతులందరు ఏకమై రెండవ శక్తి ఆకాశం నుండి అవతరించుటకు దుఆ చేయగలరు. మీ దైవం సర్వ శక్తిమంతుడని దీని ద్వారా నిరూపించబడును. మీ మరణంను సమీపంగా నున్నదని భావించుము. ఆ సమయం ఎప్పుడు ఆసన్నమగునో మీకు ఆ విషయం తెలియదు."

(అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపూటి 20, పుట 305-306)

కావున కష్టములు కూడ వచ్చును, ఆపదలు కూడ సంభవించును కాని తుది విజయము ఇన్ షాఅల్లాహ్ అహ్మదియ్య జమాఅత్‌నకు లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థయే నిజమైన వ్యవస్థ. సమస్త అభివృద్ధి, ప్రపంచ శాంతి, రక్షణ దానితోనే ముడిపడి యున్నది. ఈ వ్యవస్థ ద్వారనే ఇస్లాం గొప్పతనము, విజయము ప్రపంచమంతటా నిరూపితమగును. అందువలనే ఆ విజయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " అల్లాహ్ సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయము చేస్తూ, వారికి విజయమును చేకూరుస్తాడనే ఈ సంప్రాదాయమును నిరంతరము కొనసాగిస్తూ వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు. **ఖతబల్లాహ్ ల అఘ్లిబన్నా అనా వ రసులి**. ఆ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదర్కొనకూడదని ప్రవక్తలు సందేశహరులు అభిప్రాయపడుతుంటారో అదే విధముగా అల్లాహ్ తాలా గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితిని బహిర్గత పర్చును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింప జేయాదలిచారో దాని బీజము వారి హస్తాలతోనే విత్తడం జరుగుతుంది. కాని వారి హస్తాలతో దానిని పరిపూర్ణం చేయడు. అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి విరోధులకు పరిహసించుటకు, వేళకోళమాడుటకు, నిందించుటకు, దూషించుటకు అవకాశమును కల్పించును. వారు పరిహసించిన తరువాత తన రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు. అనగా రెండు రకాల శక్తులను ప్రదర్శిస్తాడు. (1) మొదటిది: స్వయముగా ప్రవక్తల హస్తములతో తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది : ప్రవక్తల మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు శత్రువులు బలాన్ని ప్రయోగిస్తూ ఇక వీరి పని అయిపోయినదని ఆలోచించెదరు. ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసించెదరు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును. కొందరు దురదృష్టవంతులు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

మతభ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ తాలా రెండవ సారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు. కూలిపోవు సంఘాన్ని పటిష్టపర్చును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహోత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ గారి సమయంలో ఈ విధముగానే జరిగినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రస్టులైనారు. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (ర) ని ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనమును చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానములను పూర్తి చేసెను. **"వలయుమక్కినన్నలహుం దీనహుముల్లజి ఇర్తజలహుం వల యుబద్దిలన్నహుం మిమ్ బాది ఖౌఫిహిం అమ్నా."** (అన్నూర్ సూక్తి :56) అనగా భయస్థితి తరువాత మళ్ళీ వారి పాదములను స్థిరపరుచుదుము.

(అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-305)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన తరువాత జమాఅత్‌కు ఇబ్బంది ఏర్పడెను కాని అల్లాహ్ తఆలా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ద్వారా జమాఅత్‌ను సత్వరమే రక్షించెను. ఎవరైనా ఎదైనా అలజడి సృష్టించుటకు సంకల్పించుకొన్నను వారికి ఆ అవకాశం కూడ దక్కలేదు. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పరమపదించిన తరువాత జమాఅత్‌కు మరొక పెద్ద సమస్యయే ఎదురైనది. కొందరు జమాఅత్ నాయకులు జమాఅత్ నుండి వేరుపడి ఖిలాఫత్ వ్యవస్థనే తిరస్కరించ సాగిరి. ఎంతో క్లిష్టమైన పరిస్థితి ఏర్పడెను. ఇదొక పెద్ద కథనము. చివరికి ఏమైనది?. తుదకు ఖిలాఫత్ విజయము సాధించెను. విజయ పథములో ముందుకు సాగెను. ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ముందుకు వెళ్ళినది. మరల మూడవ ఖలీఫా సమయంలో ఎన్నో కష్టాలు ఎదురైనాయి. అయినా కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహములను కురిపించెను. ప్రభుత్వం ఎంతో విషపూరితమైన కుట్రకు తేర తీసినది. అయినా కూడ జమాఅత్ అభివృద్ధిలో ఆ కుట్ర ఎలాంటి ఆటంకముగా నిలువలేక పోయినది. నాలుగవ ఖలీఫా కాలంలో అత్యంత దారుణమైన కుట్రకు తెరదీసిరి. అలాంటి సమయంలో కూడ అల్లాహ్ తాలా అహ్మదీయుల హృదయాలలో ఒక నిశ్చలత్వంను స్థిరపర్చెను. జమాఅత్ ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందుతూ, నూతన ప్రచార మార్గములను తెరుచుకుంటు ముందుకు సాగెను. ఉపగ్రహాల ద్వారా కూడ ప్రచారం నిర్వహించు స్థాయికి చేరుకున్నది. నేడు ఐదవ ఖలీఫా గారి సమయంలో కూడ ఎన్నో నూతన మార్గములు తెరుచుకోవడమే గాకా, జమాఅత్ సందేశము వేలలో గాకా, లక్షల నుండి కోట్ల వరకు చేరడం జరుగుచున్నది. ఫలితముగా కేవలం ఒకటి రెండు దేశాలలోనే గాకుండా ప్రపంచములో ఎన్నో దేశాలలో వ్యతిరేకత ప్రారంభమైనది. ఈ వ్యతిరేకతయే జమాఅత్ స్వచ్ఛతకు నిదర్శనము. ఇదే అభివృద్ధికి నిదర్శనము. అహ్మదియ్యత్ నుండి దూరం చేయుటకు ప్రయత్నించగా అల్లాహ్ తాలా అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు నూతన మార్గములను తెరచుచున్నాడు. పైగా ప్రగతి పథములో ముందుకు దూసుక వెళ్ళుచున్నది. ఈ తాత్కలిక ఆటంకములు ఏర్పడినను చివరికి ఇస్లాం యొక్క విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి తరువాత వారు స్థాపించిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారనే సాధ్యమని తెలుస్తుంది. వ్యతిరేకులు ఎంత వరకు తమ శక్తులను ఖర్చు చేసినను, వారి భాగ్యంలో అపజయమే మిగిలి యున్నది. మనలో ప్రతి ఒక్కరి విశ్వాసం పటిష్టము చెందుటకు, నిరంతరము సత్కార్యములు కొనసాగించు అవకాశమును అల్లాహ్ తాలా కల్పించు గాకా!. తమ ఆరాధనల శ్రేణిని కూడ ఉన్నత స్థాయిలను అధిరోహించుటకు అవకాశమును కల్పించు గాకా! ఫలితముగా మనము కూడ ఆ అభివృద్ధిలో భాగస్వాములమై పోవుదుము గాకా! (ఆమీన్)

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**(2వ పేజి తరువాత)** బుర్ఖ ఎలా యుండాలో తెలుపుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. "నేటి రోజులలో బుర్ఖ ఆచారము గలదు. కోట్, ముసుగు సరిగ్గా యున్నచో శరీరమునకు అతుక్కొని లేనిచో బుర్ఖ లేదా కోట్ చాలా మంచి ముసుగే. దీనితో చేతులు విడిగా యుండును. కనులు కూడ తెరిచియుండును" (ఖుత్బా జుమా 30 జనవరి 2004)

మరల వారిట్లనిరి. " పరాయుల చూపు నుండి తప్పించుకొనుటకు, వారి శ్రద్ధను మరల్చుడానికే ముసుగు ధరించబడును. కాని బుర్ఖపై అలంకరణ చేసి, ఇతర అక్షరములు వ్రాసి వారి శ్రద్ధను తమ వైపు ఆకర్షించుటకు కాదు. ముఖమును పూర్తిగా కొప్పుకొనుము. కోట్ మోకాళ్ల కంటే క్రిందికి యుండవలెను. జీన్‌తో పొడుగాటి చొక్కా ధరించవలెను. గృహములో కూడ చిన్న చొక్కా లేదా బ్లౌజ్ ధరించకూడదు. నిస్సందేహముగా సోదరులు, తండ్రితో ముసుగు ధరించాల్సిన అవసరం లేదు. కాని ఎవరో భేటి అగుటకు రావచ్చును. తండ్రి, సోదరునితో కూడ సభ్యతగా యుండవలెను. వస్త్రధారణ ఎల్లప్పుడు సభ్యతతో కూడి యుండవలెను". (దిన పత్రిక అల్ ఫజల్ 6 జూన్ 2012)

ఇంకా మనము ఫ్యాషన్‌ను గుడ్డిగా నమ్మకూడదు. మన దుస్తులు కూడ సభ్యతగా యుండవలెను. ఎటువంటి అసభ్యత మన దుస్తుల నుండి బహిర్గతము కూకూడదు. అమ్మాయిలకు బాల్యము నుండే సభ్యతతో కూడిన దుస్తులు తొడిగించుట తల్లుల బాధ్యత. గృహములలో సోదరులు, తండ్రి మొ॥ వారు యున్నప్పుడు సభ్యతతో కూడిన దుస్తులు ధరించుట అనివార్యము.

ఇంకా చాలా సామాజిక బంధుత్వములుండును. పరాయి వారు కాకున్నను చాలా సమీపులు అయినందున గృహములలో తరచు వస్తూ పోతూ యుంటారు. ఉదా॥ చిన్నాన, మామ లేదా అత్తగారి ఇతర బంధువులతో పరాయులతో చేయు విధముగా ముసుగు ధరించుట అసాధ్యమగును. కనుక లజ్జత, సభ్యతను అవలంభించుట తప్పనిసరి. అందుకే గృహములలో కూడ లజ్జత, సభ్యతతో కూడిన దుస్తులు ధరించవలెను.

హజ్రత్ ఆయిషా రజి. ఒక హదీసులో ఇట్లు తెలిపిరి. అబూబకర్ కుమార్తె అస్మా రజి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు వారు పలచటి దుస్తులు ధరించియుండిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి నుండి ముఖము మరో వైపు త్రిప్పుకొని ఇట్లనిరి. ఓ అస్మా! స్త్రీ యవ్వనమునకు చేరిన తరువాత ఆమె ముఖము, చేతులు తప్ప మరేమి కనిపించినా సమంజసము కాదు. వారు తమ ముఖము, చేతుల వైపు సంజ్ఞ చేయుచు పై మాటలనిరి.(అబూదావూద్ కితాబుల్లిబాస్)

శ్రోతలారా! బాహ్య ముసుగుతో పాటు సభ్యత ముసుగు కూడ తప్పనిసరి. రెండు కలిసి పరస్పరము శరీరము, ఆత్మ వలె పని చేయును. బాహ్య ముసుగుతో పాటు సభ్యత ముసుగు లేనిచో ముసుగు భావము పూర్తి కాదు. లజ్జత అను ప్రవర్తన మావునితో ముసుగును పాటింపజేయును. లజ్జత భావము అంతమైన చోట పవత్రత, సంస్కారమునకు నమ్మకము యుండదు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప సూత్రము మనకు తెలిపిరి. వారిట్లనిరి. اَلْحَيَآءُ خَيْرٌ كُلُّهٗ అనగా లజ్జత అన్ని విధాలా మేలైనదే.

మరో చోట వారిట్లనిరి. స్త్రీ పురుషులు ఎవరైనా లజ్జత యున్నవారే మంచిగనిపించును.

మరల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. చాలా వివేకవంతమైన వాక్యములు చేసేవారి వివేకవంతమైన వాక్యమునకు ఒక ఉదాహరణ ఇట్లు గలదు. వారిట్లనేవారు. اِذَا لَمْ تَسْتَحْيِ فَاصْنَعْ مَا شِئْتَ (బుఖారి కితాబుల్ అదబ్) అనగా మీలో లజ్జత లేనిచో నీకిష్టమైనది చేసుకుంటూ పోవచ్చును. ఎలాంటి తేడా ఏర్పడదు.

నిర్లజ్జత వల్లనే ప్రతి పాపము మొదలగును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ ఇట్లనిరి. "నిర్లజ్జతే స్త్రీకి అన్నిటి కంటే ఎక్కువ, అతి పెద్ద శత్రువు. ముసుగు ఒక బాహ్య రూపము కూడ కలిగియుండును, కాని ఆ బాహ్య ముసుగుతో పాటు లజ్జత ముసుగు లేనిచో బాహ్య ముసుగుకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ... మేము లజ్జత గల ముసుగును పాటించుతాము. కనుక బాహ్య ముసుగు అవసరం లేదని కొందరు సాకులు తెలుపుతారు. ఈ సాకు కూడ అసత్యమైనది, ఆమోదించదగనిది. బాహ్య ముసుగు లేనిదే లజ్జత ముసుగు ఎక్కువ కాలము యుండదు. ఈ పరిస్థితిలో కేవలం లజ్జత ముసుగు ఒక తరంతో కొంత కాలము వరకు నడుచును. కాని క్రమ క్రమంగా అది అంతమైపోవును. అనంతరం పూర్తిగా నిర్లజ్జతలో మారిపోవును".

(హవ్వాకి బేటియాం జన్నత్ నజీర్ ముఆశిరా పుట 109)

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

## ఖిలాఫత్ యొక్క స్థాయి, గౌరవం, ఖిలాఫత్ పట్ల గల విధేయత మరియు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడంలోని ప్రాధాన్యత మరియు శుభములు.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا
الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا
اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ ۪ وَلَیُمَکِّنَنَّ
لَہُمۡ دِیۡنَہُمُ الَّذِی ارۡتَضٰی لَہُمۡ
وَلَیُبَدِّلَنَّہُمۡ مِّنۡۢ بَعۡدِ خَوۡفِہِمۡ اَمۡنًا ؕ
یَعۡبُدُوۡنَنِیۡ لَا یُشۡرِکُوۡنَ بِیۡ شَیۡئًا ؕ وَمَنۡ
کَفَرَ بَعۡدَ ذٰلِکَ فَاُولٰٓئِکَ ہُمُ الۡفٰسِقُوۡنَ ﴿۵۶﴾

గౌరవనీయులైన సభాధ్యక్షులు, శ్రోతలారా! అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

ముందుగా మీరు విన్నట్లుగానే నా ఉపన్యాస శీర్షిక " ఖిలాఫత్ యొక్క స్థాయి, గౌరవం, ఖిలాఫత్ పట్ల విధేయత మరియు దానితో ముడిపడి ఉండడంలోని ప్రాధాన్యత మరియు శుభములు." ఇప్పుడే ఈ భవధీయుడు అన్నూర్ అధ్యాయమునకు చెందిన ఖిలాఫత్‌ను గూర్చిన సూక్తిని చదివి వినిపించాను. ఆ సూక్తి అనువాదం ఇలా గలదు.

అనగా! మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధి కారులుగా (ఖలీఫాలుగా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధి కారులు గా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చి వేయును. వారు నన్ను ఆరాధింతురు. నాకు ఎవరిని భాగస్వామిగా చేయరు. **దీని తరువాత కూడ ఎవరైన కృతఘ్నత తెల్పినచో వీరే అవిధేయత తెల్పువారు. (అన్నూర్ :56)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

ఖలీఫా ఉత్తరాధికారిని అంటారు. వాస్తవముగా చూసినచో ప్రవక్తలకు వారే అసలైన ఉత్తరాధి కారులుగా నిలుస్తారు. వారు ప్రతిరూపంలో ప్రవక్తల మహాత్యములను తమలో కల్గి యుంటారు..... ఖలీఫా వాస్తవానికి ప్రవక్తలకు ప్రతిరూపంగా నిలుస్తారు. నిజానికి ఏ మానవునికి కూడ శాశ్వితమైన జీవతం ఉండదు కావున, అందుకే అల్లాహ్ తాలా ప్రపంచంలోనే అత్యంత విజ్ఞానవంతులు మరియు ఉన్నతులైన ప్రవక్తల ఉనికిని ప్రతిరూపం గా, శాశ్వతముగా మరియు ప్రళయ దినము వరకు కొనసాగించాలని సంకల్పించుకున్నాడు. తద్వారా ప్రపంచం ఎన్నడు కూడ, ఏ కాలంలో కూడ ప్రవక్తల శుభముల నుండి దూరం కాకూడదనే ఈ ఉద్దేశంతోనే అల్లాహ్ తాలా ఖిలాఫత్ పరంపరను ఎంచుకున్నాడు. **(షహాదతుల్ ఖుర్ఆన్, రూహానీ ఖజాయిన్ సంపుటి 6, పేజి 353)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ఇలా తెలిపారు: ఎలాంటి ఖిలాఫత్ వ్యవస్థ అయినా, దానిని ఏర్పాటు చేయడం అల్లాహ్ తాలా యొక్క పని. ఆదమ్ (అ)ను అల్లాహ్‌యే సృష్టించాడు, దావూద్ (అ)ను అతడే ఎన్నుకున్నాడు, మన అందరిని సృష్టించింది కూడ అల్లాహ్‌యే. మరల హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తరాధికారులను గూర్చి ఇలా ఉపదేశించడం జరుగుతుంది.

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا
الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا
اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ ۪ وَلَیُمَکِّنَنَّ
لَہُمۡ دِیۡنَہُمُ الَّذِی ارۡتَضٰی لَہُمۡ
وَلَیُبَدِّلَنَّہُمۡ مِّنۡۢ بَعۡدِ خَوۡفِہِمۡ اَمۡنًا ؕ

అదే విధముగా విశ్వాసులలో నుండి కూడ అల్లాహ్ తాలాయే ఖలీఫాను ఎన్నుకుంటాడు. వారికి భయానక స్థితి ఏర్పడుతుంది. కాని అల్లాహ్ తాలా దానిని శాంతియుత స్థితిగా మార్చుతాడు. ఎప్పుడైన ఆశాంతి ఏర్పడినప్పుడు అల్లాహ్ తాలా వారి కొరకు శాంతియుతమైన మార్గములను చూపుతుంటాడు. అయితే ఎవరైతే ఖిలాఫత్‌ను వ్యతిరేకిస్తుంటారో వారి గుర్తింపు ఏమిటనగా, వారి సత్కర్మలు తగ్గిపోతుంటాయి మరియు వారి ధార్మిక కార్యక్రమాల నుండి దూరమై పోతారు. " **(హఖాయిఖుల్ ఫుర్కాన్, సంపుటి 1, పేజి 125-126)**

### వర్తమాన ఖలీఫా ఖ్యాతి, వైభవం:-

అమరుడు హజ్రత్ సయ్యద్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ రజి గారు వర్తమాన ఖలీఫా గారి ఖ్యాతి, వైభవంను గూర్చి ఇలా పేర్కొన్నారు: " ఆ బాధ్యతలను చేపట్టిన వారి శుభప్రదమైన జీవన ఉనికి సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ నీడన, ప్రవక్తలు, సందేశహారుల తోడుగా, ధార్మిక అభ్యున్నతికి దోహదపడునట్టి మహోన్నతుల మరియు దేవదూతలకు సమానమైన స్థాయిని కల్గియుంటుంది. అన్ని సాధ్యపరమైన పరిధులకు మూల కేంద్రంగా, ఉనికికే గౌరవప్రదముగా, విజ్ఞాన వైభవాలకు నాయకుడిగా ఉంటుంది. వారి మనస్సు కరుణామయుడి దివ్యతేజస్సుకు ఆస్థానంగా, వారి యద విశాల దయాగుణమయముగా, వారి వైభవం దైవ మహత్యమునకు ప్రతీకగా, వారి ఆధరణ ప్రేమామూర్తికి ప్రతిరూపంగా ఉంటుంది. .....వారి కోపం ప్రళయ తాండవంను పోలినట్లుగా, ప్రేమ అనుగ్రహాల కేంద్ర బింధువుగా ఉంటుంది. వారితో ముఖము చాటేయడం అంటే, దైవంతో ముఖము చాటేయడముగా, వారిని వ్యతిరేకించడమనగా, అల్లాహ్‌ను వ్యతిరేకించడముగా వరిగణించ బడుతుంది..... ఏ మహోన్నతుడైన తన మహత్యములను వారితో పోల్చుకున్నచో అతడు దైవ శక్తితో పోల్చుకున్నవాడగును. అనలైన మహోన్నతుల గుర్తింపు ఏమిటనగా, వారు వర్తమాన ఖలీఫాకు సేవ చేస్తూ, వారి పట్ల విధేయతను కనబర్చుతూ ఉండాలి. వారితో సమానత్వపు ప్రకటనలు చేయకుండ ఉండవలెను. పైగా వారిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి వారసులుగా పరిగణిస్తూ ఉండాలి." **(మన్సబే ఇమామత్ పేజి 121-122)**

గౌరవ శ్రోతలారా! వర్తమాన ఖలీఫా ప్రవక్త తరువాత అత్యున్నతమైన స్థాయిని మరియు ప్రత్యేక స్థానమును కల్గియుంటారు. ఖలీఫాను అల్లాహ్ తాలాయే ఏర్పాటు చేస్తాడు. అల్లాహ్‌యే కొనసాగిస్తాడు. నలువైపుల నుండి ఖలీఫాకు సహాయ సహకారములను అందిస్తుంటాడు. ఖలీఫాకు దైవజ్ఞానంను అనుగ్రహిస్తుంటాడు. స్వయముగా అల్లాహ్‌యే ఖలీఫాకు వివకమును నేర్పిస్తుంటాడు. పవిత్ర ఖుర్ఆన్ అర్థాలను, భావాలను, రహస్యములను , ఆంతర్యములను, అద్భుతాలతో కూడిన సంపదను అనుగ్రహిస్తాడు. ఫలితముగా వారు పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణలను ఇతరులందరి కంటే గొప్ప అర్థం చేసుకుంటారు మరియు అర్థమయ్యేలా వివరిస్తుంటారు. అల్లాహ్ తాలాయే స్వయముగా ప్రతి క్లిష్ట సమయంలో వారికి మార్గదర్శనం చేస్తుంటాడు.

**హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:**

" ఏవిధముగానైతే ప్రవక్త పట్ల విధేయత చూపడం తప్పనిసరియో అదే విధముగా ఖులఫాల పట్ల కూడ విధేయతను చూపడం తప్పనిసరియే. ఆం ఆ ఇరువురి పట్ల చూపించే విధేయతలో ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన వ్యత్యాసం ఉంటుంది. ఆ వ్యత్యాసం ఏమిటనగా, ప్రవక్త పట్ల వినయం, విధేయతలను ఎందుకు తప్పకుండా ప్రదర్శించాలంటే వారు దైవవాణికి మరియు పవిత్రతకు మూల కేంద్రముగా ఉంటారు. కాని ఖలీఫా పట్ల చూపించే విధేయతను వారిపై అవతరించే దైవవాణి మరియు అన్ని పవిత్రలకు వారు మూల బింధువు అయినందుకు కాకుండా వారు దైవవాణి విస్తరణ మరియు వ్యవస్థలన్నింటికి కేంద్ర బింధువు అయినందుకే ప్రదర్శిస్తుంటారు. అందుకే ఆధ్యాత్మిక పరిజ్ఞానులు మరియు ఆధ్యాత్మిక మేధావులు ప్రవక్తలకు అత్యంత వైభవమైన పవిత్రత ఉన్నచో, ఖలీఫాలకు మాత్రం వైభవంతమైన పవిత్రత ఉంటుందని పేర్కొంటారు."**(అల్ ఫజల్ 17 ఫిబ్రవరి 1935)** మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఏ వ్యక్తినైతే ఖలీఫాగా ఎన్నుకుంటాడో అట్టి వ్యక్తికి అల్లాహ్ తాలా అట్టి కాలానికి అనుగుణమైన విజ్ఞానమును కూడ అనుగ్రహిస్తాడు. ..... అలాగైనచో మరి ఖలీఫాను స్వయముగా అల్లాహ్‌యే ఎన్నుకుంటాడు అనుటలోని అర్థమేమిటి?. దాని అర్థమేమనగా, ఎప్పుడైతే ఒకరిని అల్లాహ్ ఖలీఫాగా ఎన్నుకుంటాడో అతనికి అల్లాహ్ తన సుగుణాలను అనుగ్రహిస్తాడు. ఒకవేళ అతడు తన సుగుణాలను అనుగ్రహించనిచో మరి అల్లాహ్ తాలా ఖలీఫాను ఎన్నుకుంటాడు అనే వాక్యానికి అర్థమేముంటుంది?.

**(అల్ ఫజల్ 22 నవంబర్ 1950)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఇలా తెలిపారు: " ప్రతి ఖలీఫా సమయంలో నెలకొన్నటువంటి పరిస్థితులకు అనుగుణముగా వర్తమాన ఖలీఫా చూపే మార్గదర్శకాలు ఇతర మార్గదర్శకాల కంటే ఎంతో ఎక్కువ ప్రభావ వంతముగా ఉంటాయి. అందుకు కారణం, అల్లాహ్ తాలాతో వారికి ఉన్నటు వంటి అనుబంధం, అల్లాహ్ తాలా వారికి అప్పగించిన బాధ్యతలు మరియు ఆ బాధ్యతల ఫలితాల కోసం ఖలీఫాకు తేజస్సును అనుగ్రహించడం జరుగుతుంది. " **(ఖుత్బాతే తాహిర్, సంపుటి 10, పేజి 894)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

ఖలీఫాను అల్లాహ్ తాలా స్వయముగా ఎన్నుకుంటాడు, అతని ఎన్నికలో ఎలాంటి లోపం ఉండదు అనునది మనందరి విశ్వాసం. అల్లాహ్ తాలా ఎవరికైతే ఈ చొక్కాను తొడిగిస్తాడో అట్టి వ్యక్తి నుండి ఆ చొక్కాను ఎవరు కూడ విప్పించలేరు మరియు లాక్కొనలేరు. అల్లాహ్ తన ఒక బలహీన దాసుడిని ఎన్నుకుంటాడు, అతనిని తన ఒడిలో కూర్చోబెట్టు కుంటాడు. అతనికి అన్ని వేళల సహాయ సహకారములు అందిస్తుంటాడు. అతని హృదయంలో తన సమాజం పట్ల ఒక అభిమానంను ఏర్పర్చుతాడు. కావున ఆ ఖలీఫా అట్టి అభిమానంను తన బాధకంటే ఎక్కువగా అనుభవిస్తాడు. అలా ప్రతి జమాఅత్

సభ్యుడు తన బాధలను తన కంటే ఎక్కువగా భరించే, తన కోసం అల్లాహ్ ఆస్థానంలో ప్రార్థించే సానుభూతి పరుడు ఒకరు ఉన్నారని భావించడం ప్రారంభిస్తాడు. "

**(అల్ ఫజల్ 30 మే 2003, పేజి 6)**

**ఖిలాఫత్ పట్ల విధేయత:-**

గౌరవ శ్రోతలారా! ఒకజాతి, ఒక మతం, ఒక సమాజం యొక్క అభివృద్ధి వాటికి చెందిన ప్రజల విధేయత యొక్క ప్రామాణికంపై ఆధారపడి ఉంటుంది. ఇస్లాం మత పునాది కూడ కేవలం విధేయతపైనే వేయడం జరిగింది. ఎందుకనగా ఇస్లాం యొక్క అర్థం స్వయముగా అర్పించుకోవడం. ఈ క్రమంలో ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిం సమాజాన్ని ఉద్దేశిస్తూ ఇలా తెలిపారు. ఎవరైతే నేను నియమించిన నాయకుని పట్ల విధేయతను చూపుతారో వారు నిజానికి నా పట్ల విధేయతను చూపినవారగుదురు. ఎవరైతే నా పట్ల విధేయతను చూపుతారో నిజానికి వారు అల్లాహ్ తాలా పట్ల విధేయతను చూపినవారగుదురు. అదే విధముగా ఎవరైతే నేను నియమించిన నాయకుని పట్ల అవిధేయతను చూపుతారో వారు నిజానికి నా పట్ల అవిధేయతను చూపినవారగుదురు. అలా ఎవరైతే నా పట్ల అవిధేయతను చూపుతారో వారు నిజానికి అల్లాహ్ తాలా పట్ల అవిధేయతను చూపిన వారగుదురు. **(సహీ బుఖారి కితాబుల్ అహ్‌కామ్ బాబ్ ఖౌలుల్లాహి తాలా అతీఉల్లాహ్ వ అతీ ఉర్రసూలు వ ఉలుల్ అమ్రీ మిన్‌కుం హదీస్ 7137)**

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే తన అధికారి యొక్క అసంజసమైన వ్యవహారాన్ని చూస్తారో వారు సహనంను పాటించండి. ఎందుకనగా ఎవరైతే వ్యవస్థ నుండి ఒక జానెడు దూరం వెళ్ళిన కూడ వారి మరణం మూర్ఖుల మరణం అవుతుంది. **(సహీ బుఖారి కితాబుల్ అమారత్, బాబ్ వజూబ్ ములాజిమతు జమాఅతుల్ ముస్లిమీన్ ఇంద జహూరుల్ ఫితన్ వ తహ్‌జీరుద్దుఆతు ఇలల్ కుఫ్రీ)**

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. "విధేయత చూపడం ఏమైన సాధారణ విషయమా?. ఏ వ్యక్తి అయితే పూర్తి స్థాయిలో విధేయతను చూపడో అతడు ఈ పరంపరకు కళంకం తెచ్చినవాడగును. ఆదేశం ఒక్కటే కాదు. అనేక ఆదేశాలున్నాయి. ఏ విధముగానైతే స్వర్గములోకి ప్రవేశించుటకు అనేక ద్వారములు ఉన్నాయో, ఒకరు ఒక ద్వారము నుండి, మరొకరు మరొక ద్వారము నుండి ప్రవేశించినట్లుగా, అదే విధముగా నరకానికి కూడ అనేక ద్వారాలు ఉన్నాయి. కావున మీరు ఒక నరకపు ద్వారమును మూసివేసికోని మరొక ద్వారమును తెరుచుకున్నవాడివి కాకూడదు. " **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 411) (జుమా ప్రసంగం 27 ఆగష్టు 2004, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 10 సెప్టెంబర్ 2004, పేజి 6)**

విధేయతకు చెందిన ఆదర్శాలు మనకు ఇస్లాం ప్రారంభ కాలంలోని ముసల్మానులలో అనేకముగా కనిపిస్తుంటాయి. ఒక సందర్భములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌లో నిలబడి ఉన్నటు వంటి అనుచరులను కూర్చోమని ఆదేశించారు. ఆ సమయంలో వీధిలో నుండి వస్తున్నటు వంటి మరొక అనుచరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాన్ని ఆచరించుటలో ఒక క్షణం కూడ ఆలస్యం కాకూడదనే ఆలోచనతో వీధిలోనే కూర్చున్నారు.

అదే విధముగా ఒకానొక యుద్ధ సమయంలో హజ్రత్ ఉమర్ రజి యుద్ధ సైన్యాధికారాన్ని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి నుండి తీసుకోని హజ్రత్ అబూ ఉబైదాహ్ రజికు అప్పగించారు. అయితే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి చాలా చాకచక్యంతో బాధ్యతలను నిర్వహిస్తున్నారనే ఆలోచనలతో వారి నుండి బాధ్యతలను తీసుకోలేదు. కాని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ ఉమర్ రజి నుండి ఇలాంటి ఆదేశం వచ్చిందని తెలియగానే వారు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వద్దకు చేరుకోని "ఇది వర్తమాన ఖలీఫా గారి ఆదేశం. కావున మీరు వెంటనే దానిని ఆచరించాలి. నేను మీ ఆధ్వర్యంలో ఉంటూనే నా బాధ్యతలను నేను నిర్వహిస్తాను. ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదు" అని అన్నారు.

గౌరవ శ్రోతలారా! చివరి కాలానికి చెందిన వారిని గూర్చి కూడ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ సత్య శిష్యుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మరియు వారి ఖలీఫాల విధేయతకు చెందిన గొప్ప గొప్ప ఉదాహరణలు మనకు లభిస్తాయి. వాటి ద్వార ఇస్లాం ప్రారంభకాలపు జ్ఞాపకాలు పునరావృత్తం అవుతాయి.

గొంతు విన్న తరువాత కూర్చున్న ఘటన ఈ కాలంలో కూడ జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక సందర్భములో మస్జిద్‌లో నిలబడి ఉన్నటు వంటి వ్యక్తులను కూర్చోండి అని ఆదేశించారు. హజ్రత్ మియాఁ కరీం భక్ష్ గారు ఆ సమయంలో మస్జిద్ ప్రక్కన ఉన్నటు వంటి వీధిలో నుండి వస్తున్నారు. కావున వారు ఆ శబ్దం వినగానే కూర్చున్నారు. ఎవరో అడుగగా, మసీహ్ గారి ఆదేశం నా చెవిలో పడింది. కావున వెంటనే ఆచరించడం నా బాధ్యత అని సమాధానం ఇచ్చారు.

మరల చూసినచో రెండవ శక్తికి ప్రతీకా అయినటు వంటి ఐదవ ఖలీఫా గారు ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మరల ప్రపంచం ఒక పిలుపుపై కూర్చోవడాన్ని కన్నులారా చూసింది. ఖిలాఫత్ యొక్క వేలాది అభిమానులు మస్జిద్ ఫజల్ లండన్ బయట ఉన్నటు వంటి వీధిలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా గారి శుభప్రదమైన రూపాన్ని చూడడానికి, వారి చేతిపై బైఅత్ చేయడానికి ఎదురుచూస్తు నిలబడి ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ గారు ఒక ఆదేశం " కూర్చోండి" అని అనగానే ఒక క్షణం కూడ ఆలస్యం చేయకుండా అక్కడ ఉన్నవారందరు కూర్చుండిపోయారు. ప్రపంచీకులందరు ఈ అద్భుతమైన దృశ్యాన్ని ఎంటిఏ ద్వారా వీక్షించారు, సాక్షిగా నిలిచారు.

హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ గారు ఖేవా, బాజ్వా ప్రాంతానికి చెందినవారు. పైగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి సాన్నిహిత్యంలో కూర్చున్నారు. వారు ఒక రోజు నాకు ఏదైన హితోపదేశం చేయండి అని వేడుకున్నారు.

అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారు ఇలా తెలిపారు. "మౌల్వీ సాహెబ్! చేయవలసిన పని ఏదైన ఉన్నచో దానిని మీరు పూర్తి చేయకుండా ఉన్నారని నేను భావించడం లేదు. ఇప్పుడు కేవలం ఖుర్‌ఆన్ కరీంను జ్ఞాపకం చేయడమే మిగిలి ఉన్నది. కావున హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారి హితోపదేశాన్ని విన్నతరువాత వారు 65 సంవత్సరాల వయస్సులో ఖుర్‌ఆన్ కరీంను కంఠస్థం చేయడం ప్రారంభించారు. అంత పెద్ద వయస్సులో కూడ వారు ఖుర్‌ఆన్ కంఠస్థం చేసినవారిగా నిలిచారు. " **(సేకరణ, అల్ ఫజల్ దిన పత్రిక, 8 డిసంబర్ 2010, పేజి 4, అల్‌ఫజల్ ఖాదియాన్ 19 ఏప్రిల్ 1947)**

శ్రోతలారా! ఖిలాఫత్ పట్ల విధేయత చూపడం మరియు జమాఅత్ వ్యవస్థ పట్ల విధేయతను చూపడం చాలా తప్పనిసరి. ఈ రెండు ఒకే నాణానికి ఉన్నటు వంటి రెండు ముఖాలు. అంతేగాని రెండు వేరుకాదు. ఈ అంశంను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ గారు జమాఅత్ వ్యవస్థల పట్ల విధేయతను చూపుటను గూర్చి ఇలా తెలిపారు.

" మీరు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీ ఏకైక లక్ష్యం, మీ జీవన ఉద్దేశం కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందడమై మాత్రమే ఉండాలి. ఆ ప్రీతి ఏమిటనగా అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త మరియు వారి ఏర్పాటు చేసిన వ్యవస్థలు జారి చేయునట్టి ఆదేశాలను, నిబంధనలను, తీర్మాణాలను తూచ తప్పకుండా పాటించవలెను. మీరు మీ విధేయతను ప్రదర్శించు ఈ విషయంలో ఎలాంటి మార్పు ఉండకూడదు. " **(జుమా ప్రసంగం, 27 ఆగష్టు 2004, ప్రచురణ అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 10 సెప్టెంబర్ 2004, పేజి 6-7)**

మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు.

" మేము ఖలీఫా గారి విధేయతలో నుండి ఏ మాత్రం బయటలేము, సంపూర్ణ విధేయులము, ప్రతి ఆదేశాన్ని పాటించుతాము అని ప్రజలు మాట్లాడు కుంటారు. కాని మరల ఫలాన పదవిదారునిలో, ఫలాన అమీర్‌లో ఫలాన ఫలాన లోపాలు ఉన్నాయి కావున మేము వారి పట్ల విధేయతను చూపము అని అంటూ ఉంటారు. కావున జమాఅత్‌కు చెందిన ప్రతి పదవి దారుడి పట్ల విధేయతను చూపడంలోనే వర్తమాన ఖలీఫా పట్ల విధేయతను చూపిన వారు అవుతారు. అప్పుడే అల్లాహ్ ప్రవక్త మరియు అల్లాహ్ పట్ల కూడ విధేయతను చూపిన వారుగా పరిగణించ బడుతారు." **(జుమా ప్రసంగం 31 డిసంబర్ 2004, ప్రచురణ అల్ శ్రోతఫజల్ ఇంటర్నేషనల్ 14 జనవరి 2005 పేజి 8)**

శ్రోతలారా! ఖిలాఫత్ ఆధ్వర్యంలో ఉన్నటు వంటి వ్యవస్థల పట్ల విధేయతతో వ్యవహరించడాన్నే నిజానికి ఖిలాఫత్ పట్ల విధేయత చూపడం అనబడుతుంది. ఈ విషయాన్ని వివరిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు ఈ విధముగా తెలిపారు.

"మానవ జీవనానికి అనేక రంగాలతో ముడిపడి ఉన్న సృష్టిధర్మం ఎంత ముఖ్యమో, మీ వ్యక్తిగత జీవనానికి కూడ జమాఅత్ వ్యవస్థలు అంతే ముఖ్యము. ఒకవేళ జమాఅత్ వ్యవస్థయే లేకున్నచో ఏ ఒక్కరి ఆధ్యాత్మిక జీవనానికి ఏ ఒక్కరు కూడ ఎలాంటి పూచికత్తు ఇవ్వలేరు. ఇతర ప్రజల జీవనశైలి ఏమైందో చూడండి. ఏ విధముగా చెల్లాచెదురుగా పడి ఉన్నారో కనిపిస్తుంది. ఉమ్మడి జీవన సాంస్కృతికి ముక్కలు చెక్కలై వ్యక్తిగత జీవనంగా మారిపోయింది. ప్రతి వ్యక్తి స్వతంత్ర్యముగా ఉన్నాడు. మరియు అట్టి స్వతంత్ర్యపు అనుభూతిని అనుభవిస్తున్నాడు. అనగా చూడడానికి వారు స్వతంత్రులుగా, అహ్మదీయులు ఖైదీలుగా ఉన్నారని, అనుక్షణం కష్టాలను అనుభవిస్తున్నారని భావిస్తుంటారు. ఏ విషయమైన జమాఅత్ అనుమతి తీసుకోవాలి, కూర్చోవాలన్నా జమాఅత్ అనుమతి తీసుకోవాలి. ఇదేక్కడి కష్టంరా బాబు అనుకుంటారు.........

హుజూర్ మరల ఇలా తెల్పుచున్నారు. అహ్మదియ్యా జమాఅత్ యొక్క వ్యవస్థ........సృష్టి ధర్మమునకు అనుగుణముగా ఉన్నటు వంటి ఒక వ్యవస్థ. ఇది నలువైపుల నుండి మిమ్ములను చుట్టు ముట్టి ఉంటుంది. ప్రాపంచికముగా చూసినచో ఈ ప్రపంచంలో వింతైన చట్టాలున్నాయి. ఇవెక్కడి కష్టాలురా బాబు అని ఎవరైనా అంటారా?. మంటలో చేయి పెట్టకుము. చలిగాలులు అధికముగా వీస్తున్నప్పుడు బయట ఉండకూడదు. చలికాలంలో వెచ్చని వస్త్రాలు ధరించాలి. వేసవి కాలంలో చల్లని వస్త్రాలు ధరించాలి. ఆకలి వేసినచో ఇలా చేయుము. ఆకలి వేయనిచో ఫలాన పని చేయుము. నిలబడు, కూర్చొనుము. నిద్రపొమ్ము, మేల్కోనుము. కాని రెండింటిలో సమతుల్యాని పాటించుము. భోజనం చేయుము కాని ఆకలి తీరక ముందే చేయి కడుక్కొనుము. అనగా సృష్టి ధర్మం ప్రకారం ఆకలి తీరునంతగానే భుజించుము కాని కడుపు నిండుగా ఉండేంత వరకు భుజించకుము....... ఇలా ఈ సృష్టి ధర్మం ప్రతి ఒక్క మానవునిపై సమానంగా నిబంధనలను విధించి ఉన్నది. ఈ నిబంధనలకు అనుగుణముగా మానవుడు జీవన విధానాన్ని కొనసాగించనిచో అలాంటి వారికి తప్పకుండా శిక్ష పడుతుంది. ........ ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచపు ఉదాహరణనిస్తూ ఇలా తెల్పుచున్నారు. (ఈ ప్రపంచము) విశ్వాసులకు కారాగారము వంటిది, అవిశ్వాసులకు స్వర్గం వంటిది. చూడండి అల్లాహ్ యొక్క ప్రవక్తయే ఈ ప్రపంచాన్ని కారాగారముగా అభివర్ణించారు. కావున విశ్వాసుని జీవితం మొత్తం కారాగారములోనే కొనసాగుతుంది. కాని ఈ ప్రపంచాన్ని అవిశ్వాసులకు స్వర్గధాయకముగా అభివర్ణించారు. కాని విశ్వాసులు అనబడేవారు, స్వతంత్ర్యముగా జీవనం కొనసాగించుచున్నచో వారు ఏ పరిదిలో పరిగణించబడుతారు. కావున జమాఅత్ వ్యవస్థ యొక్క నియమ, నిబంధనలు విశ్వాసులతో ముడిపడి ఉండడం కూడ అనివార్యమే..........

కావున మీరు ఒకవేళ జమాఅత్ వ్యవస్థలతో న్యాయబద్ధముగా వ్యవహరించినచో, న్యాయబద్ధతకు సంబంధించిన అన్ని సూక్ష్మాంశాలను పూర్తి చేసినచో అప్పుడు మీకు అసలైన స్వేచ్ఛ లభిస్తుంది. మీకు ప్రశాంతత, సంతృప్తికి చెందిన జీవనం లభిస్తుంది. కావున ఈ కోణంలో మీరు జమాఅత్ వ్యవస్థలను కాపాడుటకు అన్నివిధాలుగా సిద్ధముగా ఉండాలి. వ్యవస్థల ముందు తల వంచుటకు సిద్ధముగా ఉండాలి. ఎందుకనగా అప్పుడే మీరు అల్లాహ్ సన్నదిలో మోకరిల్లిన వారు అనబడుతారు. ఈ వ్యవస్థలు ఎందుకు? ఈ వ్యవస్థలను అనవసరంగా ఏర్పాటు చేశారని కొందరు మాట్లాడుకుంటారు.

వ్యవస్థను అల్లాహ్ ఏర్పాటు చేశాడు. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేశారు. ఈ బైఅత్ కూడ వ్యవస్థ పరిరక్షణ కోసమే చేయబడుతుంది. అలా కానిచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించిన వారికి, హుజూర్ (స) చేతిపై బైఅత్ చేసినవారికి, ఒకరి తరువాత మరొక ఖలీఫా చేతిపై బైఅత్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది. ఆ బైఅత్‌లో విధేయతను చూపుతామని, పదే పదే వాగ్దానం చేయడం, మేము తప్పకుండా విధేయతను చూపుతామని అంగీకరించడం వంటివి, ధర్మం అంటే కేవలం సిద్దాంతము లేదా ధర్మశాస్త్రముకు చెందిన కొన్ని సాధారణ కర్తవ్యాలను నెరవేర్చడం మాత్రమే కాదు, ఒక వ్యక్తి వ్యవస్థలో ఒక క్రమబద్ధమైన సభ్యుడై, వ్యవస్థ ముందు తలవంచి జీవించడమని, అలా కానిచో ఆచరణాత్మకముగా అతడు ధర్మం నుండి వెలివేయబడిన వాడిగా పరిగణించబడుతాడని ఎంతో స్పష్టముగా తెల్పుచున్నది.

**(జుమా ప్రసంగం, 31 మే 1996)**

**ఖిలాఫత్‌తో అనుసంధానం యొక్క ప్రాధాన్యత మరియు శుభములు:-**

“ పవిత్ర ఖుర్‌ఆన్ ఇలా ఆదేశిస్తున్నది. **వఅతసిమూ బి హబ్‌లిల్లాహి జమీఅన్ వ లా తఫర్రఖూ వజ్‌కురూ నిఅమతల్లాహి అలైకుం** అనగా అల్లాహ్ తాలా యొక్క త్రాడును గట్టిగా పట్టుకొనుము. అనగా హబ్‌లుల్లాహ్‌ను. అల్లాహ్ తాలా మనకు ఖిలాఫత్ రూపంలో అనుగ్రహించాడు. కావున దానిని గట్టిగా పట్టుకొనుము. మనం ఎప్పుడైతే వర్తమాన ఖలీఫా పట్ల విధేయతను ప్రదర్శించుతూ, వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న జమాఅత్ వ్యవస్థల పట్ల సంపూర్ణ స్థాయిలో విధేయతను చూపించినప్పుడే మనం ఖిలాఫత్ పట్ల కూడ సంపూర్ణ స్థాయిలో విధేయతను ప్రదర్శించిన వారిమి అవుతాము. అప్పుడే మనం అన్ని రకాల విభేదాల నుండి దూరమున్న వారిమి అవుతాము. పైగా ఖిలాఫత్ యొక్క అనుగ్రహాల నుండి సరైన పద్ధతిలో అనుగ్రహమును పొందగలము.

ఖిలాఫత్ అల్లాహ్ తాలా నుండి అనుగ్రహించబడిన ఒక గొప్ప బహుమానం. ఇది సమాజాన్ని ఐక్యమత్యముగా ఉంచుతుంది. విభేదాల నుండి కాపాడుతుంది. దీని ద్వారా జమాఅత్ సభ్యులు ముత్యాల వలే అల్లబడుతారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఒకానొక సందర్భములో ఇలా తెలిపారు: ఈ రోజు మనపై అల్లాహ్ తాలా చూపిన ఉపకారమేమనగా, అతడు మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించు భాగ్యమును కల్పించాడు. అల్లాహ్ తాలా ఆదేశాల వైపు మరియు అల్లాహ్ తాలా యొక్క ప్రియమైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాంప్రదాయం వైపు ప్రత్యేక శ్రద్ధను కల్గించునట్టి వ్యవస్థతో ముడిపడి ఉన్నాము. ” **(జుమా ప్రసంగం 9 జూన్ 2006)**

ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడం కోసం ఖిలాఫత్ పట్ల స్వచ్ఛత, అంకిత భావంతో కూడిన అనుబంధం తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే మనం ఖిలాఫత్ యొక్క శుభముల నుండి సరిగ్గా అనుగ్రహాలను పొందగల్గుతాము.

కావున మనం కావలసినదేమనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో మనకు కనిపించిన విధముగా వర్తమాన ఖలీఫా గారి ప్రతి పిలుపుకు మనం సమాధానంగా ఉండాలి. వారి విధేయతలో లీనమై ఉండాలి. ఇతరులకు ధర్మప్రాయమైన ఉదాహరణగా నిలవాలి.

గౌరవ శ్రోతలారా!. నేడు ప్రపంచ పరిస్థితులు ఎంత వేగంగా మారుతున్నాయి. నలువైపుల అశాంతి, అభద్రత కనిపిస్తుంది. ప్రపంచం అగ్ని గుండం అంచున నిలబడి ఉన్నది. మూడవ ప్రపంచ యుద్ధం నోరు తెరిచి కూర్చున్నది. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు, జరుగబోయే పరిణామాలు అన్నింటికి కారణమేమనగా, ప్రజలు వర్తమాన ఇమాం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని తిరస్కరిస్తూ, ఖిలాఫత్ వంటి ఎంతో అద్భుతమైన అనుగ్రహం నుండి దూరంగా ఉన్నారు. అయితే ఇటి అల్లాహ్ త్రాడును అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు గట్టిగా పట్టుకోని అల్లాహ్ తాలా యొక్క అసంఖ్యాకమైన అనుగ్రహాల నుండి ప్రయోజనాలను పొందుతున్నారు. నేటి పరిస్థితులలో మన ప్రియతమ నాయకులు ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రపంచాన్ని ప్రపంచ యుద్ధపు దుష్ప్రాభావాల నుండి కాపాడడం కోసం మరియు ప్రపంచంలో శాంతి, సామరస్యతలను సుస్థిర పర్చడం కోసం రాత్రింభవళ్ళు కృషి చేస్తూ మనకు కనిపిస్తున్నారు. ఇది కూడ ఖిలాఫత్ యొక్క శుభమే.

నేడు ఒకవేళ ఈ ప్రపంచాన్ని వినాశం నుండి కాపాడుటకు ఆవేధన మరియు చింతనతో ఈ ప్రపంచంలో ఎవరైన ఉన్నచో వారు కేవలం వర్తమాన ఖలీఫా మన ప్రియతమ నాయకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మాత్రమే. వారు వర్తమాన ఖలీఫా రూపంలో మన జమాఅత్ కొరకు మరియు మానవజాతి కొరకు, మనకు మరియు అల్లాహ్ తాలా మధ్య సాన్నిహిత్యం పొందునట్టి ఒక మాధ్యమంగా ఉన్నారు. వర్తమాన ఖలీఫా గారి మనస్సులో తమ జమాఅత్ పట్ల మరియు మానవ జాతి పట్ల అమితమైన సానుభూతి మరియు అభిమానం నిండి ఉన్నాయి. వాటిని ఎవరు కూడ అంచనా వేయలేరు. వర్తమాన ఖలీఫా గారి మనోవేధన ఎలా ఉంటుదో అనే విషయాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారు ఒకాకొన సందర్భములో ఎంతో ప్రేమగా ఇలా తెలియజేశారు.

వారు రహ్మగారు ఇలా తెలిపారు:

“ నేను మీలో నుండి మీ వలే ఒక మానవున్ని. మీలో ప్రతి ఒక్కరి కోసం అల్లాహ్ తాలా నా మనస్సులో ఎంతటి ప్రేమాభిమానాలను నింపాడో వాటిని మీరు అంచనా వేయలేరు. కొన్ని సార్లు సజ్దాలో జమాఅత్ కొరకు, జమాఅత్ సభ్యుల కొరకు ఇలా దుఆ చేస్తుంటాను. ఓ అల్లాహ్! ఎవరైతే నాకు లేఖ వ్రాయాలను కున్నారో, కాని వారు వారి సోమరితనం వలన లేఖ వ్రాయలేక పోయారో అలాంటి వారి కోరికలను కూడ నీవు నెరవేర్చుము. ఓ అల్లాహ్! ఎవరైతే నాకు లేఖ వ్రాయలేదో, కనీసం వ్రాయాలనే ఆలోచన కూడ రాలేదో అలాంటి వారికి ఏదైన బాధ ఉన్నా, వారికి ఏదైన అవసరం పడినా, వారికి ఏదైన కావలసి వచ్చినా నీవు వారి బాధలను దూరం చేయుము, వారి అవసరాలను తీర్చుము. ”

**(అల్ ఫజల్ దినపత్రిక రబ్వా, 21 డిసెంబర్ 1966 పేజి 5)**

నేడు కూడ మనకు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి రూపంలో ఒక శుభప్రదమైన మహోన్నతుడు ఉన్నాడు. వర్తమాన ఖలీఫా గారి ప్రేమ, కరుణ మరియు దుఆలు మన కొరకు ఒక గొప్ప ఖజాన లాంటివి. వాటి ప్రాధాన్యతను, విస్తరణను, పరిధిని మనం నిర్ణయించలేనంతగా ఉన్నాయి. అల్లాహ్ తాలా అనుగ్రహించిన ఇట్టి బహుమానంనకు మనం మన జీవితం మొత్తం అల్లాహ్ తాలా ముందు తల వంచి సజ్దా చేసిన కూడ అట్టి బహుమానంనకు మనం కృతజ్ఞతలు తెలుపలేము. అయినా కూడ ఇట్టి బహుమానంపై తప్పకుండా కృతజ్ఞతలు తెలుపవలెను. ఇందుకోసం ఒక మార్గమేమనగా, మనం వర్తమాన ఖలీఫా కోసం తప్పకుండా క్రమంగా దుఆలు చేస్తూ ఉండాలి. అల్లాహ్ తాలా సన్నిధిలో ఏడుస్తూ దుఆలు చేయాలి. ఓ అల్లాహ్! నీవు మన ఖలీఫాను నీ సంరక్షణలో, సురక్షితముగా కాపాడుము. ఏ విధముగానైతే వారు మా బాధలను తమ బాధలుగా భావిస్తూ మా కోసం తల్లడిల్లిపోతుంటారో, మా కోసం దుఆలు చేస్తుంటారో అదే విధముగా మమ్ములను కూడ దుఆల ద్వారా వారికి సహాయకులుగా చేయుము. మా ద్వారా వర్తమాన ఖలీఫా గారికి దృఢత్వంను చేకూర్చుము. మాకు ఖిలాఫత్‌తో శాశ్వతమైన అనుబంధమును కల్గించుము. ఆమీన్.

శ్రోతలారా! ఖిలాఫత్‌తో అనుబంధం ఎలాం ఉండాలి? అనే ఆంశంను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజిగారు ఇలా తెలిపారు:

" వాహనాలు ఇంజన్‌తో ముడిపడి ఉన్నట్లుగా మీరు మీ ఖలీఫాతో అలా ముడిపడి ఉండుము. ఫలితముగా అంధాకారము నుండి బయట పడుతారో లేదో మీరే చూస్తారు. అధికముగా ఇస్తఘ్‌ఫార్ పఠించుము. దుఆలు చేస్తూ ఉండుము. 1300ల సంవత్సరాల తరువాత మనకు ఈ కాలం (అవకాశం) లభించినది. ఇలాంటి అవకాశం (కాలం ) ప్రళయ దినం వరకు కూడ దొరకదు. కావున ఈ అనుగ్రహానికి కృతజ్ఞతలు తెల్పండి. ఎందుకనగా కృతజ్ఞతగా ఉన్నచో అనుగ్రహాలు అధికముగా లభిస్తాయి. " **(ఖుత్బాతే నూర్, పేజి 131)**

శ్రోతలారా! అల్లాహ్ తాలా జమాఅత్‌ను అభివృద్ధి చేస్తాడు. అభివృద్ధి చేస్తున్నాడు. స్వయముగా అతడే ప్రజలకు మార్గదర్శకం చేస్తున్నాడు. ఖిలాఫత్‌తో వారిని మమేకం చేస్తాడు. మమేకం చేస్తున్నాడు కూడ. ఇందుకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు మీ ముందు ప్రస్తావించుతాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

" కేమ్రాన్‌కు చెందిన "గోండేరే " నగరంలోని ఒక విధిలో 8 కుటుంబాలు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినాయి. అట్టి నూతన అహ్మదీయులు తెల్పునదేమనగా, ఎం.టి.ఏ మా పిల్లల జీవితాన్ని మార్చివేసింది. ఇస్లాం ధర్మపు పరిజ్ఞానంను చాలా వరకు పెంచింది.

వారిలో నుండి అబ్దుర్రహ్మాన్ అనే ఒక నవయువకుడు 10వ తరగతి చదువు చున్నాడు. అతడు నా జుమా ప్రసంగాలను ఎంతో ఆసక్తితో ఆలకిస్తాడు. ఎంతో అంకిత భావం గలవాడు. శుక్రవారం రోజున స్కూల్ టీచర్‌తో " నేను జుమా ప్రసంగం వినడానికి ఇంటికి వెళ్ళాలి. నేను స్కూల్‌ను వదిలి వేయగలను కాని జుమా ప్రసంగాన్ని వదలలేను" అని చెప్పేవాడు. ఇది ఆ నవ యువకుడి విశ్వాసం. అతడి తండ్రి ఇలా తెలిపాడు. ప్రతి శుక్రవారం స్కూల్‌ను వదిలి జుమా ప్రసంగం వినడానికి ఇంటికి వస్తుంటాడు. అబ్దుర్రహ్మాన్ ఇలా తెలిపాడు. జుమా ప్రసంగాలు వినడం వలన నా విశ్వాసం మరియు విజ్ఞానం రెండు పెరుగుచున్నాయి. గతంలో నేను చేసిన తప్పుడు పనులన్నింటిని వదిలి వేశాను.

మొత్తానికి ఈ ప్రజలు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండే వాగ్దానంను పూర్తి చేస్తున్నారు. ఖచ్చితముగా వీరు అభివృద్ధి చెంది అందరికంటే ఉన్నతులుగా ఉండే ఒక రోజు తప్పకుండా వస్తుంది. ఎందుకనగా వారు దైవవాగ్దానాలకు అర్హులు కావాలను కుంటున్నారు.

మరల బెల్జియం అమీర్ గారు ఇలా వ్రాసారు: మరాకిష్‌కు చెందిన ముస్తాఫా సాహెబ్ అనే ఒక మిత్రుడు ఉన్నాడు. చాలా కాలం పాటు అహ్మదియ్యత్‌ను గూర్చి అధ్యాయణం చేసిన తరువాత వారు బైఅత్ చేశారు. వారు ఇలా తెలిపారు. నేను బాల్యం నుండే అనేక మంది ఉలమాల సాన్నిహిత్యంలో జీవితాన్ని గడుపుతూ వచ్చాను. కాని వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగాలు కేవలం ఖుర్ఆన్ కరీం విశ్లేషణలను తెలియజేయడమే గాకుండా మానవున్ని అల్లాహ్ తాలా సామిప్యంనకు తీసుకవెళ్ళునట్లుగా ఉన్నాయి.

మరల ఇలా తెలిపారు: ఈ జుమా ప్రసంగాలు విన్న తరువాత నుండి నాకు నమాజ్‌లలో కూడ అనుభూతి కల్గసాగింది. అల్లాహ్ తాలా నాకు సత్య స్వప్నాలను చూపిస్తున్నాడు. అహ్మదియ్యత్ నా జీవితాన్ని మార్చివేసింది. ఇలా వారు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలను గూర్చి ప్రస్తావించుతూ ఆనంద భాష్పాలను కార్చినారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రారంభించిన ఖిలాఫత్‌కు అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం ఏ విధముగా సహాయ, సహకారాలను అందిస్తున్నాడో, ఏ విధముగా ప్రజల మనస్సులను తెరుస్తున్నాడో చూడగలరు.

గనీబసావూకు చెందిన ఒక ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు...... గత సంవత్సరం ప్రచారం చేయడం వలన ఒక గ్రామస్థులు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. కాని అదే గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలు మాత్రం అహ్మదియ్యత్‌ను స్వీకరించకుండా తిరస్కరించాయి. మన ఎంటిఏ టీం వారి గ్రామంలో ఎంటిఏను ఏర్పాటు చేయుటకు వెళ్ళినప్పుడు మన ముఅల్లిమ్ గారైన ముహమ్మద్ మసాలీవజాలూ గారు జమాఅత్ కుటుంబాలతో పాటు ఆ నాలుగు కుటుంబాలను కూడ మస్జిద్‌కు వచ్చి మా ముస్లిం చానెల్‌ను మరియు మా ఖలీఫా మరియు ఇమాం మహ్దీ అలైహిస్సలాం గార్ల చిత్రాలను చూడమని ఆహ్వానించారు. ..... నమాజ్ తరువాత ఎం.టి.ఏ ను చూపించారు. ఆ సమయంలో నా జుమా ప్రసంగం వస్తుంది. అహ్మదీయేతరులు కూడ చాలా శ్రద్ధతో ప్రసంగం మొత్తాన్ని విన్నారు, చూశారు. మన ముఅల్లిమ్ గారు వారితో జుమా ప్రసంగం ఆంగ్లములో వస్తుంది, కావున నేను అనువాదిస్తాను, తద్వారా ఖలీఫాగారు బోధిస్తున్న విషయాలు కూడ మీకు తెలుస్తాయి అని అన్నాడు. అందుకు వారు ఇలా అన్నారు. నాకు అర్థం కావడం లేదు నిజమే. కాని అల్లాహ్ ప్రమాణం చేసి నేను తెల్పునదేమనగా ఈ వ్యక్తి అబద్ధమాడరు. ఒకవేళ వీరే అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా అయినచో అహ్మదియ్యత్ ఎన్నడు కూడ అసత్య జమాఅత్ కాదు. ఆపై వారు అక్కడే ఆ సమయంలోనే అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నట్లుగా ప్రకటించారు.

మరల నైజీరియాకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు.

" ఎంటిఏ చూడడానికి అనేక చోట్ల డిష్‌లను ఏర్పాటు చేయడమైనది. అక్కడ జుమా ప్రసంగాలను చూస్తూ వింటూ ఉంటారు. మరియు ఇతర జమాఅత్ కార్యక్రమాలను కూడ చూస్తుంటారు. వారు ఇలా తెలిపారు. ఒక వ్యక్తి నాతో ఇలా అన్నాడు. నాకు జమాఅత్‌ను గూర్చి అనేక అభ్యంతరాలు ఉండేవి. మనస్సులో సంతృప్తి ఉండేది కాదు. కాని అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి జుమా ప్రసంగాలను వినడం వలన సహజంగానే నా మనస్సు సంతృప్తి చెందసాగింది. నాకు నిజమైన ఇస్లాం దొరికింది. నా అభ్యంతరాలన్ని తొలిగిపోయాయి. చివరికి నేను జమాఅత్‌లో చేరిపోయాను. " **(జుమా ప్రసంగం 24 మే 2024)**

అదే విధముగా మరొక బాలుడి ఉదాహరణ గలదు. మెసిడోనియాకు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు. కొన్ని రోజుల క్రితం బూసీనియా పర్యటనకు వెళ్ళినప్పుడు నాకు ఒక మిత్రుడు పరిచయమయ్యాడు. పాకిస్తాన్‌కు చెందిన మిత్రుడు. ప్రచార సంభాషణలు కొనసాగాయి. పరిచయ కలయికల పరంపర కొనసాగుతూ వచ్చింది. అతడు ఇలా తెలిపాడు. కొంత కాలం క్రితం దుబాయి విమానశ్రయంలో నేను ఒక కుటుంబంను కలిసాను. వారి మూడు, నాలుగు సంవత్సరాల బాలిక మనమందరం నమాజ్ చదవాలి. నిజాన్నే చెప్పాలి అని మాట్లాడుతున్నది. ఆ కుటుంబం అహ్మదీయులది అని నాకు తెలిసిన తరువాత నేను ఆ బాలికతో నీ జీవిత అతి ముఖ్యమైన లక్ష్యం ఏమిటి? అని అడిగాను. అందుకు ఆ బాలిక " లండన్‌లో ఉన్నటు వంటి మా ప్రియతమ హుజూర్‌ను కలవడమే నా లక్ష్యం " అని తెల్పింది. మరల ఇలా తెలిపాడు. ఇంత చిన్న బాలిక. కాని ఆమే అతి ప్రధానమైన ఆకాంక్ష ఖలీఫాను కలవడం అని తెలిపిన తరువాత ఆ సమాధానం నన్ను చాలా ప్రభావితున్ని చేసింది." **(జుమా ప్రసంగం 29 మే 2020)**

శ్రోతలారా! ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండడానికి వర్తమాన ఖలీఫాతో స్వయముగా అనుబంధాన్ని పెంచుకోవాలి. ఇందుకు ఉత్తమమైన మార్గం ఎం.టి.ఏ . ఈ ఘటనల ద్వారా ఈ ప్రపంచం మొత్తం ఎంటిఏ ద్వారా ఏ విధముగా ఖలీఫా గారితో అనుబంధాన్ని పెంచుకుంటుందో, ఏ విధముగా ఖిలాఫత్ శుభముల నుండి ప్రయోజనాలను పొందుతుందో అర్థమవుతుంది. కావున జమాఅత్ సభ్యులు చేయవలసినదేమనగా, తమ ఇళ్ళల్లో ఎంటిఏ అనే వ్యవస్థను కొనసాగిస్తూ ఉండాలి. జుమా ప్రసంగపు ప్రత్యక్ష ప్రసారంను మరియు ఉపన్యాసాలను క్రమం తప్పకుండా స్వయంగా వినాలి. మరియు కుటుంబ సభ్యులకు కూడ వినిపించాలి. అదే విధముగా హుజూర్ అన్వర్ గారి దిస్ వీక్ విత్ హుజూర్ అనే కార్యక్రమము ప్రతి వారం ప్రసారం అవుతుంది. కావున దానిని కూడ స్వయముగా చూడాలి, తమ పిల్లలకు కూడ చూపించాలి. వర్తమాన ఖలీఫా గారి సన్నిధికి క్రమం తప్పకుండా దుఆల కోసం లేఖలు వ్రాయాలి. అదే విధముగా సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సురక్షితమైన ఆరోగ్యం కోసం ప్రతి నమాజ్‌లో దుఆలు చేయాలి. ఖిలాఫత్ వ్యవస్థ పటిష్టముగా ఉండడం కోసం, సంరక్షన కోసం తమ తమ ఇళ్ళలో జమాఅత్ వ్యవస్థల పట్ల గౌరవాన్ని పెంచాలి. అదే విధముగా మీ ఇళ్ళల్లో ఏ విధముగా పవిత్రమైన, సత్కర్మలతో కూడిన మార్పు చోటు చేసుకుంటుందో, ఏ విధముగా మీ ఇళ్ళు శుభములతో నిండుతాయో అప్పుడు చూడండి!.

శ్రోతలారా! ఖిలాఫత్ వ్యవస్థ యొక్క సంరక్షణ కొరకు మరియు పటిష్టత కొరకు తుది శ్వాస వరకు కృషి చేస్తామని, అదే విధముగా తమ పిల్లలను ఎల్లప్పుడు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండేలా చూస్తామని, ఖిలాఫత్ శుభముల నుండి ప్రయోజం పొందాలని సూచిస్తామని, తద్వారా అహ్మదియ్య ఖిలాఫత్ ప్రళయ దినము వరకు సురక్షితముగా కొనసాగుతు ఉండాలి మనం పదే పదే వాగ్దానాన్ని గుర్తు చేసుకుంటూ ఉంటాము.

కావున ప్రతి అహ్మదీ పురుషుడికి మరియు స్త్రీకి తమ వాగ్దానాలను నేరవేర్చు భాగ్యమును అల్లాహ్ కల్పించుగాకా!. ఖిలాఫత్ పట్ల గల ప్రేమాభిమానాలు, విధేయతలో ఉన్నత ప్రామాణికాలను స్థిరపర్చుదురు గాకా!. అల్లాహ్ తాలా మనలను ఎల్లప్పుడు ఖిలాఫత్‌తో ముడి వేయును గాకా!. అట్టి అనుగ్రహాల నుండి ప్రయోజనాలను పొందు భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్ సుమ్మ ఆమీన్!.

**హమారా ఖిలాఫత్‌పే ఈమాన్‌హై - యే మిల్లత్‌కి తన్‌జీమ్‌కీ జాన్ హై!!**
**ఇసీసే హర్ ఎక్ ముష్కిల్ ఆసాన్ హై - గురేజా హై ఇస్ సే జో నాదాన్ హై!**
**రహేంగే ఖిలాఫత్‌సే వాబస్త హం - జమాఅత్ కా ఖాయిమ్ హై ఇస్ సే భరం!!**
**వ ఆఖిరుద్దావన అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.**

## ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

وَاعۡتَصِمُوۡا بِحَبۡلِ اللّٰہِ جَمِیۡعًا وَّلَا تَفَرَّقُوۡا وَاذۡکُرُوۡا نِعۡمَتَ اللّٰہِ عَلَیۡکُمۡ اِذۡ کُنۡتُمۡ اَعۡدَآءً فَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِکُمۡ فَاَصۡبَحۡتُمۡ بِنِعۡمَتِہٖۤ اِخۡوَانًا

(ఆలె ఇమ్రాన్:104) అనగా మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకమందుంచుకొనుము. మీరు పరస్పరము శత్రువులగానున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను.

ఈ పవిత్ర సూక్తిలో ముస్లిం సమాజ ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన కొరకు అనుభవ పూరిత ఒక సూత్రమును అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా మీరు ఏకము కాదలచినచో, మీరు పరస్పర విభేదములు, కలహములను విడిచి వర్గ పోరుతో మోక్షము పొందదలచినచో, మీరు స్వయముగా కూడ సుఃఖశాంతులతో యుంటూ ప్రపంచములో శాంతి, సంధికి నాయకులు కాదలచినచో దీనికి ఒక్కటే మార్గము గలదు. అదేమనగా మీరు అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకొనుము. ఇదే మిమ్ములను విభేదము, కలహము నుండి రక్షించును. మీ హృదయముల నుండి కోపము, అసూయ, పరస్పర శత్రుత్వ భావములను తొలగించి మీ హృదయములలో ఆప్యాయత, అనురాగ భావమును ఏర్పరచి మిమ్ములను సోదరులుగా మార్చివేయు మార్గము ఇదొక్కటే. తద్వారా మీ ఐక్యత కొనసాగును. మీలో జాతీయ, సామాజిక ఐక్యత ఏర్పడును. ఈ ఐక్యతయే ఏకైక సమాజము, ప్రపంచ శాంతి స్థాపనకు ఆధారమగును.

అల్లాహ్ సూత్రమనగా పవిత్రఖుర్‌ఆన్ ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత, విశ్వాసుల సమూహమును అనుసరించుట అని పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషకులు వెల్లడించినారు. కాని ఈ విషయములన్నిటితో పాటు వాస్తవానికి ప్రవక్తృత్వము, ఖిలాఫత్ ఉనికియే అల్లాహ్ సూత్రము. ఎందుకనగా ప్రవక్తృత్వము లేనిదే అల్లాహ్ శాసనము, దాని విధేయత సాధ్యము కాదు. విశ్వాసుల సమూహమును కూడ అనుసరించరాదు. ఆఁహజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పాటైన ఖిలాఫతే అల్లాహ్ సూత్రము. దాని ద్వారనే సమాజ ఐక్యత ముడిపడియున్నది.

హజ్రత్ అబూదర్ద రజియల్లాహు అన్‌హు ఇట్లు ఉల్లేఖించిరి.

"اِقۡتَدُوۡا بِالَّذِیۡنَ مِنۡ بَعۡدِیۡ اَبِیۡ بَکۡرٍ وَعُمَرَ فَاِنَّہُمَا حَبۡلُ اللّٰہِ الۡمَمۡدُوۡدُ فَمَنۡ تَمَسَّكَ بِہِمَا فَقَدۡ تَمَسَّكَ بِالۡعُرۡوَۃِ الۡوُثۡقٰی الَّتِیۡ لَا انۡفِصَامَ لَہَا"

(తఫ్సీర్ అద్దుర్రుల్ మన్సూర్ భాగము 1 పుట 584 ముద్రణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్యా బేరూత్)

అనగా నా తరువాత అబూబకర్ రజి, ఉమర్ రజిను అనుసరించుము. ఎందుకనగా వీరిద్దరు అల్లాహ్ పొడుగాటి త్రాళ్లు. వీరిద్దరిని అనుసరించిన వారు ఎన్నడు విరగని కడియంను పట్టుకున్నట్లే.

దీనితో స్పష్టమైనదేమనగా ప్రవక్తృత్వము తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపర ద్వారనే ముస్లిముల ఐక్యత, మానవ జాతి కొరకు ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

ఇదొక చరిత్రాత్మక వాస్తవికత. అనగా మానవజాతికే మచ్చ తెచ్చిన అవిశ్వాసము, దుర్మార్గము అధర్మము, మార్గభ్రష్టము, హింస, దౌర్జన్యము తీవ్ర స్థాయికి చేరిన సమయములో అల్లాహ్ తఆలా క్రీ.శ. 610లో అరబ్‌లోని మహ నగరము మక్కాలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇస్లాంను ప్రారంభించెను. అరబ్ జాతి మూర్ఖ, పశువుల లక్షణములు గల, సద్గుణములు లేమితనము, అన్ని రకాల దుష్ప్రవర్తనలు, నిర్లజ్జతపై గర్వము పడేవారు. అహంకారము, తిరుగుబాటు స్వభావము కలిగిన జాతిగా యుండెను. వారి బానిసత్వమును అవలంబించి, అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకున్నారు. కనుక వారి పరిస్థితి పూర్తిగా మారిపోయినది. వారు మూర్ఖుల నుండి మానవులు, మానవుల నుండి ప్రవర్తనలు గల మానవులు, ప్రవర్తనలు గల మానవుల నుండి దైవము గల వారిగా దైవము గల వారి నుండి దైవ స్వరూపులుగా మారిరి.

ఒకరు మరొకరి రక్త పిశాచులుగా యున్నవారు రక్త సంబంధములు కూడ తెల్లబడేలా పరస్పరం సోదరులుగా మారి పోయిరి. చిందర వందరమైన, అహంకారము గల జాతి శీశమును కరిగించిన గట్టిన గోడ వలె ఏకమైరి. అంతర్జాతీయ అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں　　وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار
پر بنانا آدمی وحشی کو ہے اک معجزہ　　معنیٔ راز نبوّت ہے اسی سے آشکار

ఇంకను ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు."

(బరకాతుద్దుఆ – రూహానీ ఖజాయిన్ సంపుటి 6 పుట 10,11)

మొదటి కాలపు గౌ॥ అనుచరులలో ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడు ఏకైక అల్లాహ్ పట్ల సజీవ విశ్వాసము, నమ్మక నిధి కలిగియుండుటయే వారి ఆచరణ శక్తి రహస్యము. వారి విజయము, సఫలమునకు అసలు కారణము వారి ధార్మిక, ప్రవర్తన, ఆధ్యాత్మిక గొప్పతనమే. అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకోవడమే అన్నిటి కంటే గొప్ప విషయము.

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారమే ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌నే ముస్లిములు ఆశ్రయించిరి. అప్పటి అతి దృఢమైన ప్రభుత్వములైన ఈరాన్, రోమ్‌ను జయించినటువంటి ఐక్యత వారిలో ఏర్పడినది. ఖులఫాల పేరు వినగానే ఖైసర్, క్రిస్రాల వెన్నులో కూడ వణుకు పుట్టేది. వారి ఆదేశములను తూచ పాటించడం తమ కర్తవ్యముగా భావించేవారు. కాని కాలము గడుస్తున్న కొద్ది ముస్లిములు తమ ఈ విశిష్టతలను వీడసాగినారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌ను అంతమొందించినప్పుడు వారిలో బాహ్యాంతర క్షీణత మొదలైనది. ఖిలాఫతె రాషిదహ్‌లోని మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అమరత్వము తరువాత ముస్లిం సమాజములో ప్రారంభమైన కుట్రల పరంపర తరువాతి ఐదు సంవత్సరములలో జరిగిన యుద్ధములు, రక్తపాతము వలన ఖిలాఫత్‌ను అంతమొందించినది. ఇస్లాం ప్రపంచము ఎంతటి విభేదమునకు గురైనదనగా ముస్లిం సమాజము వర్గముల రూపంలో ముక్కలైనది. వారి విశ్వాసములు, అభిప్రాయములు కూడ మారిపోయినవి. రక్తపాతము, పరస్పర ద్వేషముల బాధాకరమైన పరంపర మొదలై నేటి వరకు తగ్గే సూచన లేదు. ఇటువంటి గాఢాంధాకార కాలము గురించి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దానిని హుజైఫ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

అనువాదము: "ప్రవక్తృత్వము అల్లాహ్ కోరినంత కాలము వరకు మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫతె (రాషిదహ్) ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం కఠినమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం క్రూరమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. ఆ తరువాత ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. ఆ తరువాత వారు మౌనము వహించిరి".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 404)

అనగా ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడు ఖిలాఫత్ రెండు కాలముల గురించి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తనందించిరి. వాటి మధ్య కాలములో ప్రాపంచిక రాజరికము ఏర్పడును. మొదటి కాలపు ఖిలాఫత్ హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఏర్పడినది. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో భవిష్యవాణి الخلافة ثلاثون سنةً (మిష్కాత్:436) అనగా ఖిలాఫత్ 30 సంవత్సరములు నడుచును ప్రకారము 30 సంవత్సరముల

తరువాత హిజ్రి 40వ సం॥లో హజ్రత్ అలి కరముల్లాహ్ వజ్‌హహు అమరత్వముతో ఈ ఖిలాఫతె రాషిదహ్ ముగిసినది. అనంతరం హిజ్రి 41వ సం॥ నుండి హజ్రత్ అమీర్ ముఆవియా రజి ద్వారా బనూ ఉమయ్యహ్ ప్రభుత్వము ఏర్పడినది. అనంతరం హిజ్రి 132 సం॥లో మర్వాన్ సాని తరువాత అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ సఫాహ్ ద్వారా బనూ అబ్బాస్ ప్రభుత్వము ఏర్పడినది. దీని పరంపర హిజ్రి 656 సం॥ వరకు కొనసాగి అల్‌ముతసిమ్ బిల్లాహ్ హయాంలో ముగిసినది. ఈ విధముగా ఖిలాఫత్ రాజరికములో మారి క్రూర, కఠిన ప్రభుత్వముల ఒక సుదీర్ఘ, ఇబ్బందులతో కూడిన కాలమునుగడుపుచు ముహమ్మదీయ సమాజము ఈ చివరి కాలమునకు చేరినది. ఇందులో అల్లాహ్ తఆలా తన ప్రత్యేక నిర్ణయము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము మసీహ్ మౌఊద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాంను పంపి మరొక్కసారి ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ పరంపరను హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం మరణము తరువాత క్రీ.శ. 1908 లో స్థాపించెను. ఈ క్రమంలో ఏప్రిల్ 2003 సం॥ నుండి అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మౌనముతో ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ ఈ ద్వితీయ కాలము శాశ్వతమైనదని సంజ్ఞ చేసినట్లు మా విశ్వాసము. అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడ తమ రచన అల్ వసియ్యత్ పుట 7 లో ఇది శాశ్వతమైనదని శుభవార్తనిచ్చుచు ఇట్లనిరి.

"కనుక ఓ చిరంజీవులారా! అల్లాహ్ పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేనగా అల్లాహ్ తఆలా రెండు పద్ధతులను చూపుచున్నాడు. తద్వారా వ్యతిరేకుల రెండు సంతోషములను తిరస్కరించి చూపును. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట సాధ్యము కాదు. కనుక నేను మీకు తెలిపిన ఈ విషయము వలన బాధ పడకుము. మీ హృదయములు ఆందోళన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ నిర్ణయమును దర్శించుట కూడ తప్పనిసరి. దాని రాక మీ కొరకు మంచిదే. ఎందుకనగా అది శాశ్వతమైనది. దాని పరంపర ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్లిపోనిదే ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. కాని నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీ కరకు తీసుకొచ్చును. అది సదా మీతోనే యుండును".

శ్రోతలారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లోని నూర్ అధ్యాయపు ప్రవక్తృత్వ సూక్తిలోని దైవ వాగ్దానము, చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ మరల ఏర్పడు గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు నేటి కాలములో ముస్లిం సమాజ ఐక్యత, కేంద్రీకము ఈ గొప్ప బహుమానముతోనే ముడిపడియున్న విషయము విధితమే. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటు, ధృఢత్వము తప్ప మరే ఇతర ప్రాపంచిక ఉద్యమము, ఉపాయము ముస్లిముల ప్రస్తుత క్షీణత, దుర్భర స్థితి, విభేదము, విచ్ఛలవిడితనమును దూరము చేయుటలో, ఇస్లాం వైభవము, విజయమును నిరూపించుటలో సఫలము కాజాలదు. ఇటువంటి కాలము గురించే భవిష్యవాణి రూపంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము గలదు. దానిని హజ్రత్ హుజైఫ రజి ఉల్లేఖించినారు. ముస్లిముల క్షీణతను ప్రస్తావించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"పీడనముతో కూడిన సంధి కాలము వచ్చును. జమాఅత్ వర్గములకు గురి అగును. అప్పుడు మహా వైభవోపేతుడైన అల్లాహ్ ఖలీఫా అప్పుడు భూమిపై యుండి, నిన్ను వీపుపై కొట్టి, నీ ధనము తీసుకున్నను నీవు అతని మాట విని అతని పట్ల విధేయత వహించుము, ఎవరు లేకున్నచో వృక్షపు మొదలు పట్టుకొని యుంటూ మృతి చెందుము. (శాశ్వతముగా అందరితో విడిపొమ్ము)". (ముస్తద్‌రక్ ఇమామ్ హాకిమ్ కితాబుల్ ఫితన్ అల్‌మలామిమ్ భాగము 4 పుట 432, 433)

ఇంకను ఇట్లనిరి.

فان رأيت يومئذ خليفة الله في الأرض فالزمه وان نُهك جسمك وأُخذ مالك
(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 3,4)

అనగా ఇటువంటి విభేదము, క్షీణత సమయమున నీవు భూమిపై అల్లాహ్ ఖలీఫాను చూచినచో నీ శరీరము వలిచినా, నీ ధనము లాక్కున్నా అతనితో గట్టి సంబంధము ఏర్పరచుకొనుము. అనగా ప్రాణ, ధన త్యాగము సమర్పించుచు ఆ దైవ వరమును గౌరవించుచు దానితో ముడియుండుము".

శ్రోతాలారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులు ఒక గొప్ప భవిష్యవాణి కలిగియున్నవి. నేటి ఇస్లాం ప్రపంచ ఆందోళన, అశాంతి, వర్గ పోరు, పరస్పర రక్తపాతమును సూచించున్నవి. దీని ఏకైక చికిత్స ప్రవక్తృత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్‌తో కలిసియుండుటయే అని నిర్ణయించిరి. ఈ ఉద్దేశము కొరకే ముస్లిం ఉలమాలు, పండితులు, మేధావులు కూడ పదే పదే ముస్లిములకు ఈ విషయమును సూచించుచు వచ్చినారు.

ఇస్లాం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాది ఇట్లు వ్యాఖ్యానించిరి.

"ఇంత విభేదము, వర్గ పోరు ఏర్పడినను ఇరాక్ ముఖము ఎటున్నది, సీరియా ముఖము ఎటున్నదో, ఈజిప్టు ఎటు, హిజాజ్ ఎటు, యమన్ గమ్యం ఏది, లిబనాన్‌ది ఏదో ఎవరికి ఆలోచన కలగడం లేదు. ఒక్క ఖిలాఫతె ఇస్లామియ నేడు యుండినచో ఇంత చిన్న చిన్న ముక్కలలో ముస్లిం రాజ్యమెందుకు విడిపోయేది. ఖిలాఫత్ రద్దు శిక్షణను తుర్కీ, ఇతర పాలకులు నేటి వరకు అనుభవించుచున్నారు. ఖిలాఫత్‌ను వీడి చిన్న చిన్న జాతుల ఏ రాగమును షైతాన్ ఊదినదో దానిని తమ ఆలోచనల నుండి తొలగించడం లేక పోతున్నారు". (అఖ్బార్ సిద్ధ జదీద్ లఖ్నో క్రీ.శ. 1 మార్చి 19874)

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ "15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము" శీర్షికన ఇట్లు వ్రాసినారు.

"ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయినారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించుచున్నారు". (అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ అధికారిక పత్రిక "జిద్దో జహద్" లాహోర్ డిసంబర్ 1960 తేదీన ఇట్లు అభిప్రాయపడెను. "ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపరను ముగించి ముస్లిములు తమ స్వార్థము కొరకు తమ పై అన్నిటికంటే పెద్ద దౌర్జన్యము చేసుకున్నారు. వెళ్లి గడ్డి తిని తమ కడుపు నింపుకొమ్మని ముస్లిం సమాజమును గొర్రెల వలె అరణ్యములోకి నెట్టినారు. ముస్లిములు వడిపోకుండా వారిని ఒక కేంద్రముపై కూడబెట్టే, ఒక లక్ష్యము నియమించి వారి సంస్థాపరమైన శక్తిని రక్షించేందుకు ఖిలాఫత్ ఏకైక మార్గముగా యుండెను".

"తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ సంపాదకులు ఇట్లు వ్రాసిరి.

"జీవితములోని ఈ చివరి క్షణాలలో కదా ఒక్క సారి ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ దృశ్యమును చూచినచో ముస్లిం సమాజ అదృష్టము చక్కదిద్దే అవకాశము రావచ్చును. కలత చెందిన అల్లాహ్ మరల రాజీ పడవచ్చును. సుడిగుండములో చిక్కుకున్న ముస్లిం సమాజ ఈ పడవ బహుశ దాని పిడికిలి నుండి బయట పడి సురక్షిత ఒడ్డుకు చేరవచ్చును. లేనిచో ప్రపంచములోని ప్రతి అధికారమునకు సానుకూలంగా ప్రయత్నించినారు, కాని ఇస్లాం విజయము, పవిత్ర ఖుర్‌ఆన్ అధికారము కొరకు ఏమి చేసినారని అడుగును"

(తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ 12 సెప్టెంబర్ 1969)

"ఇస్లామిక్ దావా సెంటర్" ఇట్లు వ్రాసెను.

"ముస్లిములు నేడు అన్ని విధాలా అవిశ్వాసుల అధీనములో యున్నారు. యుగొస్లావియాలో ముస్లిములు బహిరంగంగా హతమవడం లేదా ఇథోపియా, సోమాలియాలో కరువు, పాకిస్తాన్‌లో బహిరంగ రక్తపాతం లేదా కశ్మీర్ సమస్యలు కావచ్చును. ... నలు వైపులుగా ముస్లిములు నేడు ఆపదలో యున్నారు. ఈ సమస్యలన్నిటికి ఒక్కటే పరిష్కారము గలదు. అదే ఖిలాఫత్ స్థాపన. ఖిలాఫత్ స్థాపన, వారికి ఒక్క ఖలీఫా నియమితుడగుట ప్రపంచవ్యాప్త ముస్లిములందరి బాధ్యత. దానిని వీడుటను గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ నిషేధించెను. ఇది ఎటువంటి బాధ్యతనగా ఒక ముస్లిం ఇష్టము, అయిష్టముతో దీనికి సంబంధము లేదు. ఈ బాధ్యతను పూర్తి చేయుటలో నిర్లక్ష్యము, సోమరితనము, అశ్రద్ధ పనికిరాదు. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చెననగా ఇందులో నిర్లక్ష్యము వలన అల్లాహ్ కఠినమైన శిక్ష విధించును". (నిదాయె ఖిలాఫత్ 29 సెప్టెంబర్-12 అక్టోబర్ 1992)

గౌ॥ శ్రో॥ ముస్లిం ఉలమాలు, మేధావులు ఖిలాఫత్ కోరిక వరకే పరిమితం కాక ఏదో ఒక రకంగా ముస్లిం సమాజములో ఐక్యత ఏర్పడాలని శత విధాలా ప్రయత్నములు చేసినారు. కాని అసఫలము, పరాజయము వారికి ఎదురైనది. వారి ప్రయత్నముల నిరాశ కలిగించిన ఫలితముల గురించి అల్లామా సయ్యద్ సులేమాన్ నద్వీ సమాజ ఐక్యతపై అనుభవాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి. "ముస్లిముల రాజకీయ విభేదము ఇప్పుడు దాగియున్న విషయము కాదు. మనము గతములో ముస్లిం లీగ్‌ను ఏర్పాటు చేసినాము. ఆ తరువాత ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసినాము. మరల జమ్‌ఇయ్యత్‌ను నెలబెట్టినాము. అనంతరం ముస్లిం కాన్ఫరెన్స్‌ను స్థాపించినాము. ఆ తరువాత ఇహ్రార్ మైదానములోకి వచ్చినది.

వారిలోని ప్రతి ఒక్కరు ముస్లిముల రాజకీయ ప్రతినిధిగా ప్రకటించుకున్నారు. ప్రతి ఒక్కరు జాతి మొత్తానికి వ్యాఖ్యాతగా ప్రకటించుకొనెను. ఇటువంటి స్థితిలో ఇప్పటి వరకు ముస్లిముల ఏ కార్యక్రమము కూడ ఆచరణకు నోచుకోలేదు, ఇక ముందు కూడ నోచుకోదు. ముస్లిములకు సంస్కరణ ఆహ్వానము ఇచ్చే ముందు ఈ చిక్కుముడులను ఓడించడం, విఫలం చేయవలసిన అవసరమున్నది. వాటిలోని కొన్నిటిని సమాధి చేయవలెను, మరి కొన్నిటి ఉద్దేశములను మార్చివేయవలెను. ఒక్క సంస్థను మాత్రమే కొనసాగించవలెను". (రిసాలా మఆరిఫ్ సెప్టెంబర్ 1993)

యదార్థమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ముస్లిముల విద్యావంతులు ఆకాశము క్రింద నీచమైన ప్రాణులుగా మారినప్పుడు వారితో సమాజ ఐక్యతను ఆశించుట అవివేకమగును. ఎందుకనగా హృదయములను కలుపుట, వారిలో పరస్పర ప్రేమానురాగము, ఆప్యాయత కల్పించుట, అనంతరం మొత్తం సమాజములో ఐక్యత, ఏకీభావమును సృష్టించుట అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు చేయుదురు. ఇందుకు అల్లాహ్ తఆలా పదునాలుగవ శతాబ్ద ఆరంభములో అల్లాహ్ ఖలీఫా మహ్ది, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆ మహా గొప్ప ఖలీఫాను اجمعوا من في الأرض من المسلمين ليجتمعوا على دين واحد (తజ్కిరహ్:490) అనగా భూమిపై నున్న ముస్లిములందరిని ఒక్క ధర్మముపై సమావేశపర్చుమని ఆదేశించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనగా యూరప్ అయినను, ఆసియాలో నివసించుచున్నను సత్యస్వభావము కలగిన ప్రజలందరిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించుట, అతని దాసులందరిని ఒక్క ధర్మముపై కూడబెట్టాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. ఇదే అల్లాహ్ తఆలా ఉద్దేశము. ఇందుకే నేను పంపబడినాను". (అల్ వసియ్యత్)

ఇదే విధముగా మరో చోట వారిట్లనిరి. "ఈ కాలపు సురక్షితమైన కోటను నేను. నాలో ప్రవేశించిన వాడు దొంగలు, దోపిడీదారులు, కఠినులు, క్రూరుల నుండి తన ప్రాణమును రక్షించుకొనును. కాని నా గోడల నుండి దూరముండదలచిన వానికి నలు వైపుల నుండి మరణము వచ్చే అవకాశమున్నది. అతని శవము కూడ సురక్షితముగా యుండదు". (ఫతహ్ ఇస్లాం:34)

కనుక నేడు ముస్లిం సోదరులకు మేము చెప్పదలచినదేమనగా ఐక్యతను స్థాపించు ఖిలాఫత్, ధర్మమును పూర్తి చేయగల ఖిలాఫత్, ఇస్లాం ద్వితీయ వైభవము, ఇస్లాం అంతర్జాతీయ విజయమునకు ఆధారమైన ఖిలాఫత్ మానవుని చేతుల మీద కాక అల్లాహ్ చేతుల ద్వారా స్థాపించబడినది. దానిని అహ్మదియ్య ఖిలాఫత్ రూపంలో అల్లాహ్ తఆలా ప్రారంభించెను. దీని నీడన నిలబడి ప్రస్తుత కాలంలో దజ్జాలీ కుట్రలు, కుతంత్రాల నుండి మోక్షము పొందవచ్చును.

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి. "మీ ఐక్యత ఖిలాఫత్‌తో ముడిపడియున్నదని గుర్తుంచుకొనుము. ఒక్క సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడెను. ఇది మరెవ్వరితో సాధ్యము కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలను ఏకైక సమాజముగా సిద్ధము చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెనని అల్లాహ్ ప్రమాణము చేసి ఈ మస్జిదులో ప్రకటించుచున్నాను. దీనితో సంబంధము తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. పుణ్యము పేరున చేసినను అతని ఏ ప్రయత్నము ఎన్నడు సఫలము కాదు". (ఖుత్బా జుమా 16 జూలై 1993 మస్జిద్ ఫజల్ లండన్)

మన ప్రస్తుత ఇమామ్ సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక ఇజ్తిమా 2016 సందర్భమున తన సందేశములో ఇట్లు తెలిపిరి.

"ఇప్పుడు మీరు ఖిలాఫత్‌తో ముడిపడి యుంటేనే ధార్మిక, ప్రాపంచిక ప్రగతి, అభివృద్ధి పొందగలరని సదా గుర్తుంచుకొనుము. దీని ద్వారా మీరు ఐక్యతతో యుండగలరు. మీలో పరస్పరం ప్రేమ వృద్ధి చెందును. ... వాస్తవానికి ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఒక గొప్ప వరము. అల్లాహ్ తఆలాయే ఖలీఫాను నియమించును. ఇరు వైపుల ప్రేమను కూడ అల్లాహ్ తఆలాయే ఏర్పరచును. ఇతరులెవరైనా చూడదలచినచో అతనికి ఈ సాక్ష్యమే సరిపోవును. అనగా ప్రతి శుక్రవారము రోజున ఇటు లండన్‌లో నా ఖుత్బా జరుగుచుండగా అటు ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు పూర్తి ఏర్పాట్లతో టి.వి. ముందు కూర్చొని ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా దానిని వింటుంటారు. ఇంకా గృహములలో, మస్జిదులలో ఖుత్బా గురించి చర్చించుకుంటారు. ఇలా తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతికి తగు ప్రయత్నములు చేయుదురు. ఇస్లాం ఈ ఐక్యతనే తన విశ్వాసులలో పుట్టించదలచెను. ఈ ఉద్దేశము అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అద్భుతంగా పూర్తగుచున్నది".

కనుక ప్రస్తుత కాలములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వార మాత్రమే ప్రపంచ ముస్లిముల ఐక్యత, ముస్లిం సమాజనేకీబావము ముడిపడి యున్నది. ఇక ముందు ప్రపంచ శాంతి స్థాపన కూడ అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన ఖిలాఫత్‌పైనే ఆధారపడియున్నది. మేమి విషయమును ఎంతో గట్టిగా, నమ్మకముతో చెప్పగలము. ఎందుకనగా శాంతి స్థాపన కొరకు ప్రపంచములో నేటి వరకు చేయబడిన ప్రయత్నములన్నియు ఎన్నడు సఫలం కాలేదు. భవిష్యత్తులో కూడ ఈ ప్రయత్నములు ఐక్యరాజ్య సమితి స్థాయిలో జరిగినను, ప్రాంతీయ స్థాయిలో జరిగినను ఎన్నడు సఫలము కావు. ఎందుకనగా ప్రపంచములో శాంతి స్థాపన కొరకు చేయబడు ప్రతి కృషి స్వార్థము, అన్యాయము, అధికారమును కొనసాగించుటకు జరుగుచున్నది. వారి యుద్ధములు శాంతి స్థాపన కొరకు కాక వనరులను ఆక్రమించుకొనుటకు, తమ లాభముల రక్షణ, హద్దులు దాటి ప్రతీకారము తీర్చుకొనుట లేదా తమ వ్యతిరేకులను అవమానించి సర్వ నాశనం చేయుటకు జరుగుచున్నవి. వారి నాయకులు తమ గృహములో మాత్రము శాంతిని కోరుచున్నారు. కాని ఇతరుల గృహములలో రగిలిన అగ్ని పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ లేనే లేదు.

ఈ పరిస్థితులకు అనుగుణంగా నేడు సంపూర్ణ న్యాయము, నిస్వార్థ మార్గదర్శనము చేయగల పిలుపు ఏదైనా యున్నదంటే అది అల్లాహ్ తఆలా ఈ కాలములో పంపిన న్యాయమూర్తి, నిర్ణయాధికారి పిలుపే. అతడు మాత్రమే న్యాయముతో విభేదాలను తీర్మానించును. ఏ చలాకీతనము, తెలివితేటలు తుదకు సత్య ప్రయత్నములు కూడ అంతర్జాతీయ సంక్షోభము నుండి ప్రపంచమును కాపాడుటలో సఫలము కాజాలవు. న్యాయమూర్తి, నిర్ణయాధికారి అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పిలుపు ఇప్పుడు వారి ఉత్తరాధికారి పిలుపే. ఆ చెలిమ నుండే దాహము తీర్చుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొచ్చిన ఆ కాంతితోనే చూచును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఖిలాఫత్ స్థాపన వాగ్దానమును పూర్తి చేసినట్లే కేవలం ఖిలాఫత్ ద్వారనే ప్రపంచములో శాంతి స్థాపన అను ఈ వాగ్దానమును కూడ పూర్తి చేయునని మేము విశ్వసించు చున్నాము. ఒక ధార్మిక మార్గదర్శకుని అనర్థ కోరికగా మీరు దీనిని భావించవచ్చు. కాని ఈ విషయము పూర్తి అగునట్లు ప్రపంచము ఒక రోజు చూడునని నేను నమ్ముచున్నాను. ఇన్ షా అల్లాహ్." (కితాబ్ మన్‌హాయిమ్ జర్మని 2010)

ప్రస్తుత సంక్షోభము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా వివిధ ప్రాంతములలో విభిన్న కోణములో ప్రపంచమునకు మార్గదర్శనము చేసిరి. శాంతి స్థాపన కొరకు ఇస్లామీయ బోధనలను స్పష్టము చేసినారు. ఈ సంక్షోభ కారణాలు, దీని పరిధి, దీని ఫలితములు, దీని నుండి మోక్షము పొందు మార్గములను వివరముగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. వారు కేవలం మార్గదర్శనము చేయడమే కాక ఆచరణాత్మక చర్యలు కూడ చేపట్టిరి. ఈ సంక్షోభము, దీని భయంకర ఫలితముల నుండి పదే పదే ప్రపంచ నాయకులను హెచ్చరించిరి. నేటికి నాలుగు సంవత్సరముల క్రితం 2012 సం॥ లో ప్రపంచ సంక్షోభము, అణు యుద్ధపు ప్రమాదముల గురించి తెలుపుటకు ప్రపంచ నాయకులకు ఉత్తరములు వ్రాసిరి. వీరిలో ఈరాన్, సవూది అరబ్, ఇస్రాయీల్, కెనడా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా, జర్మని నాయకులు కూడ యుండిరి. ఈ మార్గదర్శనము స్వార్థము కూడినది కాదు, భయముతో కాదు కేవలం ప్రజా శ్రేయస్సు, కరుణతో కూడినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. "నేను ఏ ఏ నాయకులకు ఉత్తరములు వ్రాసినానో, వారు ఉత్తరములకు ప్రాధాన్యతనిస్తారా లేదో నాకు తెలియదు. వారి ప్రతిస్పందన ఎలా యున్నా. ఖలీఫా, ప్రపంచములోని లక్షల మంది అహ్మదీయుల ఆధ్యాత్మిక మార్గదర్శకునిగా ప్రపంచ భయంకర స్థితి గురించి మనోభావాలు, అభిప్రాయలను వారికి తెలుపుటకు ప్రయత్నించినాను. నా స్వంత భయము వలన నేనీ మనోభావాలను తెలుపక కేవలం ప్రజల పట్ల నిస్వార్థ ఆప్యాయత వలన తెలిపినానని స్పష్టము కావలెను. ఈ ప్రజా ప్రేమను మానవజాతులందరికి దయామయులుగా పంపబడిన ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ప్రతి నిజమైన ముస్లింలో పుట్టించి, పెంచెను". (పీస్ కాన్ఫరెన్స్ క్రీ.శ. 2012)

శ్రోతలారా! ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేకంగా సీరియా, ఇరాక్, యమన్ తీవ్ర క్లిష్ట పరిస్థితుల దృక్పథంలో రష్యా, అమెరికా జోక్యము వలన మూడవ ప్రపంచ యుద్ధము మన తలలపై రుద్దబడుచున్నదని తెలుస్తున్నది. రష్యా, అమెరికా, యూరప్, సవూదియ, ఈరాన్, ఇతర వివిధ అరబ్ దేశములు సీరియా వాసుల ఆపదను పూర్తిగా మరచిపోయి తమ తమ స్వార్థముల కొరకు ఏదో ఒక వర్గమునకు సహకరించుచున్న విషయము కూడ ఒక బహిరంగ వాస్తవమే. సీరియా గురించి మార్గదర్శనము చేయుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 15-22 MAY 2025, Issue No 20-21.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

"సీరియాలో ఏమి చేయవలెను ? హింస, దౌర్జన్యము కొనసాగుచున్నట్లు ప్రపంచము చూచినచో, సీరియా ప్రజలు సహాయము కొరకు అలమటించుచున్నచో పొరుగు దేశములు కలిసి ఆ హింస, దౌర్జన్యమును నివారించవలెను. తమ స్వంత, రహస్య లాభములను పొందుటకు ప్రయత్నించే బదులు స్థానిక ప్రజల శాంతి, సంతోషమును మాత్రమే దృష్టిలో యుంచుకోవలెను. సీరియా పరిస్థితులలో ఏ చర్యలు చేపట్టవచ్చునో ఈ మధ్యనే ఇస్రాయీలి అధ్యక్షులు షమ్‌వూన్ పీర్స్ గారొక వివేకవంతమైన అభిప్రాయమును వెల్లడించిరి. వారిట్లనిరి. ప్రభుత్వమును తొలగించేందుకు యూరప్ దేశముల జోక్యము బదులు ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యములో అరబ్ సైన్యముతో కూడిన శాంతి సైన్యము మాత్రమే పంపవలెను. ... ఇంకా వారిట్లనిరి. అరబ్ లీగ్ స్థానిక సంస్థ కూడ యున్నది. సీరియాలో న్యాయబద్ధమైన ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు అది క్రియాశీల పాత్ర పోషించవలెను. వివేకంతమైన విషయము లేదా అభిప్రాయము ఎక్కడి నుండి లభించినా తీసుకోవాలని ఆఁహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినారు. ... కాని శాంతి మార్గములో స్వయాన అరబ్ దేశుములలో గల పూర్తి లేదా పాక్షిక అన్యాయము ఒక పెద్ద అడ్డంకిగా మారినది. వారు కనీసం తమ పౌరుల పట్ల న్యాయముతో వ్యవహరించనప్పుడు ఇతర దేశములలో ఎలా న్యాయమును స్థాపించగలరు".

(పీస్ కాన్ఫరెన్స్ 2013)

ఈ విశ్వవ్యాప్త సంక్షోభ ఫలితము ఎలా యుండుననే విషయాన్ని స్పష్టమైప పదాలలో హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి. "ప్రపంచము ఎంతో వేగంగా ఒక ప్రపంచ యుద్ధము వైపు పరుగెడుచున్నదని నేను ఎన్నో సంవత్సరముల నుండి హెచ్చరించుచున్నాను. ... ఈ యుద్ధమును నివారించుటకు ఇప్పటికి మన దగ్గర కొంత సమయము గలదని నేను భావించుచున్నాను. నేనింతకు ముందు చెప్పినట్లు తమ స్వార్థములను వీడి నీతి, నిజాయితితో వ్యవహరించుటయే దీని పరిష్కారము. ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక, ఇతర మార్గముల ద్వార సహాయమును నిలుపుదల చేయవలసిన అవసరమున్నదని గట్టిగా చెప్పినాను. కాని ఈ కోణంలో పూర్తిగా కృషి చేయబడుచున్నదని చెప్పలేము. ఇప్పుడే వాల్ స్ట్రీట్ జనరల్‌లో ఒక నివేదిక ప్రచురితమైనది. చాలా భారీ మోతాదులో ఇరాక్ కేంద్ర బ్యాంక్ నుండి వేలంలో దాయిష్ డాలర్లను పొందుచున్నది. ఈ డాలర్లు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నుండి నేరుగా ఇరాక్ చేరుచున్నవి. .... ఇదే విధముగా వివిధ దర్గములు నూనె కొనుగోలు చేయడమే కాక తుదకు ప్రభుత్వములు కూడ దాయిష్ నుండి నూనె కొనుగోలు చేయుచున్నట్లు అందరికి తెలిసిన విషయమే. ఈ వ్యాపారము ఎందుకు ఆగలేదు ? ఇటువంటి వ్యాపారము గురించి కఠినమైన ఆంక్షలు ఎందుకు విధించలేదు ? నూనె కొనుగోలు చేసేటప్పుడు ప్రవర్తనల సూత్రములను విస్మరించుచున్నారని అర్థమగుచున్నది".

**(పీస్ కాన్ఫరెన్స్ 2016)**

గౌ॥ శ్రోతలారా! ప్రస్తుత భయంకరమైన పరిస్థితులు చాలా వేగంగా మూడవ ప్రపంచ యుద్ధమును ఆహ్వానించుచున్నాయని గత అనేక సంవత్సరముల నుండి హుజూరె అన్వర్ ప్రపంచానికి సూచించుచున్నారు. ఇప్పుడైతే ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధము వైపు వెలుచున్నదని వివిధ సైన్య, రాజకీయ నాయకులు కూడ అంగీకరించుచున్నారు. సీరియాలో భూ సైన్యమును దింపడం మూడవ ప్రపంచ యుద్ధమునకు కారణము కావచ్చునని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రష్యా హెచ్చరించినది. ఇంగ్లాండ్ పత్రికలు కూడ ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధమును ప్రస్తావించుచున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధమును నివారించుటకు హుజూరె అన్వర్ ఇచ్చిన సలహాలలో చాలా ముఖ్యమైనది ఏమనగా ఇస్లామీయ సూత్రముల అనుసారము ప్రపంచములో న్యాయము, నిజాయితిని స్థాపించుట. నీతి, నిజాయితిని ఎలా స్థాపించాలి, ఇస్లాం దీని గురించి ఎటువంటి పరిష్కారమును చూపినది అను విషయమును హుజూరె అన్వర్ గత సంవత్సరం జాపాన్ పర్యటన సందర్భంగా టోక్యోలో చేసిన ఉపన్యాసములో ఇస్లాం ఈ మార్గదర్శక సూత్రములను ప్రస్తావించినారు.

"భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సహజ వనరులను ఆక్రమించుటకు యుద్ధము చేయుట ఎట్టి పరిస్థితిలో సమంజసము కాదని ఇస్లాం బోధించును. యుద్ధ కాలములో నేరమును బట్టి శిక్ష యుండవలెను, కాని హద్దులు దాటకూడదని అన్నహ్ల్ అధ్యాయములోని 127వ సూక్తిలో పవిత్ర ఖుర్‌ఆన్ తెలిపెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనము పాటించుట అధిక మేలైన విషయమని పవిత్ర ఖుర్‌ఆన్ సూచించెను. ఇంకా రెండు దేశముల మధ్య సంబంధములు బెడిసికొట్టి యుద్ధ సన్నాహాలు జరుగుచున్నప్పుడు ఒక పక్షము శాంతిని కోరినచో ఆ ప్రతిపాదనను వ్యతిరేక పక్షము తప్పక అంగీకరించాలని అన్ఫాల్ అధ్యాయములోని 62వ సూక్తిలో సూచించెను. అల్లాహ్‌పై నమ్మకముంచుకోవలెను. ఇటువంటి స్థితిలో దాని ఉద్దేశము, వినమ్రత గురించి అనుమానించక శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలని పవిత్ర ఖుర్‌ఆన్ సూచించెను. ... అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ఏ జాతి శత్రుత్వము కూడ మిమ్ములను నీతి, నిజాయితితో కూడిన సూత్రముల నుండి దూరము చేయుటకు కారణము కాకూడదు. ఎంతటి కష్టతరమైన పరిస్థితులు ఎదురైనను న్యాయబద్ధమైన సూత్రములను పాటించాలని ఇస్లాం బోధించును. వాస్తవానికి న్యాయము ద్వారనే సంబంధములు మెరుగై యుద్ధ కారణాలను ముగించవచ్చును. ... శాంతి స్థాపన కొరకు ఒక మహా గొప్ప సూత్రము అల్ హుజరాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ప్రస్తావించబడెను. అనగా దేశములు లేదా పక్షముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ పక్షము ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు కృషి చేయవలెను. ఏకాభిప్రాయము కుదిరిన తరువాత ఏదేని పక్షము ఒప్పందమును ఉల్లఘించినచో ఇతర దేశములు కలిసి, అనివార్యమైనచో శక్తిని ఉపయోగించి కూడ క్రూరున్ని నివారించవలెను. కాని క్రూరుడు శాంతించగానే అనవరసముగా అతన్ని ఇబ్బంది పెట్టక ఒక స్వతంత్ర దేశము, సమాజము వలె అభివృద్ధి చెందనివ్వవలెను. నేటి కాలములో ఈ సూత్రము ప్రత్యేకంగా పెద్ద శక్తులు, ఐక్య రాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలకు ఎంతో ముఖ్యము. వారీ విషయములను పాటించినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయమును స్థాపించవచ్చును. అనవసర ఆందోళనలు వాటంతట అవే అంతమై పోవును". (ఖితాబ్ టోక్యో 2015)

మరల ఇట్లనిరి. "ఇస్లాం సూత్రానుసారము మొత్తం ప్రపంచమును సంఘటితం చేయుటకు మనము కృషి చేయవలెను. ఆర్థికంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. వ్యాపారము, లావా దేవీల పరంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. ప్రయాణము గురించి స్వతంత్రత, ప్రస్థానము గురించి ఏకాభిప్రాయము, కార్యాచరణ రూపొందించవలెను. అనగా విభేదముల బదులు ఐక్యత ఏర్పడేందుకు దేశములు పరస్పరం సహకరించుకోవలెను. ఇలా చేసినచో అతి త్వరలో ప్రస్తుత వివాదములు అంతమై వాటి బదులు శాంతి, పరస్పర గౌరవము ఏర్పడిటన్లు మీరు చూచెదరు. కాని న్యయబద్ధంగా వ్యవహరించుట, ప్రతి దేశము తన బాధ్యతను గ్రహించుట తప్పనిసరి".

**(ఐరోపా పార్లమెంట్‌తో ఉపన్యాసము 2012)**

నేడు ప్రపంచములో శాంతి గురించి ఇస్లాం సూత్రములను ప్రవేశపెట్టి ప్రపంచమునకు సరియైన మార్గదర్శనము చేయు అనుగ్రహము ఎవరికైనా లభించుచున్నదంటే అది కేవలం అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గారికే లభించుచున్నది. వారు తమ దైవ ప్రసాదిత వివేకము, దూరదృష్టితో శాంతి స్థాపన కొరకు రాత్రింబవళ్లు కృషి చేయుచున్నారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాపత్ ద్వారనే భవిష్యత్తులో ప్రపంచములో శాంతి స్థాపించబడినట్లు ప్రపంచము చూడునని మా నమ్మకము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے　　جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار
اب اسی گلشن میں لوگو راحت و آرام ہے　　وقت ہے جلد آؤ اے آوارگانِ دشت خار

అనగా అగ్నియే కాని మహిమలు గల అల్లాహ్‌ను ప్రేమించువారందరు ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు. ఇక ఈ తోటలోనే ప్రజలకు సుఃఖ సంతోషాలు లభించును. ఓ మార్గభ్రష్టులారా! ఇంకా గడువు యున్నది. కనుక తొందరగా రాగలరు.

وآخر دعوانا ان الحمد للہ رب العلمین

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz